



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 16 ఏప్రిల్ 2024 | హైదరాబాద్








సంపుటి 17 | సంచిక 171

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ అష్టమి సా.4.21, పునర్వసు ఉ.6.13 వర్జ్యం మ.2.43 నుంచి 4.25 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.35 వరకు

## కేరళకు రాహుల్!

# పారిపోయాడు

- యూపీలోని కుటుంబ స్థానాన్ని వదిలి కేరళలో కొత్త స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు
- రాహుల్ గాంధీపై మోడీ సెటైర్లు
- పలక్కాడ్ సభలో పరోక్షంగా విమర్శలు గుప్పించిన ప్రధాని నరేంద్ర మోడీ
- కాంగ్రెస్ ఎన్నికల్లో గెలవడం కోసం దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన సంస్థ రాజకీయ విభాగంతో కలిసిందని ఆరోపణ
- సహకార బ్యాంకు కుంభకోణంపై రాహుల్ గాంధీ మాట్లాడటం లేదని విమర్శ
- సహకార బ్యాంకు కుంభకోణంపై కేరళ సీఎం అబద్ధాలు చెబుతున్నారన్న ప్రధాని

*'యూపీ సీటు కాపాడుకోవడం కష్టంగా భావించి!' కాంగ్రెస్‌కు చెందిన ఓ అగ్రనేత ఉత్తర్‌ప్రదేశ్‌లో తన కుటుంబ సీటును కాపాడుకోవడం కష్టంగా భావించి, కేరళలో తన కొత్త స్థావరాన్ని ఏర్పరుచుకున్నారని ఎద్దేవా చేశారు ప్రధాని నరేంద్ర మోదీ. రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు.*



6లో

# 75 ఏళ్ల రికార్డ్ బ్రేక్


- నెల రోజుల్లో రూ.4,650 కోట్లు జప్తు
- ఎన్నికల్లో ఎటుచూసినా డబ్బు, మద్యం
- భారీగా ఓటర్లకు పంచే తాయిలాలు
- స్వాధీనం చేసుకుంటున్న దర్యాప్తు సంస్థలు

*సార్వత్రిక ఎన్నికల వేళ దేశంలో నగదు, మద్యం ఏరులైపారుతోంది. ఎన్నికల సంఘం ఎక్కడికక్కడ పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి భారీగా నగదు జప్తు చేస్తోంది. మార్చి 1వ తేదీ నుంచి రోజుకు రూ.100 కోట్ల విలువైన నగదు, ఇతర వస్తువులను జప్తు చేస్తున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది.*



6లో

## ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌పై అసత్య ప్రచారం



2లో

- ఇది సంపూర్ణ మార్గం అని మేము ఎప్పుడూ చెప్పలే
- 3000 కంపెనీలు విరాళాలు ఇస్తే, వీటిలో 26పై మాత్రమే ఈడీ విచారణ
- విరాళాలలో బీజేపీకి 37 శాతం- ప్రతిపక్షాలకు 63 శాతం
- ప్రధాని నరేంద్రమోడీ ఘాటు వ్యాఖ్యలు

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు



5లో

- ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధ మేఘాలు
- 845 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- 246 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- రెండున్నర శాతం వరకు నష్టపోయిన విప్రో షేరు విలువ

## అవినాష్‌వి అన్నీ అబద్ధాలే



2లో

- వివేకా హత్య కేసులో కీలక సాక్ష్యాలున్నాయి
- నిందితులెవరో తనకు తెలియదనటం ఆశ్చర్యం
- జస్టిస్ ఫర్ వివేకా పేరుతో వైఎస్ సునీత వివరాలు వెల్లడి

## ఆగస్టు 15 నాటికి

# రూ.2 లక్షల రుణమాఫీ

- కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు లేనే లేదు
- ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లో చేర్చేయత్నం
- ప్రజలను పట్టని బీఆర్ఎస్‌ను వంద అడుగుల గోతిలో పాతిపెట్టారు
- అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి పథకాలు అమలు
- జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు

*అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసేదే లేదన్నారు. త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి.. లబ్ధిదారులకు అన్ని పథకాలు అందిస్తామన్నారు.*



6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గులకరాయి పేరుతో

# జగన్ డ్రామాలు

- ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి
- టీడీపీ 5 ఏళ్లల్లో పెట్టిన ఖర్చు రూ. 1,600 కోట్లు, జగన్ రెడ్డి పెట్టిన ఖర్చు రూ.594 కోట్లు మాత్రమే
- నేను కష్టాల్లో ఉన్నప్పుడు నా కుటుంబానికి ప్రజలు అండగా నిలిచారు
- ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డిల పెత్తనం ఏంటి?
- జగన్ చెప్పేవి అబద్ధాలు చేసేవి నేరాలు
- చేసిన తప్పులు ఇతరుల మీద నెట్టడంలో జగన్ దిట్ట
- మూతపడిన పరిశ్రమలను తెరిపించి ఉద్యోగాలు ఇస్తాం
- రాజాం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



2లో

*ఉత్తరాంధ్ర ఉత్సాహం ఉవ్వెత్తున ఎగిసిపడుతుంది. వైసీపీపై విశాఖ విరుచుకు పడుతుంది. కూటమి విజయానికి విజయనగరం జయకేతనం చూపిస్తుంది. కురుక్షేత్రంలో యుద్ధానికి సింహాలు గర్జిస్తున్నాయి.*

## ఏపీలో హత్యా రాజకీయాల పాలన



2లో

- రౌడీ పాలన జగన్ మార్క్ పాలన
- వైఎస్ఆర్ పేరు పూర్తిగా కనుమరుగు
- వైసీపీ, టీడీపీ ఓటుకు రూ.5 వేలు ఇస్తారట
- ఈ సారి వేసే ఓటు మీ బిడ్డల భవిష్యత్ కోసం వేయండి
- ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి

## అంతా ఇంతే!




ఆయన కునుకు అనుభవాలు తెలుసుకున్నారా సార్

## రైతులకు కాంగ్రెస్ పార్టీ

# వెన్నుపోటు



6లో

- నకిలీ విత్తనాలు, విత్తనాలు ఇవ్వకపోయినా బిజెపికి తెలపండి
- రుణాలపై బ్యాంకర్లు ఒత్తిడి చేసిన బిజెపికి ఫిర్యాదు చేయండి
- కరెంటు కోతలతో రైతులకు ఇబ్బంది
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

## మీ బిడ్డ

# అదరడు బెదరడు

- గుడివాడ మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్
- దేవుడు నా స్క్రిప్ట్ మరింత పెద్దగా రాశాడు
- దాడులతో తన సంకల్పం చెక్కుచెదరదు
- పేదలకు మంచి చేయకూడదన్నది బాబు ఫిలాసఫీ
- రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వద్దన్నది చంద్రబాబేనని విమర్శలు

*అర్జునుడిపై బాణం వేసినంత మాత్రాన కురుక్షేత్రంలో కౌరవులు నెగ్గినట్లు కాదని అన్నారు. ఇలాంటి దాడులతో తన సంకల్పం చెక్కుచెదరదని అన్నారు. వారు ఈ స్థాయికి దిగజారారంటే మనం విజయానికి అంత చేరువగా ఉన్నామని అర్థం చేసుకోవాలని అన్నారు. తన నుదుటిపై వారు గాయం చేసి తన సంకల్పాన్ని మరింత పెంచారని సీఎం అన్నారు.*



2లో

## కవితకు 9 రోజుల

# జ్యుడిషియల్ కస్టడీ

- రౌజ్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచిన అధికారులు
- విచారణకు కవిత సహకరించలేదంటూ సీబీఐ వాదన
- 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ కోరిన సీబీఐ
- నాకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలంటూ కవిత పిటిషన్
- నాది సీబీఐ కస్టడీ కాదు - బీజేపీ కస్టడీ అంటూ వ్యాఖ్యలు

*మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితను సీబీఐ అధికారులు రౌజ్ అవెన్యూలోని సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆమెకు ఈ నెల 23 వరకు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీంతో అధికారులు మరోసారి కవితను తిహాడ్ జైలుకు తరలించనున్నారు.*



6లో

## ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర సి.ఎస్.ల సమావేశం



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి: త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను పారదర్శకంగా, ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు మరింత సమన్వయంతో పనిచేయాలని తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయించాయి. ఉభయ రాష్ట్రాల అంతర రాష్ట్ర ఎన్నికల సంబంధిత అంశాలపై నేడు డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, డీజీపీ రవీ గుప్త, అడిషనల్ డీజీ లు శివధర్ రెడ్డి, మహేష్ భగవత్, ఏపీ అడిషనల్ డీజీ డా. శంకబ్రత బాగ్చి, ఏపీ వాణిజ్య పన్నులు, ఎక్సయిజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా. రజత్ భార్గవ, తెలంగాణా పీసీసీఎఫ్ ఆర్.ఎం. దొబ్రియెల్, ఏపీ పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మే 13 న జరిగే పోలింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాల పరిధిలోని జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ వస్తువుల రవాణా, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేశామని, శాంతి భద్రతల పరిస్థితి కూడా పూర్తిగా అదుపులో ఉందని, ఇదే రకమైన వాతావరణాన్ని పోలింగ్ వరకు మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు ఉభయ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయి సమావేశం దోహదపడుతుందని పేర్కొన్నారు. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాలనుండి అక్రమ మద్యం, (డ్రగ్స్), ఇతర వస్తువులు రాకుండా ఆయా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చెక్-పోస్టులలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఇప్పటికే, తెలంగాణా ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా 36 అంతరాష్ట్ర చెక్-పోస్టులు, ఆటవీ శాఖకు సంబంధించి మూడు అంతరాష్ట్ర చెక్-పోస్టులు, ఎక్సయిజ్ శాఖ ద్వారా ఎనిమిది, 224 ఎన్ఫోర్స్మెంట్ బృందాలు, వాణిజ్యపన్నుల ద్వారా 7 చెక్-పోస్టులను ఏర్పాటు చేసి 24 గంటలపాటు పటిష్టమైన గస్తీని ఏర్పాటుచేశామని వివరించారు.

# ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌పై అసత్య ప్రచారం

- ఇది సంపూర్ణ మార్గం అని మేము ఎప్పుడూ చెప్పలే
- 3000 కంపెనీలు విరాళాలు ఇస్తే, వీటిలో 26పై మాత్రమే ఈడీ విచారణ
- విరాళాలలో బీజేపీకి 37 శాతం- ప్రతిపక్షాలకు 63 శాతం
- ప్రధాని నరేంద్రమోడీ ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రధాని నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇది సంపూర్ణ మార్గం అని మేము ఎప్పుడూ చెప్పలేదు అని అన్నారు. ఎలక్టోరల్ బాండ్లపై ప్రతిపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. నిజాయతీ తెలిసినప్పుడు ప్రతీ ఒక్కరూ పశ్చాత్తాపపడతారని అన్నారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టడం కోసమే ఈ స్కీమ్‌ని తీసుకువచ్చామని, ప్రతిపక్షాలు ఆరోపణలు చేసి పారిపోవాలని అనుకుంటున్నాయని అన్నారు.

దర్యాప్తు సంస్థల ద్వారా ఏ 16 కంపెనీలపై విచారణ జరిగింది, ఆ కంపెనీలు ఇచ్చిన విరాళాల్లో బీజేపీకి 37 శాతం రాగా, 63 శాతం బీజేపీని వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలకు వచ్చాయని ప్రధాని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్స్ బిల్లు ఆమోదం పొందినప్పుడు పార్లమెంట్‌లో చర్చ జరిగింది, ఇప్పుడు దీనిని విమర్శిస్తున్న వాళ్లు కూడా ఆ సమయంలో సమర్థించారని ప్రధాని అన్నారు. నల్లధనాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రూ. 1000, రూ. 2000 డినామినేషన్ కరెన్సీ నోట్లను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో ఈ నోట్లను పెద్దఎత్తున తరలించారని.. నల్లధనాన్ని అంతం చేసేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోదీ చెప్పారు.

ఎలక్టోరల్ బాండ్లపై ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని ప్రధాని మండిపడ్డారు. ఈ పథకం ద్వారా 3000 కంపెనీలు విరాళాలు ఇచ్చాయని, వీటిలో 26 కంపెనీలు ఈడీ ద్వారా విచారణ ఎదుర్కొంటున్నాయని, వీటిలో 16 కంపెనీలు బీజేపీకి 37 శాతం విరాళాలు ఇస్తే, ప్రతిపక్షాలకు 63 శాతం ఇచ్చాయని ప్రధాని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది మరియు ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. ఎలక్టోరల్ బాండ్ల జారీని నిలిపివేయాలని సుప్రీంకోర్ట్ ఎస్‌బీఐని కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా, భారత



ఎన్నికల సంఘం (ఈసీఐ) తన అధికారిక వెబ్‌సైట్‌లో ఎలక్టోరల్ బాండ్ల డేటాను అప్‌లోడ్ చేసింది. అయితే, ఈ స్కీమ్ ద్వారా బీజేపీ అవినీతికి పాల్పడిందని ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు ఆరోపిస్తున్నాయి.

## నన్ను దత్తత తీసుకోండి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆర్య వైశ్యులు ఖలేజా గల వైశ్యులుగా మారాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) అన్నారు. భవానిపురం దేసు వెంకట సుబ్బారావు కళ్యాణ మంటపంలో సోమవారం ఆర్య వైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఆర్య వైశ్యులు సహజంగా సౌమ్యులుగా ఉంటారని, అయితే అవసర మైన పక్షంలో ఖలేజా గల వైశ్యులుగా మారాలని సుజనా అన్నారు. ఆర్య వైశ్యుల తో తనకున్న అనుబంధాల గురించి గుర్తు చేసుకున్నారు తన బాల్యంలో అప్పటి హోం మంత్రి పెండేకంటి వెంకట సుబ్బయ్య తమ ఇంటికి వచ్చిన సంగతులను వివరించారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ విభజనను అడ్డుకున్న ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వ్యవహార శైలిని ప్రస్తావించారు. వై శ్యా బ్యాంక్ వ్యవస్థాపకులు రమేష్ గెల్లి, టీజీ వెంకటేష్ తో తనకు ఉన్న పరిచయాలను గుర్తు చేసుకున్నారు. ఆర్యవైశ్యులలో ఒకడిగా తనను భావించాలని, తనను ఆర్య వైశ్యులు దత్తత తీసుకోవాలని హర్షధ్వానాల మధ్య అన్నారు. ఆర్య వైశ్యులలో స్వల్ప భిన్నాభిప్రాయాలు ఉండవచ్చని ప్రజాస్వామ్యంలో ఐక్యంగా కూర్చుని చర్చించు కుంటే ఏకాభిప్రాయానికి రావడం సాధ్యమేనన్నారు. కేంద్ర మంత్రి గా ఢిల్లీ లో పనిచేసిన రోజుల్లో తనకు ఉన్న విస్తృత పరిచయాలతో పశ్చిమ నియోజక వర్గ అభివృద్ధికి పని చేస్తానని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సహకారంతో ఏపీలో ఎన్డీఏ కూటమికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# మీ బిడ్డ అదరడు బెదరడు



- గుడివాడ మేమంతా సిద్ధం సభలో సిఎం జగన్
- దేవుడు నా స్క్రిప్ట్ మరింత పెద్దగా రాశాడు
- దాడులతో తన సంకల్పం చెక్కుచెదరదు
- పేదలకు మంచి చేయకూడదన్నది బాబు ఫిలాసఫీ
- రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వద్దన్నది చంద్రబాబేనని విమర్శలు

గుడివాడ... అర్జునుడిపై బాణం వేసినంత మాత్రాన కురుక్షేత్రంలో కౌరవులు నెగ్గినట్లు కాదని అన్నారు. ఇలాంటి దాడులతో తన సంకల్పం చెక్కుచెదరదని అన్నారు. వారు ఈ స్థాయికి దిగజారారంటే మనం విజయానికి అంత చేరువగా ఉన్నామని అర్థం చేసుకోవాలని అన్నారు. తన నుదుటిపై వారు గాయం చేసి తన సంకల్పాన్ని మరింత పెంచారని సీఎం అన్నారు. ఆ గాయం తన కంటిపై తగలకుండా.. కణతిపై తగలకుండా చేసి ఆ దేవుడు తన స్క్రిప్ట్ మరింత పెద్దగా రాశాడని అన్నారు. ఏపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడివాడ సమీపంలోని నాగవరప్పాడు వద్ద జరిగిన వైఎస్ఆర్ సీపీ భారీ బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎప్పటిలాగే చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై విమర్శలు చేశారు.

పేదలకు ఏ మంచీ చేయొద్దన్నది కూటమి నాయకుడు చంద్రబాబు ఫిలాసఫీ అని అన్నారు. విడగొట్టిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దని చెప్పిన వ్యక్తి కూడా చంద్రబాబే అని అన్నారు. ఒక్క జగన్ పై ఎంత మంది కలిసి దాడి చేస్తున్నారో మీరు చూస్తున్నారని అన్నారు. తనపై ఒక రాయి వేసినంత మాత్రాన.. మన పేదల ప్రభుత్వం గెలుపును ఎవరూ ఆపలేరని సీఎం జగన్ స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ బడులను పాడుపెట్టారని.. ఇంగ్లీష్ మీడియం వద్దని అన్నాడని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొదని చంద్రబాబే అన్నారని జగన్ విమర్శించారు.

ఎన్టీఆర్ హయాంలో కిలో బియ్యం రూ.2 కు బియ్యం ఇస్తే.. ఇవ్వొద్దన్న వ్యక్తి చంద్రబాబే. ఎన్టీఆర్‌ను గద్దె దింపింది చంద్రబాబే. ఎస్సీలను, బీసీలను అవహేళన చేసింది చంద్రబాబే. విడగొట్టిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దని అన్నది చంద్రబాబే. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి.. ఆయనపై చెప్పులు వేయించింది చంద్రబాబే అని సీఎం జగన్ అన్నారు.

అంతకుముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బస్సుయాత్ర గుడివాడలోకి ప్రవేశించింది. జగన్‌కి గుడివాడ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అభిమాన నేత రాక కోసం గుడివాడ పట్టణం జనసంద్రం అయింది. గుడివాడ ప్రధాన రహదారికి ఇరువైపులా జనం బారులు తీరారు.

## ఈ ఏడాది వర్షాలే వర్షాలు



హైదరాబాద్.... భారత వాతావరణ శాఖ ప్రస్తుతం ఎండలతో విలవిల్లాడుతున్న ప్రజలకు చల్లని కబురు చెప్పింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు సీజన్‌లో అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. లానినా పరిస్థితుల కారణంగా ఎక్కువ మోతాదులో వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య నాలుగు నెలల కాలానికి గతంలో కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నాలుగు నెలల దీర్ఘకాల సగటు వర్షపాతం 87 సెంటీమీటర్లతో పోల్చితే.. వచ్చే నైరుతి రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం దేశంలో నమోదవ్వవచ్చని ఐఎండీ అంచనా వేసింది. ఈ విషయాన్ని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ సోమవారం వెల్లడించారు. 1951 నుంచి 2023 వరకు ఉన్న డేటా ప్రకారం లానినా, ఎల్‌నినా పరిస్థితుల కారణంగా దేశంలో 9 సార్లు అధిక వర్షపాతం నమోదైందన్నారు. గత నాలుగేళ్లలో రుతుపవనాలను సీజన్‌ను చూసుకుంటే.. సాధరణ, సాధరణం కంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైనట్లు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది కూడా లానినా పరిస్థితుల కారణంగా దేశంలో అధిక వర్షపాతం నమోదవుతుందన్నారు. వాయువ్య, ఈశాన్య, తూర్పు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో మినహా.. దేశంలోని అన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు కురుస్తాయన్నారు. గత ఏడాదిలా కాకుండా ఈ సంవత్సరం.. జూన్ నెల నాటికి దేశవ్యాప్తంగా రుతుపవనాలు విస్తరిస్తాయన్నారు.

## సైకిలెక్కేస్తున్న అక్కరమాని



విశాఖపట్నం... విశాఖ సిటీలో వైసీపీకి ఊహించని షాక్. ఇప్పటికే సిటీలోని చాలామంది నేతలు ఫ్యాన్ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. కొందరు టీడీపీకి, మరికొందరు జనసేన గూటికి వెళ్లిపోయారు. ఇంకా ఆ జాబితాలో చాలామంది నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా బిగ్ టీవీకి అందుతున్న సమాచారం మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జ్ అక్కరమాని విజయనిర్మల తెలుగుదేశంలోకి వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఆ జిల్లా నేతలతో విజయనిర్మల మాట్లాడారు. పార్టీ హైకమాండ్ నుంచి సానుకూల సంకేతాలు రావడంతో రేపోమాపో సైకిల్ ఎక్కడం ఖాయమని అంటున్నారు. ఆమె పార్టీ మారడం వెనుక కారణాలు చాలానే ఉన్నాయట. నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఉన్న ఆమెని తప్పించి ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు ఆ బాధ్యతలను అప్పగించింది. సిట్టింగ్ ఎమ్మెల్యే వెలగపూడికి వ్యతిరేకంగా ఆమె ఎన్నో పోరాటాలు చేశారు. అయినా ఇన్‌ఛార్జ్ పదవి నుంచి తప్పించడంపై ఆమె సైలెంట్ అయిపోయారు. రెండోసారి విజయకు వీఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్‌గా నియమించినా, ఆ పదవిపై విజయనిర్మల ఆసక్తి చూడలే దు. ముఖ్యంగా పార్టీలో యాదవ వర్గానికి సముచిత స్థానం కల్పించకపోవడంతో పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఆమె అసంతృప్తిని గమనించిన సైకిల్ పార్టీ నేతలు ఆమెతో మంతనాలు సాగించారు. ఈ నేపథ్యంలో టీడీపీలోకి చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

# ఆరాయి చేతితోనే విసిరారు

- చేతిలో సరిపోయేంత సైజులో ఉంది
- క్యాట్ బాల్ లేదా ఎయిర్ గన్ వాడలేదు
- ప్రాథమిక సమాచారంతోనే వివరాలు
- మరిన్ని ఆధారాలు ఇస్తే బహుమతి ఇస్తాం
- విజయవాడ సీపీ కాంతి రాణా టాటా



అమరావతి.. సీఎం జగన్ పై జరిగిన రాయి దాడి గురించిన కీలక వివరాలను విజయవాడ సీపీ కాంతి రాణా టాటా వెల్లడించారు. సోమవారం తన కార్యాలయంలో ఈ అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రిపై పడిన రాయి చేతితోనే విసిరారని సీపీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రికి తగిలిన దెబ్బలను బట్టి.. క్యాట్ బాల్ లేదా ఎయిర్ గన్ వాడి ఉంటారని అనుమానాలు వ్యక్తం కాగా.. అందుకే తమకు ఎలాంటి ఆధారాలు లభించలేదని సీపీ చెప్పారు. సీఎంకు తగిలిన రాయి సైజు కూడా చేతిలో సరిపోయేంత సైజులోనే ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఇప్పటికి ఘటన జరిగి 48 గంటలు అయ్యిందని.. ప్రాథమికంగా ఉన్న సమాచారం ప్రకారమే తాము ఈ వివరాలు చెబుతున్నామని అన్నారు. నిందితుడు దొరికితే దాడి వెనుక గల కుట్ర కోణం తెలుస్తుందని సీపీ చెప్పారు. అయితే, రాయిని చాలా బలంగా, వేగంగా విసిరారని.. అందుకే ఇద్దరికీ గాయం అయ్యిందని చెప్పారు. సీఎంకు రాయి తగిలి, వెల్లంపల్లి శ్రీనివాస్ కి తగిలి.. రాయి అవతల పడింది. సున్నితమైన భాగాల మీద నేరుగా తగిలి ఉంటే ప్రాణాపాయంగా మారేది. వెల్లంపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 307 సెక్షన్ కింద కేసు పెట్టాం. కింద జనాల్లో నుంచే రాయి పైకి విసిరారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాలను నమ్మవద్దు అని సీపీ కాంతి రాణా టాటా ప్రజలకు సూచించారు. సీఎం జగన్ పై రాయి దాడి చేసిన వారి వివరాలు తెలిస్తే ఇవ్వాలని ప్రజలను కోరుతున్నాం. కేసు విచారణ కోసం అవసరమైన సమాచారం ఇస్తే రూ.2 లక్షల బహుమతి ఇస్తాం. ఆధారాలు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ఎనిమిది బృందాలు 40 మందితో ఈ కేసు విచారణకు పని చేస్తున్నాయి. త్వరలోనే కేసును చేధిస్తున్నాం. ఇచ్చిన ఫిర్యాదు, జరిగిన ఘటన ఆధారంగా 307 సెక్షన్ పెట్టాం. నందిగామలో చంద్రబాబుపై జరిగిన దాడి ఘటన వేరు. అప్పుడు అన్ని కోణాల్లో విచారణ చేశాం. ఫిర్యాదు చేసిన వారిని రావాలని కోరినా స్పందించ లేదు. అన్ని పరిశీలించిన తరువాతే ఆ సెక్షన్ లు పెట్టాం అని సీపీ అన్నారు.

# అవినాష్‌వి అన్నీ అబద్ధాలే

- వివేకా హత్య కేసులో కీలక సాక్ష్యాలున్నాయి
- నిందితులెవరో తనకు తెలియదనటం ఆశ్చర్యం
- జస్టిస్ ఫర్ వివేకా పేరుతో వైఎస్ సునీత వివరాలు వెల్లడి

కడప : వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితులకు శిక్ష పడేలా వైఎస్ సునీత చేస్తున్న పోరాటంలో ఆమె జస్టిస్ ఫర్ వివేకా పేరుతో ప్రెస్మీట్లు పెట్టి ప్రజలకు నిజాలు చెబుతున్నారు. తాజాగా ఆమె కొన్ని సాక్ష్యాలను మీడియా ముందు ప్రదర్శించారు. వివేకా హత్య కేసులో నిందితులు తనకు తెలియదని అవినాష్ రెడ్డి చెప్పారని సునీత అన్నారు. అవినాష్ మాట్లాడిన కాల్స్, ఫొటోలను ఈ సందర్భంగా ఆమె బయటపెట్టారు. నిందితులతో అవినాష్ రెడ్డి నిరంతరాయంగా టచ్ లో ఉన్న వివరాలు అందులో ఉన్నాయి. షర్మిలకు ఎంపీ సీటు ఇవ్వాలని వివేకా అడిగారన్నారు. వివేకా పేరును ఓటరు జాబితా నుంచి అప్పట్లో తీసివేశారన్నారు. మొదటి ఛార్జిషీట్‌లో సీబీఐ నలుగురి పేర్లు పెట్టిందని సునీత తెలిపారు. ఏ1 ఎర్ర గంగిరెడ్డి, ఏ2 సునీల్ యాదవ్, ఏ3 ఉమాశంకర్‌రెడ్డి, ఏ4 దస్తగిరి అని పేర్కొన్నారు. ఏ1 ఎర్ర గంగిరెడ్డితో అవినాశ్‌కు పరిచయం ఉందని సునీత వెల్లడించారు. గజ్జల ఉమాశంకం రెడ్డి కాల్స్ మాట్లాడిన ఆధారాలున్నాయన్నారు. వివేకా హత్యకు మూడు వారాల ముందు... అవినాష్ ఇంటికి దస్తగిరి వెళ్లిన్నట్లు ఆడియో ఉందన్నారు.

వివేకా హత్య కేసులో నిందితులు తనకు తెలియదని అవినాష్ చెప్పారని సునీత అన్నారు. అవినాష్ మాట్లాడిన కాల్స్, ఫొటోలను ఈ సందర్భంగా ఆమె బయటపెట్టారు. మార్చి 14న రాత్రి అవినాష్ ఇంట్లో సునీల్ యాదవ్ లొకేషన్ చూపించిందన్నారు. ఉమాశంకర్ రెడ్డి ఇంటికి కూడా హత్యకు ముందు, తర్వాత సునీల్ వెళ్లారన్నారు. నిందితులంతా అవినాష్ ఇంట్లో ఉన్నట్లు సీబీఐ గుర్తించిందన్నారు. అవినాశ్, భాస్కర్‌రెడ్డితో కిరణ్ యాదవ్ ఉన్న ఫొటోలను సునీత తన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో సునీత చూపించారు. గంగిరెడ్డి, అవినాష్ మధ్య వాట్సాప్ కాల్స్ మాట్లాడినట్లు ఆధారాలున్నాయన్నారు. హత్య తర్వాత ఉమాశంకర్ రెడ్డి పారిపోతున్న ఫుటేజ్‌ని సీబీఐ సేకరించిందన్నారు. కాల్‌డేటా, గూగుల్ టేకౌట్, ఐపీడీఆర్ డాటా వివరాలను సునీత సేకరించారు. ఎం.వి కృష్ణారెడ్డి వివేకాకు చాలా సన్నిహితుడు. శివశంకర్‌రెడ్డికి, కృష్ణారెడ్డి మధ్య ఫోన్ కాల్స్ ఉన్నాయి. భాస్కర్‌రెడ్డి ఫోన్ డేటా చూస్తే 14 నుంచి 16 ఉదయం వరకూ స్విచ్ఛాఫ్ ఉంది. అవినాశ్‌రెడ్డి మాత్రం వీళ్లవరో తెలియదని చెబుతున్నారు. వివేకా హత్యను మొదట సాక్షిలో గుండెపోటుగా ప్రసారం చేశారు. వివరాలు వెల్లడిస్తూ వివేకా కుమార్తె సునీత భావోద్వేగానికి గురయ్యారు. ఐదేళ్ల కింద నాది ఒంటరి పోరాటం. తెలుగు రాష్ట్రాలు నా పోరాటానికి మద్దతిస్తున్నాయి. మద్దతిస్తున్న ప్రజలందరికీ నా కృతజ్ఞతలు. నాకు తెలిసిన విషయాలు మొత్తం ప్రజల ముందు ఉంచానని తెలిపారు.



## విజయనగరంలో బాబు, పవన్ ఉమ్మడి ప్రచారం రద్దు

విజయనగరం : ఏపీలో రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం వాడివేడిగా జరుగుతోంది. అధికార పార్టీపై ప్రతిపక్షాలు, ప్రతిపక్షాలపై అధికార పార్టీ.. విమర్శలు రోజురోజుకూ తారాస్థాయికి చేరుతున్నాయి. సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రతో ప్రజల్లోకి వెళ్తుండగా.. కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. టీడీపీ- జనసేన కలిసి పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఉమ్మడి ప్రచారం చేయాలని గతంలోనే నిర్ణయించారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 16, మంగళవారం విజయనగరం, నెల్లిమర్లలో చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ కలిసి ప్రచారంలో పాల్గొనాల్సి ఉంది. అనివార్య కారణాలతో ఈ ప్రచార కార్యక్రమం రద్దయింది. బుధవారం మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు పాల్గొని ప్రసంగిస్తారు.

## ఏపీలో హత్యా రాజకీయాల పాలన

- రౌడీ పాలన జగన్ మార్క్ పాలన
- వైఎస్ఆర్ పేరు పూర్తిగా కనుమరుగు
- ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల



పూతలపట్టు: ఏపీలో ప్రస్తుతం జరుగుతున్నదివైఎస్ మార్క్ పాలన కాదు, జగన్ మార్క్ పాలన. సీఎం జగన్ వైఎస్ఆర్ పేరును పూర్తిగా కనుమరుగు చేస్తున్నారు. పథకాల్లో వైఎస్ఆర్ పేరు మాయం. సాక్షి టీవీలో సైతం పేరు వైఎస్సార్ మాయం అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. ఏపీలో ఉన్నది రౌడీల పాలన, హత్యా రాజకీయాల పాలన అని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ పాలన కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఎన్నికలు రాగానే వైసీపీ, టీడీపీ ఓటుకు రూ.5 వేలు ఇస్తారట. వాళ్లు ఎంత ఇచ్చినా తీసుకోవాలని, అవి అక్రమంగా సంపాదించిన డబ్బులేనని షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటు అనేది మీ ఆయుధం, ఈ సారి ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. ఈ సారి వేసే ఓటు మీ బిడ్డల భవిష్యత్ కోసం వేయాలి. రాష్ట్రంలో మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతున్నాయంటూ మండిపడ్డారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు, జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. దాంతో ఇద్దరి పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని విమర్శలు గుప్పించారు. 10 ఏళ్లు హోదా ఉండి ఉంటే దేశంలో నెంబర్ 1 ఉండేది. ప్రత్యేక హోదా మనకు ఊపిరి. ఏపీకి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే ప్రతి నియోజక వర్గానికి 100 పరిశ్రమలు వచ్చేవి. - హోదా 15 ఏళ్లు కావాలని చెప్పి మోసం చేశారు. హోదా అడిగితే కేసులు పెట్టారు. మొదటి 5 ఏళ్లు హోదా రాకుండా చంద్రబాబు మోసం చేశారు. తర్వాత జగన్ ఎంపీలు రాజీనామా అన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక్కరోజు హోదాపై మాట్లాడలేదు. టీడీపీ, వైసీపీ అధినేతలు బీజేపీ కి దాసోహం, బానిస అయ్యారు. రాష్ట్రాన్ని మోసం చేసిన బీజేపీతో పోటీ పడిమరి పొత్తులు పెట్టుకుంటున్నారు అన్నారు వైఎస్ షర్మిల ఏపీకి రాష్ట్రానికి రాజధాని ఎందుకు లేదంటే.. ఒక ముఖ్యమంత్రి రాజధానిపై 3డీ గ్రాఫిక్స్ చూపించారు. జగన్ 3 రాజధానులు అన్నారు. సీన్ కట్ చేస్తే 10 ఏళ్లు గడిచే సరికి ఏ రాజధాని లేదు. రాష్ట్రంలో జగన్ పాలనలో మోసపోని వర్గం లేదు. రైతులను అప్పుల పాలు చేశారు. అప్పులేని రైతు ఏపిలో లేనే లేదు. వ్యవసాయం దండుగ అన్నట్లు మార్చేశారు. చివరికి డ్రిప్ మీద సబ్సిడీ కూడా ఎత్తివేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం 10 రెట్లు పెరిగింది. అధికారంలో వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న 2.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. జగనన్న కుంభకర్ణుడి లెక్క ఇన్నాళ్లు నిద్ర పోయారు. ఎన్నికల ముందు నిద్రలేచి జాబ్ నోటిఫికేషన్లు అని హడావుడి చేస్తున్నారు.

## సిఎంపై రాయితో దాడిచేసిన కేసు దర్యాప్తును వేగవంతం చేయండి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి: ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పై ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్ డాబా కొట్ల సెంటర్ సమీపంలో శనివారం రాయితో దాడిచేసిన ఘటనకు సంబంధించిన కేసు దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా విజయవాడ నగర సి.పి. కాంతి రాణా టాటాను, ఐ.జి. రవిప్రకాష్ ను ఆదేశించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలోని తన ఛాంబరులో వారిరువురితో ఆయన సమావేశమై ఘనటనకు సంబందించిన పూర్వాపరాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్దం బస్సు యాత్రలో ఇటు వంటి దురటన ఏ విధంగా చోటు చేసుకుంది, దాడి చేసేందుకు నిందితులకు ఏ విదంగా అవకాశం ఏర్పడింది, పూర్తి స్థాయిలో బందోబస్తు ఉన్నప్పటికీ నిందితులు ఏ విధంగా రాయితో దాడిచేయగలిగారనే విషయాలపై పోలీస్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ ఘటనకు సంబందించి ఇప్పటికే అదుపులోకి తీసుకున్న కొంతమంది నిందితుల విచారణ ఏ విధంగా సాగుతున్నది, ఆ విచారణలో బయటపడిని విషయాలపై ఆయన ఆరాతీశారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తును మరింత వేగవంతం చేసి సమగ్ర నివేదికను సాధ్యమైనంత త్వరగా అందజేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రితో పాటు ఇతర ప్రముఖ వ్యక్తుల పర్యటనల్లో ఇటువంటి దురటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనే ఆవశ్యకతను చెవుతూ అందుకు తగ్గట్టుగా రాష్ట్ర స్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకున్నారనే అంశంపై ఆరాతీశారు.

# సంక్షేమ పాలనకు ఓటు వేయండి

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించి
- ఈసారి ఎంపీ స్థానం కూడా మనమే గెలవాలి
- జలుమూరు మండలం లింగాలవలస పంచాయతీలో ముమ్మరంగా వైసీపీ ఎన్నికల ప్రచారం

జలుమూరు, సూర్య బ్యూరో ప్రతినిధి: ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పాలనకు ఓటు వేయాలని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. సోమవారం జలుమూరు మండలం లింగాలవలస పంచాయతీలో రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు ఎన్నికల ప్రచారం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం విడిచి పారిపోయిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పదవీ దాహంతో ఇప్పుడు ప్రజలు గుర్తుకు వచ్చి అబద్ధపు మాటలు చెప్పి అధికారం రాబట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వీరి మాటలు ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితులో లేరని అన్నారు రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి మేలు చేసిన జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం చేపట్టినప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన కనిపించింది. అడుగడుగునా కుంకుమ తిలకాలు అద్ది పూలదండలు... కర్పూర హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎ సిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు పాగోటి రాజప్పలనాయుడు ఏఎంసీ ఛైర్మన్ పెరుమళ్ళ తవిటి నాయుడు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, జె సి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ , దాము మన్మధరావు వెలమల అసిరినాయుడుతోపాటు స్థానిక సర్పంచ్, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి గురువిల్లి రమణి, మాజీ పిఎ సిఎస్ అధ్యక్షులు పోన్నాన ముసలినాయుడు, బుక్కా లక్ష్మణరావు, ఎంపీటీసీ బుక్కా కామేశ్వరరావు, కుమార్, సర్పంచులు ఎంపీటీసీలు ధర్మాన రమణ, తత్ర మన్మధ, జీవరత్నం, తండ్యాల సుధ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని పరామర్శించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

### ప్రజా నాయకుడికి కుట్రల కూటమి దిష్టి తొలగిపోయింది

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి: ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పరామర్శించారు. ఇటీవల సీఎం జగన్ పై దాడి జరిగిన నేపథ్యంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సోమవారం సీఎంను కలిసి యోగక్షేమాల గురించి మాట్లాడారు. కేసరపల్లిలో ముఖ్యమంత్రి బస చేసిన ప్రాంగణంలో సమావేశమై ముఖ్యమంత్రి ఆరోగ్య పరిస్థితి గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. 15వ రోజు 'మేమంతా సిద్ధం' యాత్రకు సీఎం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో బస్ లోనే సీఎంను మంత్రి బుగ్గన కలిశారు. అంతులేని ప్రజాదరణ కలిగిన ప్రజా నాయకుడికి ఎన్ని కుట్రలు పన్నినా ఏం కాదని ముఖ్యమంత్రితో అన్నారు. రాళ్ల దాడి ఘటనతో ముఖ్యమంత్రికి తగిలిన ప్రతిపక్షాల దిష్టి తొలగిపోయిందన్నారు.

## సిఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన నేతలు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కేసరిపల్లి నైట్ స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పెనమలూరు నియోజకవర్గం తెలుగుదేశం, బీసీవై పార్టీలతో పాటు ప్రజాసంఘాల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో టీడీపీ టిక్కెట్ యాస్పిరెంట్ చలసాని స్మిత(చలసాని పండు కుమార్తె), దేవినేని గౌతమ్ దంపతులు చేరారు. పెనమలూరు నియోజకవర్గం బీసీవై పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కె ఉమావల్లి యాదవ్ చేరారు. పెనమలూరు నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాదిగ హక్కుల కమిటీ ఫౌండర్ గురివిందపల్లి చిట్టిబాబు మాదిగ చేరారు . కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు.



# గులకరాయి పేరుతో జగన్ డ్రామాలు

- ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి ● టీడీపీ 5 ఏళ్లల్లో పెట్టిన ఖర్చు రూ. 1,600 కోట్లు, జగన్ రెడ్డి పెట్టిన ఖర్చు రూ.594 కోట్లు మాత్రమే ● నేను కష్టాల్లో ఉన్నప్పుడు నా కుటుంబానికి ప్రజలు అండగా నిలిచారు ● ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డీల పెత్తనం ఏంటి? ● జగన్ చెప్పేవి అబద్ధాలు చేసేవి నేరాలు ● ఫస్ట్ టైం ఓటర్ల ఓటు కూటమికే ● నేను అధికారంలో ఉంటే భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి అయ్యి ఉండేది? ● రాజాం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



రాజాం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి: ఉత్తరాంధ్ర ఉత్సాహం ఉవ్వెత్తున ఎగసిపడుతుంది. వైసీపీపై విశాఖ విరుచుకు పడుతుంది. కూటమి విజయానికి విజయనగరం జయకేతనం చూపిస్తుంది. కురుక్షేత్రంలో యుద్ధానికి సింహాలు గర్జిస్తున్నాయి. ఉత్తరాంధ్రలో 35 సీట్లు ఎన్డీఏ గెలుస్తుంది. జగన్ రెడ్డి సభలకు కూలి జనం అయితే ప్రజా గళానికి వచ్చేది స్వచ్ఛంధ జనం. జగన్ ఒక్కో సభకు రూ.25 కోట్లు ఖర్చు పెడుతున్నారు, బిర్యాని ప్యాకెట్లు, మందు బాటిళ్లు పంచిపెడుతున్నారు. జగన్ రెడ్డికి రాజాం నుంచి జే గన్ రెడ్డి గా వులచుకుందాం. ఆయన ఏం చదవిరో తెలియదు గాని అబద్దాల్లో పీహెచ్ డీ చేశారు. ఏ ప్రాంతం బాగుపడాలంటే నీళ్లు కావాలి. అదే సమయంలో పిల్లలను చదివించి, ఉద్యోగాలు ఇవ్వాలి. అందుకు కరెంట్, మౌలిక సదుపాయాలు ఉండాలి. ఇదే పాలకొండ రోడ్డు ప్రమాదంలో ఎంత మంది చనిపోయారు, ఎంత మందికి నడుం, కాళ్లు విరిగిపోయాయి. వైసీపీ నాయకులకు సమాధనం చెప్పే దమ్ముందా? అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు.

సాగు నీటి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టాం. పోలవరం పూర్తి చేసి నదుల సంధానంతో ఉత్తరాంధ్రకు నీరందించాలనుకున్నాం. కాని జగన్ రెడ్డి సుజల స్రవంతికి 5 ఏళ్లల్లో రూ.5 కోట్లు ఖర్చు పెట్టారు. తారక రామతీర్థసాగర్ ప్రాజెక్టుకు టిడిపి రూ.284 కోట్లు ఖర్చు పెడితే జగన్ పెట్టిన ఖర్చు కేవలం రూ. 76 కోట్లు మాత్రమే. మహేంద్రతనయ ఆఫ్ షోర్ కి టిడిపి రూ. 553 కోట్లు ఖర్చు పెడితే జగన్ ఖర్చు పెట్టింది కేవలం రూ. 26 కోట్లు, తోటపల్లికి రూ.237 ఖర్చు పెడితే జగన్ రెడ్డి గజపతి బ్రాంచి కెనాల్ తో కలిపి పెట్టిన ఖర్చు రూ. 61 కోట్లు మాత్రమే. వంశధార ఫేజ్ 2కి రూ.420 కోట్లు ఖర్చు పెడితే జగన్ ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. వంశధార నాగావళి అనుసంధానం రూ.145 కోట్లు ఖర్చు పెడితే జగన్ ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాకుండా టీడీపీ ఐదేళ్లలో ఉత్తరాంధ్ర జలవనరుల ప్రాజెక్టులకు పెట్టిన ఖర్చు రూ. 1,600 కోట్లు, జగన్ రెడ్డి రూ.594 కోట్లు ఖర్చు పెట్టారన్నారు.

**భోగాపురం ఎయిర్ పోర్టును పట్టించుకోని జగన్ రెడ్డి :** జగన్ రెడ్డికి తప్పుడు వార్తలు రాసే అసాక్షి ఉంది. దానికి వందల కోట్లు పత్రికా ప్రకటనల పేరుతో దోచిపెట్టారు. అంతేకాకుండా సలహాదారులకు దోచిపెట్టారు. వాటికి బదులు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ఖర్చు పెట్టి ఉంటే ప్రజలకు జలవనరులు పుష్కలంగా అందేవి. రివర్స్ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణం బాధ్యతలను ఉత్తరాంధ్ర గడ్డ మీద వుట్టిన జీఎంఆర్ కు అప్పజెప్పాను. విమానాలు లేని హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచానికి అనుసంధానం అయ్యింది. తద్వారా పరిశ్రమలు వచ్చాయి, ఉద్యోగాలు వచ్చి రూ.కోట్లు సంపాదించడం మొదలుపెట్టారు. అలాగే ఈ ప్రాంతంలోను 2,700 ఎకరాలు భూసేకరణ చేసి భోగాపురం ఎయిర్ పోర్టును తీసుకువచ్చాం. టిడిపి మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికి పూర్తి అయ్యి ఉండేది. తద్వారా ఈ ప్రాంతానికి పరిశ్రమలు తరలివచ్చేవి, మీ పిల్లలకు ఉద్యోగాలు వచ్చి ఉండేవి. కాని తిక్కలోడు రివర్స్ చేసి టెండర్ మళ్లీ పిలిచారు. మళ్లీ శంకుస్థాపన చేశారు. ఒక సారి తాళికడితే మళ్లీ రెండో సారి తాళికడుతున్నారు. జగన్ ఒక మానసిక రోగి. స్థిమితం లేని వ్యక్తి. భోగాపురం పూర్తి కాకపోవడానికి ఈ ముఖ్యమంత్రే కారణమన్నారు.

**ఉత్తరాంధ్రకు టిడిపి పరిశ్రమలు తెస్తే జగన్ గంజాయి, డ్రగ్స్ తెచ్చారు**

గిరిజన విశ్వవిద్యాలయానికి 550 ఎకరాలు ఇచ్చి విశాఖ దగ్గరలో ప్రారంభించాం. ఇప్పుడు జగన్ రివర్స్ తో ఎక్కడికి వెళ్లిందో తెలియదు. భావనిపాడు పోర్టుకు శంకుస్థాపన చేసి టెండర్లు పిలిస్తే జగన్ డబ్బుల కోసం కక్కుర్తి పడి వేరే వాళ్లకు టెండర్లు అప్పగించారు. టిడిపి చేపట్టిన పనులు పూర్తి అయ్యి ఉంటే ఈ ప్రాంతం హైదరాబాద్ కంటే మెరుగ్గా అభివృద్ధి చెంది ఉండేది. విశాఖలో వైసీపీ కబ్జాతో ఉత్తరాంధ్ర విలవిలలాడింది. రూ.40వేల కోట్ల ఆస్తులను లాక్కున్నారు, దారుణంగా ప్రవర్తించారు. ఉత్తరాంధ్రకు విదేశాల నుంచి పరిశ్రమలు తెస్తే జగన్ భూ సెటిల్ మెంట్లు తెచ్చారు. విశాఖకు వాణిజ్య రాజధానిగా చేస్తే జగన్ గంజాయి, డ్రగ్స్ రాజధానిగా చేశారు. పిల్లలు డ్రగ్స్ కు బానిసలైతే మనకు దొరకరు. 25వేల కేజీల డ్రగ్స్ ప్రభుత్వానికి తెలియకుండా వచ్చాయా? నాడు టిడిపి హయాంలో ఆదానీ, లూలూ, ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ వంటి మల్టీ నేషనల్ కంపెనీని తెస్తే జగన్ తరలిమేశారు. టిడిపి హయంలో మెడ్ టెక్ జోన్ ను రావడంతో దేశంలోనే మెడికల్ పరికరాలు తయారు చేసే కేంద్రంగా తయారయ్యింది. తద్వారా 10వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. దానిని కూడా మూసివేసే పరిస్థితికి తెచ్చిన జగన్ కు కేంద్రం అడ్డుపడటంతో ఆగిపోయారన్నారు. జే గన్ రెడ్డికి విశాఖ ప్రజల అంటే ప్రేమ లేదు, విశాఖ భూములు మాత్రమే ఉంది. బీసీలకు జగన్ ఏమైనా పని చేశారా? టిడిపి బీసీలకు ఇచ్చిన 30 పథకాలను రద్దు చేశారు. ఆడబిడ్డలకు నిత్యావసర ధరలు పెంచేశారు. ఈ ప్రాంతంలో బీసీలు లేరా? అంతేగాని విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి? ఒక సామాన్య కార్యకర్త అయిన అప్పలనాయుడు ఎంపీ అభ్యర్థిగా ఈ ప్రాంతానికి ఉన్నారు. ఒక సామన్య కార్యకర్తను అసాధారణమైన నాయకత్వం ఇచ్చే బాధ్యత నాది. ఆయనకు ఇచ్చే గౌరవం విజయనగరానికి ఇచ్చేది. కార్యకర్త ఒక నాయకుడు కావాలి. కార్యకర్తలు నాయకులుగా ఎదగాలనేది మా సిద్ధాంతం. జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డిల బోడిపెత్తనాలు మా విజయనగరంలో చెల్లదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ద్రోహం చేశారు. 5 ఏళ్లుగా అందరిపై కేసులు బనాయించారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అయిపోయింది. ఎన్నికల కమీషన్ వచ్చింది కాబట్టి మీటింగ్ లు పెట్టుకోగలుగుతున్నాం. నా ఆవేదన నా బాధ పేద ప్రజల కోసం మాత్రమే. ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే హక్కు నాకు ఉంది. తాగటానికి నీళ్లు లేకపోయినా నిత్యావసర ధరలు పెరిగితే ప్రశ్నించినందుకు ఎక్కడికి పోతే అక్కడ దాడులు చేయించారు. చెట్టుకు పోసిన నీరు ఎలా వృధా కాదే ఎన్డీఏ కి ఓటు వస్తే అలా వృధా కాదన్నారు.

# ఎంపీ అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దుపై

- సీబీఐ కోర్టులో ముగిసిన వాదనలు ● తక్షణం బెయిల్ రద్దు చేయాలన్న సునీత తరపు న్యాయవాది ● నా కుటుంబాన్ని అవినాష్ రెడ్డి బెదిరిస్తున్నారన్న దస్తగిరి ● తీర్పు రిజర్వు చేసిన ధర్మాసనం

హైదరాబాద్: వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్రెడ్డి బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్పై సీబీఐ కోర్టులో వాదనలు ముగిశాయి. న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. అవినాష్ రెడ్డి సాక్షుల్ని బెదిరిస్తున్నారని, ఆయన బెయిల్ను రద్దు చేయాలని కోరుతూ ఈ కేసులో అప్రూవర్గా మారిన దస్తగిరి పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దస్తగిరిని, అతని కుటుంబాన్ని అవినాష్ రెడ్డి బెదిరిస్తున్నట్లు గతేడాది డిసెంబర్లో ఆయన భార్య ఫిర్యాదు చేసిందని సీబీఐ కోర్టుకు తెలిపింది. సాక్షులను అవినాష్ రెడ్డి ప్రభావితం చేస్తున్నారని, ఇప్పటికే దర్యాప్తును ప్రభావితం చేసేలా పలు చర్యలకు పాల్పడ్డారని వివరించింది. అవినాష్ రెడ్డి.. బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ కేసులో ఆయనే ప్రధాన సూత్రధారి. కేసును ప్రభావితం చేస్తున్నారు. బెయిల్పై బయట ఉండే అర్హత ఆయనకు లేదు. అందుకే, వెంటనే బెయిల్ రద్దు చేయాలిఅని సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. మరోవైపు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్.. దస్తగిరి తరఫున కోర్టులో వాదించారు. 2023 మేలో అవినాష్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 11 నెలల తర్వాత బెయిల్ రద్దు చేయమని మేం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాం. ఒకవేళ రాజకీయ ప్రాబల్యం ఉంటే వెంటనే హైకోర్టును సంప్రదించే వాళ్లం. దస్తగిరి, ఆయన భార్య, తండ్రిపై దాడికి దిగారు. మెడికల్ క్యాంపు పేరుతో చైతన్యరెడ్డి జైలుకి వెళ్లి దస్తగిరికి రూ.20 కోట్లు ఇస్తామని మభ్యపెట్టారు. జైలు అధికారులు, పోలీసులతో కుమ్మక్కై సాక్ష్యాలను తారుమారు చేస్తున్నారు. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయకపోతే బాధితులకు న్యాయం జరగదుఅని అన్నారు.

### సీఎం జగన్ కాన్వాయ్ కారు ఢీకొని

# వృద్ధురాలికి తీవ్ర గాయాలు

గుడివాడ: కృష్ణా జిల్లా గుడివాడలో సీఎం జగన్ కాన్వాయ్లోని వాహనం నర్సమ్మ అనే వృద్ధురాలిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు నుజ్జునుజ్జయింది. సీఎం సభా వేదిక వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఆమెను అటువైపుగా వెళ్తున్న కాన్వాయ్లోని కారు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన వృద్ధురాలిని గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించి కాలికి కట్టుకట్టారు. సీఎం సభ కోసం బాధితురాలు గంపలగూడెం మండలం నెమలి గ్రామం నుండి వచ్చినట్లు తెలుస్తోంది.

## ప్రభుత్వ సహకారంతో స్థిరాస్తి రంగ సమస్యల పరిష్కారానికి కృషి

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : నేషనల్ రియల్ ఎస్టేట్ డవలప్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) సెంట్రల్ జోన్ అధ్యక్షునిగా మాలక్ష్మి గ్రూపు సిఇఓ సందీప్ మండవ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కేంద్ర ప్రభుత్వ గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వీయ నియంత్రణ కలిగిన సంస్థగా స్థిరాస్తి రంగంలో నారెడ్కో సేవలు అందిస్తోంది. ఎన్ టిఆర్, కృష్ణా, ఏలూరు, భీమవరం, కాకినాడ, కోనసీమ జిల్లాల పరిధికి సెంట్రల్ జోన్ నేతృత్వం వహిస్తోంది. వివిధ దశలలో జరిగిన చర్చల అనంతరం జరిగిన ఎన్నికల ప్రక్రియలో కార్యవర్గం మొత్తం ఏకగ్రీవం అయ్యిందని ఎన్నికల అధికారి కోనేరు రాజా తెలిపారు. గౌరవ ఛైర్మన్ గా గద్దె రాజలింగం వ్యవహరించనుండగా, కార్యనిర్వాహక ఉపాధ్యక్షునిగా ఎం.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా సాదినేని వెంకట రమణ, కోశాధికారిగా పోట్ల వెంకట కృష్ణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎం. గణేష్ కుమార్, జి. హరిప్రసాద రెడ్డి, కార్యదర్శులుగా సిహెచ్ శరత్ కుమార్, పి.రాజకుమార్ వ్యవహరించనున్నారు. కార్య వర్గ సభ్యులుగా శ్రీనివాసరావు, శ్రీనివాస్ మెహర్, సురేష్, శ్రీనివాస్, కృష్ణ కిషోర్, వేణు మాధవ్, చైతన్య ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా సందీప్ మండవ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేషనల్ రియల్ ఎస్టేట్ డవలప్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) పురోగతికి ప్రయత్నిస్తామన్నారు. సభ్యుల ప్రయోజనాల పరిరక్షణ ధ్యేయంగా సమర్ధవంతంగా ప్రాతినిధ్యం వహిస్తానన్నారు. రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కుంటున్న విభిన్న సమస్యలను ఆయా ప్రభుత్వ విభాగాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వినియోగ దారుల ప్రయోజనాలను పరిరక్షించే క్రమంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సందీప్ మండవ పేర్కొన్నారు.

# జగన్‌ను కలిసిన కృష్ణా ఎన్టీఆర్ జిల్లాల నేతలు

- దాడి ఘటన తర్వాత మేమంతా సిద్ధం బస్సు యాత్ర పునః ప్రారంభం ● ముఖ్యమంత్రి నుదుటిపై గాయం గురించి వాకబు చేసిన పార్టీ నేతలు. ● సీఎం యోగక్షేమాలు స్వయంగా తెలుసుకున్న నేతలు ● అందరినీ చిరునవ్వుతో పలకరించిన ముఖ్యమంత్రి ● తనను కలిసిన పార్టీ నేతలకు ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రి జగన్ ● జననేత మోముపై చెదరని చిరునవ్వు ● పరామర్శకు వెల్లువెత్తిన నాయకులు, కార్యకర్తలు ● దాడులతో ప్రయాణాన్ని ఆపలేరన్న జననేత ● ధైర్యంతో అడుగులు ముందకేద్దామన్న సీఎం వైయస్ జగన్





కృష్ణా జిల్లా కేసరపల్లి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి వైయస్.జగన్పై దాడి తర్వాత ఆయన చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర పునఃప్రారంభమైంది. డాక్టర్ల సూచనతో ఒకరోజు విశ్రాంతి తర్వాత బస్సు యాత్రను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆయనపై హత్యాయత్నం ప్రయత్నం జరగడంతో కేసరపల్లి క్యాంపునకు పెద్ద ఎత్తున నాయకులు , కార్యకర్తలు తరలి వచ్చారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిపై హత్యాయత్నం ఘటనపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు.

వైయస్సార్సీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, బస్సు యాత్రకు వస్తున్న విశేష ఆదరణచూసి తట్టుకోలేక ఈ దారుణానికి పాల్పడ్డారని ముఖ్యమంత్రితో అన్నారు. ప్రజల ఆశీర్వాదం వల్లే అదృష్టవశాత్తూ ఈ దాడి నుంచి సీఎం తప్పించుకున్నారన్నారు. ఇలాంటి దాడులు ఆపలేవని ముఖ్యమంత్రి నేతలతో అన్నారు. దేవుడు దయ, ప్రజల ఆశీర్వాదం ఉన్నాయని నాయకులతో అన్నారు. ధైర్యంగా అడుగులు ముందుకేద్దామన్నారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరంలేదున్నారు. బస్సు యాత్రలో భాగంగా ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి ఆయన సంబంధిత నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలను కలుస్తారు. ఇవాళ ఈ కార్యక్రమానికి కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల్లో ఆయా నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలే కాకుండా రాష్ట్రం నలుమూలలనుంచి పలువురు నాయకులు తరలివచ్చారు.

ముఖ్యమంత్రిని కలిసిన శాసనమండలి ఛైర్మన్ కె మోషేన్ రాజు, మంత్రులు జోగిరమేష్, కారుమూరి నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రజావ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని నాని, ఎంపీ ఆయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్, ఒంగోలు వైయస్సార్సీపీ ఎంపీ అభ్యర్ధి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి,మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్ధి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే తోవుదుర్తి ప్రకాష్రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, గన్నవరం ఎమ్మెల్యే వంశీ, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, విజయవాడ తూర్పు నియోజకవర్గ అభ్యర్ధి దేవినేని అవినాష్, మైలవరం అభ్యర్ధి సర్నాల తిరుపతిరావు, డాక్టర్ దుట్టా రామచంద్రరావు సహా పలువురు నేతలు పాల్గొన్నారు.


### జగన్‌ని ఇంటికి పంపి

# జె ట్యాక్స్ రద్దు చేసుకుందాం

- వెస్ట్ నియోజక వర్గంలో ఆర్య వైశ్యులతో ఆత్మీయ సమావేశం ● హాజరైన శివనాథ్, సుజనా చౌదరి ● అవకాశాల కోసం పార్టీలు మారే వ్యక్తి వెల్లంపల్లి ● జగన్ పాలనలో జీఎస్టీతో పాటు జె ట్యాక్స్ ● ఆర్యవైశ్యులు గాంధీ, పొట్టిశ్రీరాముల వారసులు ● ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ఆర్యవైశ్య సంఘం ● టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆర్యవైశ్య సమాజం ఎవరికి మద్దతు పలికితే వారు అధికారంలోకి వస్తారు. జగన్ మాయ మాటలకి, ఒక్క ఛాన్స్ మాయకి అందరూ మోస పోయారు. జగన్ అండగా వుంటాడని గెలిపిస్తే మీకు జె ట్యాక్స్ విధించి వ్యాపారం చేసుకునే మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేశాడు. రాష్ట్రానికి ఏ కంపెనీ రాకుండా, అభివృద్ధి జరగకుండా మీకు వ్యాపారాలు జరగకుండా చేశాడు. అందుకే రాబోయే ఎన్నికల్లో మీరందరూ ఐక్యంగా నిలబడి జె ట్యాక్స్ ను రద్దు చేసుకునేందుకు ఎన్డీయే అభ్యర్దుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్ధి కేశినేని శివనాథ్ ఆర్యవైశ్య సంఘ సభ్యులకు పిలువునిచ్చారు. పశ్చిమ నియోజక వర్గం భవానీపురం లోని శ్రీదేసు సుబ్బారావు వాసవీ కళ్యాణ మండపంలో సోమవారం పశ్చిమ నియోజక వర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజక వర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ క్రమ శిక్షణ, దానగుణం ఆర్య వైశ్యులలో ఎక్కువ వుంటుందన్నారు. ప్రజా సేవలో సంఘ సేవలో ఎప్పటి నుంచో వున్నారని తెలిపారు. మహత్మ గాంధీ, పొట్టి శ్రీరాములు, కోణిజేటి రోశయ్య వారసులైన మిమ్మల్ని జగన్ నమ్మించి నట్టేట ముంచాడు.



అభివృద్ధి చేస్తాడని మద్దతిస్తే జి.ఎస్.టి. కి తోడుగా జె. ట్యాక్స్ విధించి వ్యాపారస్తుల్ని వేధించాడని పేర్కొన్నారు. టిడిపి హయంలో ఏ వ్యాపారస్తుడు బాధపడలేదు. వ్యాపారస్తులు ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్య వైశ్యులు కట్టే ట్యాక్స్ తోనే నడుస్తున్నాయన్నారు. ఈ సారి మీరందరూ ఐక్యంగా ఉండి రాష్ట్రాభివృద్ధితో పాటు వ్యాపారరంగానికి చేదోడుగా నిలబడే చంద్రబాబుని ముఖ్యమంత్రి గా గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ఓ నాయకుడు గత 20 ఏళ్లుగా ఆర్య వైశ్య సంఘం సమస్యలు పరిష్కరించలేదు. తన ప్రయోజనాల కోసం, స్వార్ధం కోసం పార్టీలు మారుతూ ఆర్యవైశ్య సామాజిక వర్గాన్ని వాడుకున్నాడని విమర్శించారు. ఆ వ్యక్తి ఇక్కడ గెలవడని, పక్క నియోజక వర్గానికి పంపించారు. ఇక్కడకి కొత్త అభ్యర్ధిని తీసుకు వచ్చారు. సుజనా చౌదరి దెబ్బకి ఆ వ్యక్తి ఓడిపోతాడన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన సుజనా చౌదరి వెనకబడిన పశ్చిమ నియోజక వర్గాన్ని ఎంచుకోవటం ఈ ప్రాంతం అదృష్టం. 175 నియోజక వర్గాల్లో వెస్ట్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతారు. అలాంటి వ్యక్తి అడుగుజాడల్లో తప్పకుండా తాను కూడా నడు స్తానని తెలిపారు. మోడీ , చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలు ఉన్న సుజనా చౌదరి భారీ నిధులతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. పశ్చి మ నియోజక వర్గ ప్రజలు కమలం గుర్తు పై ఓటువేసి సుజనా చౌదరిని అసెంబ్లీకి పంపించాలని, పార్లమెంట్ అభ్యర్థిగా తనకి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యంత మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ జిల్లాల టిడిపి అధ్యక్షుడు కొనకళ్ల నారాయణ, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్. ఎస్. బేగ్, ఎపి మార్చంట్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు, సుబ్బారాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, మాజీ దుర్గగుడి ఆలయ ఛైర్మన్ పైలా సోమి నాయుడు, తమ్మలపాటి శ్రీనివాస్, గుంట్ల రాము , కోణిజేటి రమేష్ తోపాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 23న విద్యార్థుల చేతికి వార్షిక ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులు

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రస్తుతం విద్యా సంవత్సరం ముగిసే నాటికి (ఏప్రిల్ 23, మంగళవారం) వార్షిక పరీక్షల ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డును విద్యార్థుల తల్లి దండ్రులకు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ. ప్రవీణ్ ప్రకాష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది విద్యాసంవత్సరం ముగిసే చివరి రోజున తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం విజయవంతంగా జరిగిందని, ఈ ఏడాది మరింత మెరుగ్గా సమావేశం జరగాలని ఆకాంక్షించారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా విద్యార్థుల వార్షిక పరీక్షల ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డును తల్లిదండ్రులకు అందించడమే గాక, ఆ ఏడాది వారి ప్రగతిని తల్లి దండ్రులకు వివరిస్తామన్నారు.

ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి తల్లిదండ్రుల హాజరు 100 శాతం ఉండేలా బాధ్యత తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు.


## Nova Agritech Limited

NOVA AGRITECH LIMITED

In Pursuance to the order No 2900(E) dated 24th October 2015. Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare, Ministry of Agriculture, Govt. of India. **Nova Agritech Limited** hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water soluble mixture of fertilizers as per the specifications given below:

**LIST OF THE PRODUCTS**

| S.No. | NAME OF THE FERTILIZERS | BRAND NAME |
|---|---|---|
| 01 | 10:40:20+TE | Nova Nutri Root Rich |
| 02 | 10:20:40+TE | Nova Nutri Fruit More |
| 03 | 10:00:40+TE | Nova Nutri Cal Bore |
| 04 | 03:00:40+TE | Nova Nutri K-41 |
| 05 | 24.24.18 | Nova Nutri Balance |
| 06 | 00:24:15+TE | Nova Nutri Supreme, Clean & Green |
| 07 | 13.40.13 | Nova Nutri Bond, Nova Nutri Flow NPK 13-40-13 |
| 08 | 15:05:30+TE | Nova Nutri Rich Mag |
| 09 | 0.37.37 | Nova Nutri Sus10 |
| 10 | 30.10.10 | Nova Nutri N Force |
| 11 | 10:54:10+TE | Nova Nutri PHOS54 |
| 12 | 05:15:45+TE | Nova Nutri K-Amino |
| 13 | 0.00.50 | Nova Fert 00:00:50 |
| 14 | 19.19.19 | Nova Fert 19:19:19 |
| 15 | 12:61:00 | Nova Fert 12:61:00 |
| 16 | 13:00:45 | Nova Fert 13:00:45 |
| 17 | 00:52:34 | Nova Fert 00:52:34 |
| 18 | 17:44:00 | Nova Fert 17:44:00 |
| 19 | 0:40:20+TE | Kin- Nova |
| 20 | 0:20:40+TE | Nova Nutri K- Phos |
| 21 | 21:21:21+TE | Nova Nutri Super Sol |
| 22 | 12:12:36+TE | Nova Nutri Power Sol |
| 23 | 15:45:10+TE | Nova Nutri Phos Gem |
| 24 | 10:15:10+TE | Nova Nutri Fulfill |
| 25 | 03:20:40+TE | Nova Nutri F2 |
| 26 | 18:46:00+TE | Nova Nutri DAP |
| 27 | 12:11:18+TE | Nova Nutri Mela N |
| 28 | 18:00:07+TE | Nova Nutri Smile |
| 29 | 00:43:30+TE | Nova Sanjeevani, Yodha |
| 30 | 15:05:10+TE | Nova Googley |
| 31 | 01:00:30+TE | Nova K Mag, Nova Poly-K |
| 32 | 10.08.34 | Nova Nuton |
| 33 | 10.05.36 | Nova Nutri Pulse |
| 34 | 15:25:10+TE | Nova Nutri Cane 1 |
| 35 | 17.14.09 | Nova Nutrimato-1, Nova Tomaton-1 |
| 36 | 13.12.19 | Nova Nutrimato-2, Nova Tomaton-2 |
| 37 | 09:08:28+TE | Nova Nutrimato-3, Nova Tomaton-3 |
| 38 | 11.36.24 | Nova Nutri Startup, Nova Nutri Start |
| 39 | 08:24:24+4MgO+6S | Nova Nutri Bloom |
| 40 | 16.11.32 | Nova Nutri Horti -Grade 1 |
| 41 | 21:12:16+2S | Nova Nutri Sol -1 (SOLANACEAE) |
| 42 | 14:05:32+2S | Nova Nutri Sol -2 (SOLANACEAE) |
| 43 | 16.08.32 | Nova Nutri Lakshya |
| 44 | 0.09.46 | Nova Potash Pro |
| 45 | 09:27:18+3MgO+3S | Nova Nutri Complete |
| 46 | 00:60:20 | Nova Nutri Phos |
| 47 | 00:44:44 | Nova 4 Star, Nova 4 Square |
| 48 | 13:05:37+3CaO | Nova Nutri Hort-2 |
| 49 | 15.15.30 | Nova Nutri Fruit Set |
| 50 | 12:06:22+12CaO | Nova Nutri Hort-3 |
| 51 | 10.06.35 | Nova Nutri Star Potash |
| 52 | 15.25.10 | Nova Nutri Vegetable Star |
| 53 | 5.55.17 | Nova Nutri 555 + K |
| 54 | 14.00.48 | Nova Nutri 14:0:48 |
| 55 | 24.24.00 | Nova Fert 2424 |
| 56 | 28.28.00 | Nova Fert 2828 |
| 57 | 11:44:11+TE | Nova Nutri 1144 |
| 58 | 0.40.40 | Nova Fert 0: 40: 40 |
| 59 | 00:00:22+18MgO+20S | Nova Nutri KaliMag |
| 60 | 9.19.19 | Nova Fert 09: 19: 19 |
| 61 | 00:00:50+17.5S | Nova Nutri KaS |
| 62 | 09:27:18+7.5S+TE | Nova Floron |
| 63 | 15:25:10+0.1B+8S | Nova Nutri Cane 2 |
| 64 | 20.16.17 | Nova Nutri Banana 1 |
| 65 | 11.18.23 | Nova Nutri Banana 2 |
| 66 | 12.00.38 | Nova Nutri Banana 3 |
| 67 | 27.14.08 | Nova Nutri Chilli 1 |
| 68 | 20.17.17 | Nova Nutri Chilli 2 |
| 69 | 15.15.13 | Nova Nutri Chilli 3 |
| 70 | 10.05.31 | Nova Nutri Chilli 4 |
| 71 | 17.00.32 | Nova Nutri Chilli 5 |
| 72 | 8.20.16 | Nova Nutri Citrus 1 |
| 73 | 22.05.18 | Nova Nutri Citrus 2 |
| 74 | 5.05.30 | Nova Nutri Citrus 3 |
| 75 | 8.21.21 | Nova Nutri Pomegranate 1 |
| 76 | 6.45.06 | Nova Nutri Pomegranate 2 |
| 77 | 8.06.38 | Nova Nutri Pomegranate 3 |

In all the grades mentioned above. (a) Moisture is Maximum 0.5 per cent (by weight); (b) Total Chloride is less than 0.5 per cent (by weight); (c) Matter insoluble in water is less than 0.5 per cent (by weight); (d) Lead is less than 0.003 per cent (by weight); (e) Cadmium is less than 0.0025 per cent (by weight); (f) Arsenic is less than 0.01 per cent (by weight).

Regd. & Corporate Office

**Nova Agritech Limited**

Sy.No. 251/A/1, Singannaguda (V), Mulugu (M), Siddipet (Dist.)-502279, Telangana.
Ph : +91-8454-253446, E- mail : info@novaagri.in, ipo@novaagri.in
Visit us at : **www.novaagri.in**


## ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర సి.ఎస్.ల సమావేశం



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి: త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను పారదర్శకంగా, ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వాహించేందుకు మరింత సమన్వయంతో పనిచేయాలని తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయించాయి. ఉభయ రాష్ట్రాల అంతర రాష్ట్ర ఎన్నికల సంబంధిత అంశాలపై నేడు డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, డీజీపీ రవీ గుప్త, అడిషనల్ డీజీ లు శివధర్ రెడ్డి, మహేష్ భగవత్, ఏపీ అడిషనల్ డీజీ డా. శంకబ్రత బాగ్చి, ఏపీ వాణిజ్య పన్నులు, ఎక్సయిజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా. రజత్ భార్గవ, తెలంగాణా పీసీసీఎఫ్ ఆర్.ఎం. దొబ్రియెల్, ఏపీ పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మే 13 న జరిగే పోలింగ్ ను సక్రమంగా నిర్వహించేందుకు ఇప్పటికే సరి హద్దు రాష్ట్రాల పరిధిలోని జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ వస్తువుల రవాణా, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేశామని, శాంతి భద్రతల పరిస్థితి కూడా పూర్తిగా అదువులో ఉందని, ఇదే రకమైన వాతావరణాన్ని పోలింగ్ వరకు మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు ఉభయ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయి సమావేశం దోహదపడుతుందని పేర్కొన్నారు. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాలనుండి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రాకుండా ఆయా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చెక్-పోస్టులలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఇప్పటికే, తెలంగాణా ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా 36 అంతరాష్ట్ర చెక్-పోస్టులు, ఆటవీ శాఖకు సంబంధించి మూడు అంతరాష్ట్ర చెక్-పోస్టులు, ఎక్సయిజ్ శాఖ ద్వారా ఎనిమిది, 224 ఎన్ఫోర్స్మెంట్ బృందాలు, వాణిజ్యపన్నుల ద్వారా 7 చెక్-పోస్టులను ఏర్పాటు చేసి 24 గంటలపాటు పటిష్టమైన గస్తీని ఏర్పాటుచేశామని వివరించారు. తెలంగాణ లో తీవ్రవాద ప్రాబల్యం లేదని, చత్తీస్గఢ్ నుండి మావోయిస్టుల కార్యకలాపాలు జరుగకుండా ఇరురాష్ట్రాల పోలీసులు, కేంద్ర పోలీస్ బలగాల మధ్య పటిష్టమైన సమన్వయంతో పనిచేస్తున్నామని తెలియ చేశారు.


**Muthoot Finance**

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 37AABCT0343B1ZX

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **20.04.2024,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 22.04.2024, 10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 49-34-24 మెయిన్ రోడ్, అక్కయపాలెం, విశాఖపట్నం, -530016 (విశాఖపట్నం జిల్లా) (1489)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అనకాపల్లి -కుల్లపల్లి వీధి(2149)- MHL- 2523, MSL- 18253, పెందుర్తి(AP)(1604)- MAL- 9104, తగరపువల్స(0830)- AFL- 1195, MHL- 3728, విశాఖపతనం-కంచర పాలెం(0815)- MHL- 3641,విశాఖపతనం-నాడ్ కొత్త రోడ్(1852)- MHL- 3170, విశాఖపట్నం -మధురవాడ(1907)- MSL- 26044, విశాఖపట్నం - పెదగంట్యాడ (3370)- MSL- 34726, విశాఖపట్నం -పాత గాజువాక(1818)- MSL- 44066, విశాఖపట్నం -మద్దిలపాలెం(2412)- MAL- 6473, MHL- 3578, MSL- 28971, విశాఖపట్నం - పెద్ద వాల్టాయిర్ (1644)- MHL- 4246, విశాఖపట్నం - టౌన్ కోతా రోడ్ (1463)- BVS- 252, MHL- 1938,

**2వ వేలం తేదీ : 22.04.2024, 04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డే అండ్ నైట్ జంక్షన్ మెయిన్ రోడ్, శ్రీకాకుళం-డే నైట్ జంక్షన్-532001 (శ్రీకాకుళం జిల్లా) (2512)**

Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- రాజాం(AP)(1568)- MAL- 6429, శ్రీకాకుళం(1335)- MSL- 28723,

గమనిక:- వేలం వేసే తేదీ (20.04.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్ధన చేయుబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : విశాఖపట్నం
Date : 14.04.2024

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

రక్తస్రావం, రక్తం గడ్డకట్టే (బ్లడ్ క్లాటింగ్) ప్రక్రియల లోపాలకు సంబంధించిన అనువంశిక రక్త రుగ్మతగా హీమోఫిలియాను గుర్తిస్తారు. ప్రపంచవ్యాప్తంగా 5 లక్షల మంది హీమోఫిలియాతో బాధ పడుతున్నారని అంచనా. హీమోఫిలియా రుగ్మతతతో బాధ పడే వ్యక్తులకు కోవిడ్-19 వ్యాధి పెద్ద సమస్యగా మారింది. సమాజంలో హీమోఫిలియా, ఇతర సంబంధిత వారసత్వ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏటా 17 ఏప్రిల్ రోజున ప్రపంచ హీమోఫిలియా దినం నిర్వహిస్తారు. ప్రపంచ హీమోఫిలియా దినం-2024 నినాదంగా అందరికి సమాన అందుబాటులో: రక్తస్రావ రుగ్మతలను గుర్తించడం (ఈక్విటబుల్ ఆక్సెస్ టు ఆల్: రికగ్నైజింగ్ ఆల్ బ్లీడింగ్ డిసార్డర్స్) అనే సారాంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. 1969లో ప్రపంచ హీమోఫిలియా ఫెడరేషన్ సంస్థను స్థాపించిన

## ప్రమాదకర రుగ్మతగా హీమోఫీలియా..!

ఫ్రాంక్ స్నాబెల్ పుట్టిన రోజు 17 ఏప్రిల్ సందర్భంగా ప్రపంచ హీమోఫిలియా దినాన్ని 1989 నుంచి పాటించుట ఆరంభమైంది. హీమోఫిలియా రుగ్మతల చికిత్సలో రక్త మార్పిడి చేయడానికి ఆస్కారం ఉంటుంది. హీమోఫిలియా రుగ్మత ఉన్నట్లు చాలా మందికి తెలియదు. కాబట్టి దీని పట్ల అవగాహన, అవసర వైద్య చికిత్సలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకొని ఉండడం మంచిది. వైవిధ్యభరిత సమాజంలో కుటుంబాలు, పౌర సమాజం, సంరక్షకులు, ఫిజీషియన్స్, శాస్త్ర పరిశోధకులు అందరూ కరోనా కోరల్లో చిక్కడంతో హీమోఫిలియా రుగ్మతలతో పాటు ఇతర అనారోగ్యాలతో బాధ పడే రోగుల వైద్యం ప్రమాదంలో పడింది. హీమోఫిలియా రుగ్మతలకు కరోనా మహమ్మారి పెద్ద సవాళుగా నిలిచినా, అందరికీ వైద్యం అనే సంకల్పంతో ముందుకు సాగడం జరుగుతున్నది. హీమోఫిలియా రుగ్మతతో బాధపడే వ్యక్తులకు చిన్న గాయం ఏర్పడినా రక్తం గడ్డకట్టడం మందగించి రక్తసవ్రం కొనసాగి ప్రాణాపాయానికి దారి తీస్తుంది. రక్తం గడ్డకట్టే విధానాన్ని ఆధారంగా చేసుకొని హీమోఫిలియా రుగ్మత రెండు రకాలుగా ఉంటుంది. వీటినే హీమఫిలియా-ఏ, హీమోఫిలియా-బి అని పిలుస్తారు. అధికంగా కనిపించే హీమోఫిలియా-ఏ రుగ్మత దాదాపు ప్రతి 5,000లలో ఒకరికి, హీమోఫిలియా-బి రుగ్మత దాదాపు ప్రతి 20,000లలో ఒకరికి వస్తుందని గమనించారు. హీమోఫిలియాతో పాటు ఇతర రక్త సంబంధ వ్యాధులతో బాధ పడుతున్న 80 శాతం మందికి ఈ వ్యాధి ఉందని కూడా ఏమాత్రం తెలియదు. అనువంశికంగా సంక్రమించే హీమోఫిలియా వల్ల వ్యక్తికి గాయం అయినపుడు వెంటనే రక్తం గడ్డకట్టడం జరుగదు. దీని ఫలితంగా చిన్న/పెద్ద గాయానికి రక్తసవ్రం అధికంగా జరిగి, ప్రమాదకరమైన ప్రాణాపాయ దుస్థితి వస్తుంది. కొన్ని సందర్భాలలో అంతర్గత రక్తస్రావంతో మెదడు, కీళ్ళలో రక్తస్రావం జరిగి ప్రాణాలు కూడా పోవచ్చు. హీమోఫిలియా రుగ్మత అంటువ్యాధి కాదు. కొందరిలో హీమోఫిలియా వలన రక్తస్రావం వారాలుగా కొనసాగవచ్చు. కీళ్ళు, కండరాల్లో రక్తస్రావం జరిగితే కీళ్ళ వాపు, కండరాల నొప్పి కనిపిస్తాయి. హీమోఫిలియా రుగ్మత అవగాహన నిమిత్తం లోగోలు, నినాదాలు, ఇతర కార్యక్రమాలు, కరపత్రాలు, ప్రచార సామాగ్రి, విద్యాలయాల్లో పోటీలు, సామాజిక మాధ్యమాల్లో దృశ్య శ్రవణ ప్రచారాలు పెద్ద ఎత్తున నిర్వహించాలి. జన్యులోపాలతో అనువంశికంగా సంక్రమించే హీమోఫిలియాకు ఎలాంటి సరైన చికిత్స అందుబాటులో లేదు. దీనిని నివారించుట కూడా సాధ్యపడదు. భారతదేశంలో దాదాపు 2 లక్షల హీమోఫిలియా రోగులు ఉన్నారని, వీరిలో 20,000 మంది మాత్రమే నమోదు చేయబడినారని తెలుస్తున్నది. ప్రతి లక్ష మందిలో నలుగురికి హీమోఫిలియా రుగ్మత కనిపిస్తున్నది. హీమోఫిలియా రుగ్మతను గుర్తించే పరీక్షల్లో ఏపిటిటి/పిటిలు ఉన్నాయి. రుగ్మత ఉందని తెలియని వారికి గాయాలు అయినపుడు అధిక రక్తస్రావం జరిగి ప్రాణాంతకంగా మారుతున్నది. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు హీమోఫిలియా రుగ్మత ఓ శాపంగా మారుతున్నది. హీమోఫిలియా ఉందని తెలియని కారణంగా అంతర్గత/బాహ్య గాయాలు తగిలినపుడు రక్తం గడ్డ కట్టకపోవడంలో అనేక తీవ్ర సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ప్రతి 5,000 మంది శిశువుల్లో ఒకరికి హీమోఫిలియా రుగ్మత ఉండవచ్చని అంచనా. తల్లిలో జన్యువులు మార్పు (మ్యుటేషన్) చెందడంతో పిల్లల్లోకి ఆ జన్యువులు చేరి, హీమోఫిలియా అనువంశికంగా తల్లి నుంచి శిశువుకు సంక్రమిస్తుంది. హీమోఫిలియా లాంటి నిశ్శబ్ద రుగ్మతను త్వరగా గుర్తించడం, తగు జాగ్రత్తలు తీసుకోవడం, అందరికీ అవగాహన కల్పించడం లాంటి చర్యలతో ప్రాణాలను కాపాడుదాం.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు -ప్రపంచ శాంతికి సవాలు

● తీవ్ర పరిణామాలకు సిద్ధం అవ్వాలంటున్న ఇజ్రాయిల్ ● యుద్ధ సన్నాహాలు ఆరంభించిన ఇరాన్ ● ఇజ్రాయిల్‌కు అంగా నిలచిన అమెరికా అధ్యక్షుడు బైడెన్ ● అమెరికాకు హెచ్చరిక జారీ చేసిన గల్ఫ్ దేశాలు ● చక్ర బంధంలో చిక్కుకున్న ఇజ్రాయిల్ ● రూటు మార్చిన ఎయిర్ ఇండియా విమానాలు


- డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్,
9849328496


చూస్తుండగానే పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఇజ్రాయేల్‌పై ప్రతీకార దాడి చేసేందుకు 150 డ్రోన్లు,100 బాలిస్టిక్ మిసైళ్ళతో మోహరించిన ఇరాన్, ఇజ్రాయేల్‌పై దాడిచేయడానికి సిద్ధమైంది.ఈ వార్తల నేపథ్యంలో ఏ క్షణంలో ఏం జరుగుతుందో అనే భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.ప్రస్తుతం అక్కడ పరిస్థితి నివురుగప్పిన నిప్పులా ఉన్నది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాడికి ఎంతో సమయం లేదని, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించటం సంచలనంగా మారింది.

సిరియా రాజధాని దమాస్కస్‌లోని తమ రాయబార కార్యాలయంపై ఈ నెల ఒకటిన ఇజ్రాయిల్ జరిపిన క్షిపణి దాడుల్లో ఇరాన్‌కి చెందిన కీలక సైన్యాధికారి, మరో 12 మంది మరణించారు. దానికి ఇజ్రాయేల్ మూల్యం చెల్లించుకుంటుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖొమేనీ హెచ్చరించారు..అందుకోసం ఇరాన్ ఆదివారంలోగా ప్రతీకార దాడులకు పాల్పడే అవకాశం కనిపిస్తుందని అమెరికా నిఘువర్గాలు అంచనా వేస్తున్నాయి. తాజా పరిణామాలు నేపథ్యంలో ఇజ్రాయిల్ కు మద్దతుగా నిలవడంతో పాటు పశ్చిమాసియాలోని తమ బలగాలను కాపాడుకునేందుకు అమెరికా రెండు విధ్వంసక యుద్ధ నౌకలు, ఇతర యుద్ధ సామగ్రిని తూర్పు మధ్యదరా సముద్రానికి తరలించింది. అసలు అమెరికా అండ చూసుకొనే ఇజ్రాయేల్ బరితెగించి గాజాను సర్వనాశనం చేయమే కాకుండా సుమారు 35 వేలమందిని రాక్షసంగా చంపింది. ఏ మాత్రం యుద్ధ నియమాలను ఇజ్రాయేల్ పాటించలేదు. స్త్రీలను, పసి పిల్లలను, వృద్ధులను సైతం చంపింది. ఆసుపత్రులు, జన నివాసాలు, స్కూళ్ళపై బాంబుల వర్షం కురిపించింది. నీరు, ఆహారం లేకుండా లక్షలాది మంది నిర్వాసితులు అయ్యారు. ఈ పాపం అమెరికాదే. ప్రపంచంలో జరిగే అన్ని యుద్ధాల వెనుక పెద్ద హస్తం అమెరికాదే ఉంటుంది. మరో వైపు తన నాటో కూటమిలో చేర్చుకోవటానికి ఉక్రెయిన్‌కు ఆశ పెట్టి రష్యాపైకి ఎగదోసింది. యుద్ధం వస్తే ఆర్థిక సహాయం,ఆయుధ సహాయం చేస్తానని మాట ఇచ్చి కీలక సమయంలో వెనక్కు తగ్గింది. ఇప్పుడు ఉక్రెయిన్ సర్వనాశనం అయింది. ఇటు ఉక్రెయిన్‌కూ, ఇజ్రాయేలుకు ఆర్థిక సహాయం, యుద్ధ ఆయుధాలు అమ్ముకొంటూ కోట్లాది డాలర్లు సంపాదిస్తుంది. అమెరికాది రాక్షసానందం. ఇప్పుడు కూడా ఇజ్రాయేల్‌పై ఇరాన్ దాడి చేస్తే ఆర్థిక, ఆయుధ సహాయం చేస్తానని ఇజ్రాయేల్‌కు భరోసా ఇస్తుంది. భద్రతా సమితిలో తనకున్న వీటో పవర్‌తో ఐక్యరాజ్య సమితిని నిర్వీర్యం చేసింది. ఇజ్రాయేల్ ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా అమెరికా పరోక్షంగా యుద్ధాలను ప్రోత్సహిస్తుంది. ఐక్యరాజ్యసమితి నిర్వాహణలో ఎక్కువ ఆర్థిక సహాయం అందించేది అమెరికానే. కనుక ఐక్యరాజ్య సమితి ప్రపంచ శాంతికి పనిచేయనీకుండా అడుగడుగునా అడ్డుకొంటూ, ఆయుధాలు అమ్ముకొంటూ రాజ్యాల మధ్య చిచ్చు పెడుతుంది. పైకి ప్రజాస్వామ్యం, శాంతి, మానవ హక్కులంటూ అంటూ నీతి సూత్రాలు వల్లిస్తుంది. ఈనేపథ్యంలోనే ఇరాన్, ఇజ్రాయేల్ యుద్ధ సన్నాహాలను చూడాల్సి ఉంటుంది.

ఇరాన్ ఇజ్రాయేల్‌పై ప్రతీకార పగతో ఊగిపోతుంది. వందశాతం దాడి చేయటానికి ఊహగానాలకు బలం చేకూర్చేలా ఇజ్రాయేల్ సంస్థకు చెందిన 'ఎంసీఎస్ ఏరీస్' అనే కార్గో నౌకపైకి హెలీక్యాప్టర్లతో దిగిన 'ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్' శనివారం యూఏఈ తీరం సమీపంలో నౌకను స్వాధీనం చేసుకొని ఇరాన్ జలాల వైపు మళ్ళించిందని ఆదేశ ప్రభుత్వం మీడియాకు వెల్లడించింది. కాగా ఈ నౌకలోని 25 మంది సిబ్బందిలో 17 మంది భారతీయులు కూడా ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వారిని విడిపించేందుకు ఇరాన్ అధికారులతో భారత ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్టు సమాచారం వెలువడింది. తాజా ఘటనపై ఇజ్రాయిల్ స్పందించింది. పశ్చిమాసియాలో ఘర్షణలను ఎగదోసేలా చర్యలకు పాల్పడుతుందని ఇరాన్‌పై ఆరోపణల చేస్తుంది. ఇరాన్ యుద్ధానికి దిగితే 'తీవ్ర పరిణామాలు' ఎదుర్కోవాల్సి ఉంటుందని, తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఇజ్రాయిల్ సైన్యం అధికార ప్రతినిధి ఇరాన్‌ను హెచ్చరించాడు. తాను మాత్రం ఇరాన్ రాజధానిపై దాడిచేయవచ్చు. కానీ ఇజ్రాయేల్‌పై మాత్రం దాడి చేయకూడదట. ఇదేమి యుద్ధ నీతో మరి. ఆదివారం నుండి ఇరాన్ ఇజ్రాయేల్ పై ఏ క్షణంలో నైనా విరుచుకు పడవచ్చు.. ఇరాన్ తను సరిహద్దుల నుంచి డ్రోన్లు, మిసైల్స్‌తో ఇజ్రాయిల్ పై విరుచుకుపడే ప్రమాదం ఉంది. ఇరాన్ తన సరిహద్దుల నుంచి 2000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలిగే క్షిపణులతో విరుచుకుపడే ప్రమాదం ఉంది. ఇజ్రాయేల్ యుద్ధాలు చేయటంలో ఆర్టిఫీషియల్ టెక్నాలజీని వాడే ప్రమాదం ఉంది. పైగా అమెరికా అండదండలతో రెచ్చిపోయే ప్రమాదం ఉంది. ఇజ్రాయేల్‌ను యుద్ధ దాడుల నుండి రక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నాం అని అమెరికా ప్రకటించింది. రానున్న యుద్ధంలో ఇరాన్ విజయం సాధించబోదు అని వ్యాఖ్యానించారు.



యద్ధం చేయకండి అంటూ ఇరాన్‌కు (శాంతి సందేశాన్ని ) హెచ్చరిక రూపంలో బైడెన్ పంపారు. ఇజ్రాయేల్‌పై దాడిని అమెరికాపై దాడి చేసినట్లుగా అది భావిస్తుంది. అదే సమయంలో ఐరోపా సమాఖ్య కూడా ఇరాన్‌కు హెచ్చరిక సందేశాలు పంపించాయి.ఇరాన్ - ఇజ్రాయిల్ మధ్య యుద్ధం అంటూ జరిగితే,అందులో అమెరికా జోక్యం చేసుకుంటే అగ్ర రాజ్యానికి తాము సహకరించబోమని పలు గల్ఫ్ దేశాలు అమెరికామిత్ర బృందానికి స్పష్టం చేసాయి. అంతే కాక తమ భూభాగాలను ఇరాన్ పై యుద్ధానికి వినియోగించుకునేందుకు అమెరికాకు అనుమతి ఇచ్చేది లేదని కూడా స్పష్టంగా తేల్చి చెప్పాయి. ఈ నేపథ్యంలో యుద్ధం ఆలోచన నుంచి వెనక్కి తగ్గేలా ఇరాన్‌పై ఒత్తిడి తీసుకురావాలటూ సౌదీ అరేబియా, ఖతర్ దేశాలకు అమెరికా సందేశాలు పంపినట్టు తెలుస్తుంది. ఇజ్రాయిల్ కూడా యుద్ధం జోలికి వెళ్లకూడదని సలహా ఇచ్చినట్లు తెలుస్తుంది.

హమాస్‌పై పోరు పేరుతో గాజాలో ఇజ్రాయేల్ బీకర యుద్ధమే చేస్తుంది. అలాగే లెబనాన్ భూభాగంపై నుంచి దాడులు చేస్తున్న హిజ్బుల్లా ఉగ్రవాదులను ఎదుర్కొంటుంది. హమాస్ ముప్పు తటస్థమైనా, హిజ్బుల్లా ఎర్ర సముద్రంలో యెమేన్ భూభాగం నుంచి నౌకలపై డ్రోన్లతో దాడులు చేస్తున్న హౌతీలతో ముప్పును ఎదుర్కొంటేనే ఉంది. ఈ పరిస్థితుల్లో ఇరాన్తో యుద్ధం ఇజ్రాయిల్‌కు ఇబ్బందికరమైన పరిస్థితేనని విశ్లేషకులు భావిస్తున్నారు. తాజాగా శనివారం లెబనాన్ నుంచి హిజ్బుల్లా ఉగ్రవాదులు ఇజ్రాయిల్ పై డజన్ల కొద్ది మిసైల్స్‌ను ప్రయోగించారు.ఇరాన్ ఇప్పటికే తన రాజధాని నగరం టెహరాన్ గగనతలాన్ని మూసివేయడంతో పశ్చిమాసియాలో యుద్ధం ముప్పు నేపథ్యంలో ఇరాన్ మీదుగా వెళ్లే విమానాలను మళ్ళించనున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. ఇందుకోసం ఆస్ట్రేలియా, జర్మనీ విమానయాన సంస్థలు క్వాంటస్ ,లుఫ్తాన్సాల సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించింది.

# తెలంగాణ ఎంపి ఎన్నికల్లో పోటీకి టిడిపి దూరం?

● ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపై పూర్తి దృష్టి ● తెలంగాణలో బిఆర్ఎస్ ఓడిపోవడంతో పండగ చేసుకున్న టిడిపి కేడర్ ● ఉమ్మడి శత్రువులను ఓడించాలని నిర్ణయం? ● గత తెలంగాణ ఎన్నికల్లో జిల్లాలోని టిడిపి క్యాడర్ కాంగ్రెస్‌కు మద్దతు ● జిహెచ్ఎంసిలో మాత్రం టిఆర్ఎస్‌కు ఓటు వేసిన సెటిలర్లు ● ఏపీలో జగన్‌ను ఓడిస్తూ తెలంగాణలో టిఆర్ఎస్‌కు చెక్




విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181


తెలుగుదేశం పార్టీ తెలంగాణలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకుందని తెలుస్తోంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏలో భాగస్వామి అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఎవరికి మద్దతివ్వాలనే విషయంపై స్పష్టమైన ప్రకటన లేదు. దీంతో ఇక్కడ కూడా జనసేన- టిడిపి- బిజెపి కూటమి పోటీ చేస్తుందా? లేదా? అన్న సంశయం నెలకొంది. అయితే ఇక్కడ దెబ్బతిన్న పార్టీని తిరిగి పునర్ వైభవం తీసుకువచ్చేందుకు గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయి. రాష్ట్ర శివారు జిల్లాలలో పార్టీ పలు సభలు కూడా నిర్వహించింది. అవి బాగా సక్సస్ అయ్యాయి కూడా. దీంతో తెలంగాణలో తెలుగు దేశం పునర్ జీవనంకు ఓ దారి ఏర్పడిందనే చెప్పాలి. తెలంగాణలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రెండు సీట్లు గెలుచుకున్న టీడీపీ 3.51 శాతం ఓట్లను సాధించింది. అప్పట్లో కాంగ్రెస్, సీపీఐతో ఎన్నికలకు ముందు పొత్తు పెట్టుకుంది. అయితే ఆ ఇద్దరినీ తమ వైపుకు తిప్పుకుని ఆ పార్టీని కోలుకోని దెబ్బకొట్టింది టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనటంలో సందేహం లేదు. అప్పటి నుంచి తెలంగాణలో పార్టీ తలరాతగా మారి పలువురు నేతలు, కార్యకర్తల ఫిరాయింపులతో నిండిపోయింది. ఈ క్రమంలో టీడీపీ రాజకీయ ప్రయాణం గత కొన్నేళ్లుగా క్లిష్ట వాతావరణంలో కొనసాగుతోంది, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమాస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేసిన తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. ఆయన అరెస్టు తర్వాత, గత ఏడాది నవంబర్ 30న తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని పార్టీ నిర్ణయించుకోవటంతో అప్పటివరకు ఎన్నికలలో పోటీ చేస్తే తన అనుచరులకు, ఇతరులకు టిక్కెట్లు ఇచ్చే అవకాశం వస్తుందని భావించిన నాటి రాష్ట్ర అధ్యక్షుడు కృనాయి జ్ఞానేశ్వర్ ఖంగుతుతిన్నారు. అనూహ్య పరిణామంతో ఆయన టీడీపీ కి ,తన అధ్యక్ష పదవికి రాజీనామా చేసి మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరి పోయారు. అయితే ఆయన అసెంబ్లీ ఎన్నికలలో పోటీ మాత్రం చేయలేక పోయారు. అయితే ఈ ఏడాది జూన్ లేదా జూలైలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా టీడీపీ తన రాజకీయ ఇన్నింగ్స్ను తిరిగి ప్రారంభిస్తుందని టీడీపీ అధికార ప్రతినిధి జ్యోత్స్న తిరునగరి ప్రకటించడంతో మళ్లీ ఎన్నిక బరిలో టీడిపి ఉండబోతోందన్న భావన మళ్లీ తెరపైకి వచ్చింది. ఇదే అంశంపై ఆమెను ఓ మీడియా ప్రతినిధి తో మాట్లాడుతూ మేము ఎన్‌డీయేలో భాగమైనప్పటికీ, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఎవరికి మద్దతివ్వాలనే దానిపై పార్టీ సీనియర్ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుంది. ప్రస్తుతానికి, దానిపై ఎటువంటి సూచన లేదు, అని చెప్పడం గమనార్హం. తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి మద్దతివ్వాలనే దానిపై అధికారికంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వక పోవటం ఒకటైతే ఎవరికి మద్దతు ఇవ్వాలన్నది స్థానిక నాయకత్వానికి వదిలి వేయటంతో స్థానిక నాయకత్వాలే వారి వారి నియోజకవర్గాల్లో అక్కడి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయకపోవడం తమకు అనుకూలంగా మార్చుకుని ఆ ఓటు బ్యాంకు తమ వైపు తిప్పుకునేందుకు ఇతర పార్టీలు అనేక యత్నాలు చేసి గెలుపుకు మార్గాలు వేసుకున్నారు. ఈ క్రమంలో ఓ వైపు సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేస్తూ, అందునా ఏపి ఎన్నికలలో ఎట్టి పరిస్థితిలో ఘన విజయం అందుకోవాలన్న కాంక్షతో జనసేన - బిజేపిలతో కూటమి కట్టిన తెలుగు దేశం అధినేత తిరిగి తెలంగాణాలో పార్టీకి పూర్వ ఉత్తేజం తీసు కు వచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తోంది. ఈక్రమంలో పార్టీ తెలంగాణ విభాగానికి అధ్యక్షుడిని నియమించడంపై దృష్టి సారించినట్టు కనిపిస్తోంది.

ఎన్నికల జాతర సమయంలోనే టీడీపీ వార్షిక సమ్మేళనం మహానాడు ను ఘనంగా నిర్వహించేందుకు ఇరు రాష్ట్రాలలోని పార్టీ శ్రేణులు సన్నాహాలు ఆరంభించినట్టు సమాచారం. ఈ మహానాడుఓనే తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి నియామకంపై నిర్ణయం తీసుకుంటామని ఓ టీడీపీ నేత తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన 2014 సార్వత్రిక ఎన్నికల్లో 14 మంది ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ తరపున గెలుపొందారు. టిఆర్ఎస్ ఆపరేషన్ ఆకర్ష్ లో భాగంగా తెలుగుదేశం పార్టీ నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలు అధికార పార్టీ టిఆర్ఎస్‌లో చేరడంతో తెలుగుదేశం పార్టీ పరిస్థితి తెలంగాణలో ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణలోని గ్రేటర్ హైదరాబాద్ తోపాటు శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్ నగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి పట్టుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పటాన్ చెరువు, సంగారెడ్డి నియోజకవర్గంలో గట్టిపడుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి సైతం మంచి క్యాడర్ ఉంది. ఉమ్మడి నిజామాబాద్ లోని నిజామాబాద్ రూరల్ బాన్సువాడ బోధన్ ఎల్లారెడ్డి కామారెడ్డి నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి గట్టి పునాదులు ఉండేవి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ భూపాలపల్లి లాంటి ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఉండేది. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయకుండా టిడిపి కేడర్ జిల్లాలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు. గ్రేటర్ హైదరాబాద్ చుట్టుపక్కల మాత్రం బిఆర్ఎస్ కు ఓటు వేశారు. దాంతో జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ గెలుపొందలేకపోయింది. తెలుగుదేశం పార్టీ సొంతంగా పోటీ చేసి గెలుపొందే పరిస్థితి లేకపోయినప్పటికీ గెలుపు ఓటములను నిర్ణయం చేసే శక్తిగా మారింది తెలుగుదేశం పార్టీ. తెలుగుదేశం పార్టీ అధిష్టానం సైతం రెండుసార్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌ను ఎలాగైనా ఓడించాలన్న ఎలాగైనా ఓడించాలన్న ఉద్దేశంతోనే గత ఎన్నికల్లో అభ్యర్థులను నిలబట్టలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేడర్ లో ఆశలు చిగురిస్తున్నాయి. భవిష్యత్తులోనైనా స్థానిక సంస్థల్లో పోటీ చేసి తెలుగుదేశం పార్టీ ఉనికి చాటేందుకు వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై పూర్తి దృాఎష్టి సారించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు త్వరలో జరగబోయే తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో పోటీపై నిర్ణయం తీసుకోలేరని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు మేలు చేసే విధంగా తెలుగుదేశం పార్టీ యోచిస్తున్న అన్న అనుమానం కలుగుతుంది. ఎందుకంటే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉమ్మడి శత్రువైన చంద్రబాబు నాయుడు తెలంగాణలో సైతం బిఆర్ఎస్ కు ఒక్క ఎంపీ సీటు రాకుండా ఉండేందుకు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయడం లేదని కొన్ని వర్గాల్లో చర్చ జరుగుతుంది.

# ఐక్యరాజ్య సమితిని రద్దు చేయండి



కనుమ ఎల్లారెడ్డి,
93915 23027


విశ్వంలో శాంతి అనేదే లేదు. ఏదో ఒక దేశం మరో దేశంపై దాడి చేస్తూనే ఉంది. నిజంగా అంతర్జాతీయ శాంతి పిచ్చివాడు కనే కలనే, ఈ మాటలు ముస్సోలిని చేపినట్లుగానే ఈ రోజుల్లో ఏ దేశం శాంతిగా లేదు. ప్రపంచంలో శాంతి అనే మాటకు విలువ లేకుండా పోతోంది. రష్యా, ఉక్రైన్ యుద్ధం, హమాస్‌పై ఇజ్రాయెల్ దాడి, తాజాగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ పోరాటం ఇవన్నీ విశ్వానికి ప్రమాదకరం. అటు ఉత్తరకొరియా కూడ బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. ఈ నేపథ్యంలో యుద్ధ మే ఘాలు అంతటా అలుముకున్నాయి. అసలు శాంతి అనే మాటే వినపడటం లేదు. ఏ క్షణంలో ఐక్యరాజ్య సమితి ఏర్పడిందో కాని, దాని మాట ఎవరు పట్టించు కోవటం లేదు. సమితి కార్యదర్శి అంటేనే లెక్క లేకుండా పాయింది. అయనకు స్పష్టమైన అధికారాలు లేవు. అవన్నీ అగ్రదేశం గుప్పిట్లో ఉన్నాయి. అమెరికా మద్దతుతోనే ఉక్రైన్ యుద్ధం ఇంకా జరుగుతోంది. ఇప్పుడు పశ్చిమ ఆసియాలో కూడ అమెరికా ఇజ్రాయెల్ కే మద్దతు ఇచ్చింది. యుద్ధాలను నిలువరించటం పోయి అగ్రదేశం మద్దతు పలకటం శోచనీయం. ఇంక ఐక్యరాజ్య సమితి ఎందుకు. దానికొక కార్యదర్శి, సిబ్బంది, ఒక సింబల్, అనుబంధ సంస్థలు. వీటికే ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. శాంతి స్థాపనకు కేవలం మాటలు రూపంలోనే ఆది స్పందిస్తోంది. కార్యాచరణకు దిగడం లేదు. అసలు ఐక్యరాజ్య సమితికి సొంత సైన్యం లేదు. చర్చల ద్వారా సమస్యను పరిష్క రించుకోవటానికి అనువైన వాతావరణం లేదు. జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డేన్నిస్ ఫ్రాన్సిస్ చర్చలే సమస్యకు పరిష్కారం అని చెప్పినా ఆది మాటల వరకే ఉండి పాయింది. ఇలా దేశాలు తమ సొంత నిర్ణయాలతో , తమ దగ్గర వున్న అణు ఆయుధాలతో పెట్రేగి పోతున్నాయి. ఇది మిగతా దేశాలకు కూడ ప్రాకుతుంది.ఉత్తర కోరియ కూడ తన శత్రు దేశం పైన ఎప్పుడైనా దాడి చేయవచ్చు. అలాగే చైనా కూడ భారత్ పై కాలు దువ్వడానికి సిద్ధ పడిన పడవచ్చు. అయితే భారత్ పై దాడి అంత సులువు కాదు. ఇజ్రాయెల్, ఉక్రైన్, ఇరాన్ చిన్న దేశాలు ఇక్కడ అమెరికా, ఇజ్రాయెల్, ఉక్రైన్ దేశాలకే తన సపోర్ట్ ఇస్తోంది. ముఖ్యంగా నెతన్యాహు, బైడెన్‌కు స్నేహ సంబంధాలు మిక్కుటంగా ఉన్నాయి. ఉక్రైన్ చిన్న దేశమే అయినా భారీ సహాయం దానికి అందుతోంది.

ఇరాన్ ఒక ముస్లిం దేశం కనుక దాని ప్రక్కన నిలబడ లేదు. ముందు సిరియాలోని ఇరాన్ కాన్స్ లేట్ భవనంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. దానికి ఇరాన్ ప్రతీకారం తప్పదు అని ఘాటుగానే సమాధానం ఇచ్చింది. ఇజ్రాయెల్‌ని అప్పుడు అగ్రదేశం వారించి ఉంటే సరిపోయేది. ఇజ్రాయెల్ కూడ ఇరాన్ కు సర్ది చెప్పి ఉంటే సరిపోయేది. నేడు ఈ విపత్కర పరిస్థితి వచ్చేది కాదు. ప్రతీకారం తో ఇరాన్ రగిలి దాదాపు రెండువందలకు పైగా డ్రోన్ ల దాడి చేసింది. నష్టం తీవ్రంగా జరిగినా వాటిని కూల్చేశాం అని ఇజ్రాయెల్ చెబుతోంది. ఏది ఏమైనా నష్టం అటు ఇజ్రాయెల్ కు, ఇటు ఇరాన్ కు సంభవించింది. ఇవి దేశాల సామర్థ్యం చూసుకుంటున్నాయే కాని పౌరుల భద్రత, దేశ సంక్షేమం చూసుకోవడం లేదు. యుద్ధం లో మాదే పై చేయి అనే లక్ష్యం తోనే మొండిగా ఉన్నాయి. అటువంటి మొండి వైఖరే నేడు ఉక్రైన్ అవలంబిస్తోంది.

ఈ యుద్ధాలా పట్ల భారత్ కలవర పడుతోంది. ఇది యుద్ధాల యుగం కాదు. దేశాలు శాంతి బాట పట్టాలి అనేదే భారత్ ఆకాంక్ష. కాని ఇప్పటికే అటు రష్యా, ఇటు ఉక్రైన్, ఇజ్రాయెల్, గాజ, ఇరాన్ ఎంతో నష్ట పోతూన్నాయి. రష్యా, ఉక్రైన్ లో శిధి లమైన భవనాలు

అందమైన తోటలు వికృాఎత రూపంలో ఉన్నాయి. ఇక గాజ, రాఫా లో అయితే చెప్పలేం. ఇప్పటికీ అక్కడ శవాలే కనిపిస్తున్నాయి. ఎక్కడ పడితే అక్కడ తమ వారి కోసం వెతుకులాట చూస్తుంటే గుండె తరుక్కు పోతుంది. ఇవన్నీ ఐక్యరాజ్య సమితి కంట పడలేదా, ఎందుకు దృాఎఢ నిర్ణయం తీసుకోలేక పోతోంది. శాంతే దాని లక్ష్యం కదా. యుద్ధాలు ఆపకపోతే ఇక సమితి ఉండి




లాభమేమి.దీన్ని బట్టి చుస్తే ఐక్యరాజ్య సమితి అగ్రదేశం కనుసన్నలలో నడుస్తోందని, నిధులు అమెరికానే భారీగా సమాకూర్చుతోందనే అది మిన్నకుండి పోయింది . కేవలం శాంతి, చర్చలు అనే మాట పట్టుకుందనే విమర్శలు వస్తున్నాయి.ఐక్యరాజ్య సమితి లోని భద్రతమండలిలో ఐదు శాశ్వత సభ్య దేశాలు( అమెరికా, చైనా, ఫ్రాన్స్, రష్యా, బ్రిటన్ ) ఉన్నా అమెరికాదే పెత్తనం. అందుకే ' విటో ' అధికారం అన్ని దేశాలకు కల్పించింది. ఈ విటో అధికారం ముందు రద్దు చేయాలి. కాని ఇది జరిగే పని కాదు. ఇజ్రాయెల్ ఇరాన్ వివాదం తోనే అది ఓ బొమ్మ అనేది స్పష్టంగా తెలిసిపోతోంది.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
16 ఏప్రిల్ 2024


## బీజేపీ ఆలోచన దేశ ప్రజలకు అవమానం

పాల్కడ్... దేశానికి ఒకే నాయకుడు ఉండాలనే బీజేపీ ఆలోచన దేశ ప్రజలకు అవమానకరమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఆర్ఎస్ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతోందని తెలిపారు. దేశ ప్రజల మాట వినాలని, వారి విశ్వాసాలు, భాష, సంస్కృతిని ప్రేమించాలని, గౌరవించాలని కాంగ్రెస్ కోరుకుంటోందని చెప్పారు. బీజేపీ ఒకే దేశం, ఒకే భాష, ఒకే నాయకుడు అంటోందని, అది దేశంలో ప్రతి ఒక్క యువకుడికి అవమానమని రాహుల్ అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం, కాంగ్రెస్ భావజాలానికి మధ్య నేడు ప్రధాన పోరు జరుగుతోంది. ఒకే దేశం, ఒకే ప్రజలు, ఒకే భాష, ఒకే నాయకుడని బీజేపీ నేతలు, ప్రధానమంత్రి అంటున్నారు. భాష అనేది పైనుంచి విధించేది కాదు, భాష అనేది వ్యక్తి లోపల నుంచి, వ్యక్తి హృదయం లోపల నుంచి బయటకు వచ్చేది. దేశానికి ఒకే నాయకుడు ఉండాలనే ఆలోచన ప్రతి ఒక్క భారతీయ యువకుడికి అవమానం అని రాహుల్ విమర్శించారు. అంతకు ముందు తమిళనాడులోని నీలగిరి పార్లమెంటరీ స్థానం నుంచి పోటీ చేస్తున్న డీఎంకే అభ్యర్థి ఎ.రాజాకు మద్దతుగా రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టో పేదల కోసం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. అనంతరం నీలగిరి నుంచి కేరళ వాయనాడ్కు వెళ్లే ముందు తాలూర్లో కాలేజీ విద్యార్థులతో సంభాషించారు. ఈ సందసర్భంగా బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టోలో పేదలకి లబ్ధి చేకూర్చే అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు. కానీ వీళ్లు 2036లో ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్రం ఎజెండా ఒకటే వన్ నేషన్ వన్ ఎలక్షన్ అని అన్నారు.

పేదల కోసం బీజేపీ అనుసరిస్తున్న విధానాలు ఏమిటో? అని ప్రశ్నించిన రాహుల్ గాంధీ ..కాంగ్రెస్ మేనిఫెస్టోలో యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన విధానాలు ఉన్నాయి. కానీ బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో 2036లో ఒలింపిక్స్ నిర్వహించాలని చెబుతోంది. కాంగ్రెస్, బీజేపీల మధ్య తేడా ఇదే అని వ్యాఖ్యానించారు.



# కేరళకు పారిపోయిన 'రాహుల్!'



**● యూపీ సీటు కాపాడుకోలేక పోయిన కుటుంబం ● రాహుల్‌ను ఉద్దేశించి మోడీ పరోక్షంగా విమర్శలు**

పాల్కాడ్ : 'యూపీ సీటు కాపాడుకోవడం కష్టంగా భావించి!' కాంగ్రెస్కు చెందిన ఓ అగ్రనేత ఉత్తర్రప్రదేశ్లో తన కుటుంబ సీటును కాపాడుకోవడం కష్టంగా భావించి, కేరళలో తన కొత్త స్థావరాన్ని ఏర్పరచుకున్నారని ఎద్దేవా చేశారు ప్రధాని నరేంద్ర మోదీ. రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో గెలవడానికి దేశంలో నిషేధించిన ఓ సంస్థతో కాంగ్రెస్ రహస్యం ఒప్పందం చేసుకుందని మోదీ ఆరోపించారు.

లెఫ్ట్ డెమోక్రాటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్), యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోదీ హెచ్చరించారు. కేరళలో వామపక్షాలను ట్రెరరిస్టులుగా పోల్చి, వారితోనే ఢిల్లీలోనే చెట్టాపట్టాలు వేసుకుని తిరగడం కాంగ్రెస్ పార్టీ వంచనకు నిదర్శనమని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్ నుంచి కేరళ దాకా లెఫ్ట్ ప్రభుత్వాలు ఎక్కడున్నా ఒకేలా వ్యవహరిస్తాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు ఇక్కడికి వచ్చి మిమ్మల్ని ఓట్లడుగుతాడు. కానీ కేరళ పజలకు ఉన్న ఒక్క సమస్యపైనా మాట్లాడడు అని రాహుల్గాంధీని ఉద్దేశించి ప్రధాని చురకంటించారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ హయాంలో కేరళలో పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ రహదారులతో సహా ఎన్డీయే ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అవరోధాలు కల్పిస్తోందన్నారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో 'సంకల్ప్ పాత్ర'ను మోదీ ప్రస్తావిస్తూ, ఇది దేశ అభివృద్ధికి కట్టుబడి, మోదీ గ్యారెంటీలతో రూపొందించిన మేనిఫెస్టో అని అన్నారు. ఆయుష్మాన్ భారత్ స్కీమ్ ద్వారా కేరళలోని 73 లక్షల మంది లబ్దిదారులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఉచిత చికిత్స అందిస్తామని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 'వికాస్', 'విరాసత్' అనేది బీజేపీ విజన్ అని తెలిపారు. సహజ సౌందర్యానికి ప్రతీక పాలక్కాడ్ అని కొనియాడారు. హైవేలు, ఎక్స్ప్రెస్వేస్, హైస్పీడ్ వందే భారత్ రైళ్లతో కేరళను గ్లోబల్ హెరిటేజ్గా మారుస్తామని హామీ ఇచ్చారు.

ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే దేశ ఉత్తర, దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో బుల్లెట్ రైళ్ల కోసం సర్వే ప్రారంభమవుతుందని మోదీ హామీ ఇచ్చారు. కేరళలోని పాలక్కడ్లో జరిగిన ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని, తమ మేనిఫెస్టో అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతుందన్నారు. గత పదేళ్లలో జరిగింది, మీరు చూసింది కేవలం ట్రైలర్ మాత్రమేనని, దేశానికి చేయాల్సింది ఇంకా చాలా ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం భారత్ను బలహీన దేశంగా మార్చితే, బీజేపీ బలమైన దేశంగా మార్చిందని తెలిపారు. గత పదేళ్లలో భారత విశ్వసనీయతను తమ ప్రభుత్వం ఎలా పెంచిందో అందరూ చూశారని వ్యాఖ్యానించారు మోదీ. నేడు దేశంలో కొత్త ఎక్స్ప్రెస్వేలు, కొత్త విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. పశ్చిమ భారత దేశంలోని అహ్మదాబాద్, ముంబయి మధ్య బుల్లెట్ రైలు పనులు జరుగుతున్నాయని బీజేపీ మేనిఫెస్టోలో ప్రకటించాం. రానున్న రోజుల్లో అది పూర్తయిన వెంటనే దేశంలో మొట్టమొదటి బుల్లెట్ ట్రైన్ పరుగులు పెడుతుంది. దాని అనుభవాన్ని చూసి, ఉత్తర, దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో బుల్లెట్ రైళ్ల కోసం సర్వే ప్రారంభిస్తాం. అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# న్యాయ వ్యవస్థను కాపాడుకోవాలి



**● భారత ప్రధాన న్యాయమూర్తికి రిటైర్డ్ న్యాయమూర్తుల లేఖ ● న్యాయ వ్యవస్థను బహిరంగంగా అవమానిస్తున్నారు ● వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం విపరీత చర్యలు**

డిల్లీ: సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులకు చెందిన 21 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు సుప్రీం ప్రధాన న్యాయమూర్తికి ఓ లేఖ రాశారు. న్యాయవ్యవస్థను కాపాడుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయని అభిప్రాయపడ్డారు. కొన్ని వర్గాలు తప్పుడు సమాచారం అందిస్తూ న్యాయ వ్యవస్థను బహిరంగంగా అవమానిస్తున్నారని, అణగదొక్కేం దుకు ప్రయత్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. కొందరు వారి వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం విపరీత చర్యలకు పాల్పడుతున్నారని, దానివల్ల ప్రజలు న్యాయవ్యవస్థపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వారు తమ లేఖలో అధికార భాజపా, ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం, ప్రతిపక్షాలపై అవినీతి కేసులు, బాధిత నాయకులు న్యాయస్థానాలను ఆశ్రయించినా వారికి ఎటువంటి ఉపశమనం దక్కకపోవడం మొదలైన విషయాల గురించి పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ పద్ధతులు చోటుచేసుకునేలా కొన్ని వర్గాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యలు న్యాయవ్యవస్థ పవిత్రతను అగౌరవ పరుస్తాయని తెలిపారు. అనవసర ఒత్తిళ్ల నుంచి న్యాయవ్యవస్థను రక్షించుకోవాల్సిన అవసరం మనపైనే ఉందని రిటైర్డ్ న్యాయమూర్తులు ఆ లేఖలో పేర్కొన్నారు. కొన్ని రాజకీయ సమూహాలు న్యాయవ్యవస్థను దెబ్బతీసేలా నిరాధారమైన సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ, వారు అనుకూల ఫలితాలు పొందేలా వ్యూహాలు రచిస్తున్నారన్నారు. ప్రస్తుతం అరెస్టవుతున్న రాజకీయ నాయకుల విషయంలో ఇది స్పష్టంగా తెలుస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఒకరి అభిప్రాయాలకు అనుగుణంగా న్యాయపరమైన నిర్ణయాలను తీసుకోవడం, అలా చేయనివారిని తీవ్రంగా విమర్శించడం, న్యాయ సమీక్ష చేయడం చట్ట నియమాల సారాంశాన్ని దెబ్బతీస్తుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు నేతృత్వంలోని న్యాయవ్యవస్థ ఇటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా న్యాయవ్యవస్థ పవిత్రత, స్వయంప్రతిపత్తిని కాపాడాలని వారు కోరారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి మూలస్తంభంగా, అస్థిరమైన రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ఉంటుందని రిటైర్డ్ న్యాయమూర్తులు వివరించారు. ముఖ్యంగా రాజకీయ ప్రముఖులు, అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్నవారు న్యాయ వ్యవస్థ స్వతంత్రతకు భంగం వాటిల్లేలా ప్రవర్తిస్తున్నారని న్యాయవాదులు ఆరోపించారు. వారి చర్యల వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు న్యాయ ప్రక్రియలపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ముప్పు వాటిల్లుతోందని లేఖలో పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ పనితీరును కించపరిచేలా 'స్వర్ణ యుగం', 'బెంచ్ ఫిక్సింగ్' లాంటి పదాలను కొందరు వెటకారంగా అర్థం వచ్చేలా ప్రయోగిస్తున్నారని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ అజెండాతో న్యాయస్థానాలను అగౌరవపరిచే ఇలాంటి పదజాలాన్ని ప్రయోగించే వారిని ఉపేక్షించకూడదని వారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ను కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం కోర్టులను ఇబ్బంది పెట్టేందుకు కొంతమంది ఉద్దేశపూర్వకంగా అడ్డదిడ్డమైన ప్రకటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. కోర్టులను ప్రభావితం చేయడం సులభం అంటూ పలువురు చేస్తున్న వ్యాఖ్యలు న్యాయవ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని 600 మంది లాయర్లు తమ లేఖలో పేర్కొన్నారు.

# ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ



**● కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు లేనే లేదు ● ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లో చేర్చేయత్నం ● ప్రజలను పట్టని బీఆర్ఎస్ ను వంద అడుగుల గోతిలో పాతిపెట్టారు ● అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి పథకాలు అమలు ● జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసేదే లేదన్నారు. త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి.. లబ్ధిదారులకు అన్ని పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ లకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లో చేర్చేందుకు పోరాడుతామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక హామీలను ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు 15 ఎంపీ స్థానాలు గెలిపిస్తే ముదిరాజ్ వ్యక్తికి మంత్రిగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందారులకు మాత్రమే టికెట్ ఇవ్వదని.. అన్ని వర్గాల వారికి టికెట్ ఇచ్చి గెలిపించిందని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ లు 10 శాతం మంది ఉంటే.. కేసీఆర్ కేవలం ఒక్కరికి మాత్రమే సీటు ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం కేసీఆర్ పట్టించుకోలేదు కనుకనే.. వంద అడుగుల గోతిలో బీఆర్ఎస్ ను పాతిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణ పేట జిల్లాలో కాంగ్రెస్ నిర్వహించన జనజాతర సభలో ముఖ్యమంత్రి ప్రజలకు ఈ హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తోందని సీఎం తెలిపారు. పక్కనుంచే కృష్ణా నది పారుతున్నా సరే బీఆర్ఎస్ పట్టించుకోకపోవడంతో.. చుక్క నీరు లేకుండా పోయిందన్నారు. అందుకే రూ.4వేల కోట్లతో మక్తల్, నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి లక్షా 30 వేల ఎకరాలకు నీళ్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. నారాయణపేట్, కొడంగల్, పగిరి, వికారాబాద్ ప్రజలు రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్నారని దాన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని సీఎం మాటిచ్చారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ను కేటాయించిందని.. కానీ బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేసి దాన్ని ఆపించిందని అన్నారు. అయితే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వికారాబాద్-కృష్ణా రైల్వే జోన్ తీసుకువస్తామన్నారు.

# భ్రమ పడవొద్దు, వాళ్లకి ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వొద్దు

హైదరాబాద్ : లోక్సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్. ఈ విషయంలో ఏమాత్రం భ్రమ పడవద్దని నేతలకు సూచన చేశారు. తీరు మార్చుకోని మరికొందరి నేతలను సున్నితంగా హెచ్చ రించారు. ఆదివారం రాత్ర హైదరాబాద్లోని శంషాబాద్ నోవాటెల్ హోటల్లో ఆయన సమీక్ష నిర్వహిం చారు. దీనికి దీపాదాస్ మున్షీ, సీఎం రేవంతడ్డి, మంత్రులు, సీనియర్ నేతలు, అలాగే నియోజకవర్గాల ఇన్చార్జులు కూడా హాజరయ్యారు. దిక్కుతోచని బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ వైపు చూస్తున్నారని, వాళ్ల రాకను ఏమాత్రం ఆపొద్దన్నారు కేసీ వేణుగోపాల్. తెలంగాణలో కొద్దిరోజులుగా బీజేపీ వీక్గా ఉందని, ఆ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఛాన్స్ ఇవ్వొద్ద న్నారు. ఈసారి అత్యధిక స్థానాలను గెలుచుకోవడమే పార్టీకి కీలకమన్నారు. 15 సీట్లు కచ్చితంగా గెలవాలని చెప్పిన కేసీ వేణుగోపాల్.. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారంపై నేతలకు దిశానిర్దేశం చేశారాయన. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించినందువల్ల, ఇప్పుడు గెలుస్తామనే భ్రమలో నేతలు ఉండ వద్దన్నారు కేసీ వేణుగోపాల్. బీఆర్ఎస్ పూర్తిగా బలహీన పడిందని, ఆ పార్టీపై ఎక్కువ దృష్టి పెట్టవద్ద న్నారు. పోరాటం అంతా బీజేపీతోనే అని చెప్పుకొచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్కు చెందిన కొందరు నేతలు పార్టీలోకి వస్తే క్షేత్రస్థాయిలో కొందరు నేతలు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ బలహీన పడిన ప్రాంతాల్లో బీజేపీ వుంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తోందని కేసీ వేణుగోపాల్ అన్నట్లు సమాచారం. జిల్లాల నుంచి వచ్చే నేతలను చేర్చుకోవడంపై మంత్రులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ వీడినవారిని మళ్లీ తిరిగి చేర్చుకోవాలని సలహా ఇచ్చారు. ప్రచారంలో కొందరు అభ్యర్థులు వెనుకబడ్డారని, ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు సలహాలు ఇచ్చారు కేసీ వేణుగోపాల్. సోమవారం నుంచి అభ్యర్థులు, ముఖ్యనేతలు నియోజకవర్గాల్లోనే ఉండాలన్నారు. పార్టీ ప్రకటించిన గ్యారంటీను ప్రజల్లోకి



తీసుకెళ్లాలన్నారు. అంతకుముందు నియోజకవర్గాల అభ్యర్థులు, ఇన్చార్జుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు

# కవితకు 9 రోజుల జ్యుడిషియల్ కస్టడీ



**● రౌజ్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచిన అధికారులు ● విచారణకు కవిత సహకరించలేదంటూ సీబిఐ వాదన ● 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ కోరిన సీబీఐ ● నాకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలంటూ కవిత పిటిషన్ ● నాది సీబీఐ కస్టడీ కాదు - బీజేపీ కస్టడీ అంటూ వ్యాఖ్యలు**

దిల్లీ: మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితను సీబీఐ అధికారులు రౌజ్ అవెన్యూలోని సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆమెకు ఈ నెల 23 వరకు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీంతో అధికారులు మరోసారి కవితను తిహాడ్ జైలుకు తరలించనున్నారు. 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించాలని సీబీఐ కోరగా.. కోర్టు 9 రోజులకు అనుమతించింది. డిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయి ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా రౌస్ అవెన్యూ కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన కవిత, ఏడేళ్ల కంటే శిక్ష తక్కువ పడే కేసుల్లో అరెస్టు చేయొద్దని నిబంధనలున్నాయని కోర్టుకు తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు కూడా మార్గదర్శకాలకు విరుద్ధంగా అరెస్టు చేశారని పిటిషన్లో పేర్కొన్నారు. వెంటనే బెయిలు మంజూరు చేయాలని కవిత న్యాయవాది రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేశారు.

డిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఇటీవల కస్టడీకి తీసుకున్న సీబీఐ, గడువు ముగియడంతో నేడు తిరిగి రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చింది. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన ఆధారాలను కవిత ధ్వంసం చేయడం, చెరిపేసే అవకాశం ఉందని ఆరోపించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించాలంటూ 11 పేజీలతో న్యాయస్థానంలో అప్లికేషన్ దాఖలు చేసింది. ఈ రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించింది.

కవిత కస్టడీలో విచారణకు సహకరించలేదని సీబీఐ కోర్టుకు తెలిపింది. శరత్చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్లపై ఆమెను ప్రశ్నించామని పేర్కొంది. లేని భూమి ఉన్నట్టుగా చూపిన అమ్మకంపై కవిత నుంచి ఎలాంటి సమాధానం లేదని వివరించింది. ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పారని వెల్లడించింది. మాగుంట శ్రీనివాసులు, బుచ్చిబాబుతో జరిగిన సమావేశాలు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్తో మీటింగ్లపై ప్రశ్నించినా సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించేలా వ్యవహరించారని ఆరోపించింది.

**సాక్షులను ప్రభావితం చేసే వ్యక్తి :** ఈ క్రమంలోనే కవిత దర్యాప్తు, సాక్షులను ప్రభావితం చేయగలిగిన వ్యక్తి అని, కేసుకు సంబంధించిన ఆధారాలు ధ్వంసం చేయడం, చెరిపేసే అవకాశం ఉందని సీబీఐ ఆరోపించింది. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలు, పత్రాలు పరిశీలించాల్సి ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించాలని రౌస్ అవెన్యూ కోర్టును కోరింది. వాదనలు విన్న న్యాయస్థానం, కవిత 9 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

**సీబీఐ కస్టడీ కాదు – బీజేపీ కస్టడీ :** కోర్టు ఆదేశాలతో సీబీఐ అధికారులు, కవితను తిరిగి తిహాడ్ జైలుకు తరలించారు. అంతకు ముందు కోర్టుకు తీసుకెళ్లే సమయంలో కవిత మీడియాతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. ఇది సీబీఐ కస్టడీ కాదని, బీజేపీ కస్టడీ అని విమర్శించారు. బయట కమలం పార్టీ వాళ్లు మాట్లాడేదే, లోపల అధికారులు అడుగుతున్నారని మండిపడ్డారు. రెండేళ్ల నుంచి అడిగిందే అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.

# 75 ఏళ్ల రికార్డ్ బ్రేక్

**● నెల రోజుల్లో రూ.4,650 కోట్లు జప్తు ● ఎన్నికల్లో ఎటుచూసినా డబ్బు, మద్యం ● భారీగా ఓటర్లకు పంచే తాయిలాలు ● స్వాధీనం చేసుకుంటున్న దర్యాప్తు సంస్థలు**




న్యూఢిల్లీ... సార్వత్రిక ఎన్నికల వేళ దేశంలో నగదు, మద్యం ఏరులైపారుతోంది. ఎన్నికల సంఘం ఎక్కడికక్కడ పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి భారీగా నగదు జప్తు చేస్తోంది. మార్చి 1వ తేదీ నుంచి రోజుకు రూ.100 కోట్ల విలువైన నగదు, ఇతర వస్తువులను జప్తు చేస్తున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. 75 ఏళ్ల సార్వత్రిక ఎన్నికల చరిత్రలో జప్తులు ఈసారే రికార్డుస్థాయిలో నగదు జప్తు జరిగిందని ఈసీ పేర్కొంది. దేశవ్యాప్తంగా పోలింగ్ మొదలుకాకుండానే ఇప్పటివరకు రూ. 4,650 కోట్లను జప్తు చేసినట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో జప్తు చేసిన దానికంటే ఇది ఎక్కువ కావడం గమనార్హం. ఏడు విడతల్లో పోలింగ్ ముగిసే సమయానికి ఈ జప్తులు ఏ స్థాయికు చేరుతాయో అంచనాలకు అందని విధంగా ఉన్నాయని ఈసీ తెలిపింది. 75 ఏళ్ల లోక్సభ ఎన్నికల చరిత్రలో ఈ స్థాయిలో జప్తులను ఎన్నికల సంఘం గతంలో ఎప్పుడూ చేయలేదు. ఎన్నికల్లో ధన ప్రవాహం ఏ స్థాయికి చేరుకుందో చెప్పడానికి ఇదే నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**వందల సంఖ్యలో కేసులు నమోదు**

పోలింగ్ తేదీలు సమీపించే కొద్దీ ఈ నగదు ప్రవాహం మరింత ఎక్కువ కానుంది. దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్ 19 నుంచి జూన్ 1వ తేదీ వరకు ఏడు విడతల్లో జరగనున్నాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, పోలీసులు ఎన్నికల్లో నగదు ప్రవాహంపై దృష్టిపెట్టారు. ఏ స్థాయి నేతలైనా అధికారులు వారి కాన్వాయ్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఓటర్లకు పంచేందుకు సిద్ధంగా ఉంచిన కానుకలను దేశవ్యాప్తంగా దర్యాప్తు సంస్థలు పలు చోట్ల స్వాధీనం చేసుకున్నాయి. ఈ జప్తులకు సంబంధించి ఇప్పటికే వందల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి.

**ముర్షిదాబాద్ డీఐజీ తొలగింపు**

మరోవైపు బంగాల్లోని ముర్షిదాబాద్ డీఐజీని తొలగించాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించింది. హింసాత్మక ఘటనలు జరిగినప్పుడు తక్షణమే నిరోధించడానికి చర్యలు తీసుకోలేదని, పర్యవేక్షణ లోపం కారణంగా ఈ ఆదేశాలు జారీ చేసింది. రెండు హింస్మాతక ఘటనలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు ఉపయోగించనుట్లు తెలసిందని ఈసీ పేర్కొంది.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట..

**● మరికొన్ని రోజులు జైల్లోనే ● అరెస్టును సవాల్ చేస్తూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పిటిషన్ ● విచారణ 29కి వాయిదా వేసిన సుప్రీంకోర్టు ● ఏప్రిల్ 24లోగా తమ స్పందన తెలియజేయాలని ఈడీకి నోటీసులు**



డిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు లో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. అరెస్టును సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్పై తక్షణ విచారణ చేపట్టేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై ఈడీకి నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం.. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. మరోవైపు, ఆయన జ్యుడిషియల్ కస్టడీని పొడిగించారు. దీంతో మరికొన్ని రోజులు ఆయన జైల్లోనే ఉండనున్నారు. మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ను ఈడీ అరెస్టు చేయడాన్ని ఇటీవల దిల్లీ హైకోర్టు సమర్థించింది. దీన్ని సవాల్ చేస్తూ దిల్లీ సీఎం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ను స్వీకరించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం.. ఈడీకి నోటీసులు జారీ చేసింది. దీనిపై ఏప్రిల్ 24లోగా తమ స్పందన తెలియజేయాలని దర్యాప్తు సంస్థను ఆదేశించింది. దీనిపై ఏప్రిల్ 29 తర్వాత విచారణ నిర్వహిస్తామని వెల్లడించింది.

2021-22 నాటి దిల్లీ మద్యం విధానంలో జరిగిన అవకతవకలకు సంబంధించిన కేసులో మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయనకు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు. ఆ కస్టడీ నేటితో ముగియనుండటంతో సీఎంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ఎదుట హాజరుపర్చారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కీలక దశలో ఉన్నందున సీఎంను మరికొన్ని రోజుల పాటు కస్టడీలోనే ఉంచాలని ఈడీ కోర్టును కోరింది. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం.. ఏప్రిల్ 23 వరకు కస్టడీని పొడిగించింది.

# రైతులను కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచింది

**● నకిలీ విత్తనాలు, విత్తనాలు ఇవ్వకపోయినా బిజెపికి తెలపండి ● రుణాలపై బ్యాంకర్లు ఒత్తిడి చేసినా బిజెపికి ఫిర్యాదు చేయండి ● కరెంటు కోతలతో రైతులకు ఇబ్బంది ● రైతులకు అండగా బిజెపి ఉంటుంది ● ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు విస్మరించారు ● బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి విమర్శించారు. రైతు సమస్యలపై జి కిషన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఒకరోజు దీక్షకు పూనుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పడుతున్న ఇబ్బందులు, కష్టాలను తెలంగాణ సమాజం, మేధావుల దృష్టికి తీసుకెళ్లడానికి దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అబద్దపు హామీలిచ్చి మమ్మల్ని కాంగ్రెస్ మోసం చేసారని ప్రజలు గమనిస్తున్నరు.

ఈ మోసానికి ప్రతీకారం తీర్చుకునే రోజు దగ్గర్లోనే ఉంది.. అబద్దపు హామీలంటే ఆరు గ్యారెంటీలు, 66 పథకాలు, 420 హామీలు ఏమయ్యా అని ప్రశ్నించారు.

ఏ ఒక్క హామీ కూడా అమలు చేసే పరిస్థితి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా రైతులను మోసం చేసిందన్నారు.

కాంగ్రెస్ అగ్ర నాయకత్వం తెలంగాణ రాష్ట్రం మీద దాడి చేసి డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మోసం చేశారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ప్రజల్ని మోసం చేశారనీ, తుక్కుగూడ, వరంగల్ డిక్లరేషన్లు ఏమైనయనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టిన రైతులకు విత్తనాలు సరఫరా చేయకపోయినా నకిలీ విత్తనాలు సరఫరా చేసిన భారతీయ జనతా పార్టీకి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. రుణమాఫీ పేరుతో బ్యాంకర్లు ఇబ్బంది పెడితే బిజెపికి తెలియజేయాలని కోరారు. రైతులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుందని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారనీ,రెండు లక్షల రుణమాఫీ, పదిహేను వేల రైతు భరోసా, ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గమైన స్థితిలో ఉంది. రైతులకు ధాన్యం బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో లేదు.

తెలంగాణ ప్రజల పక్షాన రాబోయే కాలంలో పోరాటాలు చేస్తున్నం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమం తప్పదనీ హెచ్చరించారు.



## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ మహా పాదయాత్ర

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవానికి భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు 9వ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సగర సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంగళ హారతులతో మహిళలు బ్రహ్మరథం పట్టారు.

జిల్లా అధ్యక్షులు కొడిపాక మల్లేశం సగర ఆధ్వర్యంలో వందలాది మంది సగరులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికి కొత్తగూడెం పట్టణంలో పాదయాత్రను కొనసాగించారు. జైశ్రీరామ్.. జై భగీరథ.. జై సగర.. సగరుల ఐక్యత వర్థిల్లాలి.. అనే నినాదాలతో మార్మోగించారు. ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరాముని వారసులుగా తాము భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను ప్రతి ఏటా సమర్పించే ఆనవాయితీని ఈ సంవత్సరం ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రారంభ సంవత్సరం కావడంతో భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రను కొనసాగిస్తున్నామని తెలిపారు.

భవిష్యత్తులో ఇక ప్రతి ఏటా సగరులం భద్రాచలం కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను, వడిబియ్యం అందజేయగున్నామని తెలిపారు. 17వ తేదీన జరగనున్న కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో సగరులు సీతారామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాలలో భాగస్వాములు కావాలని పిలువునిచ్చారు.

బుధవారం భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా సగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి సగర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ సగర, సగర సంఘం సీనియర్ నాయకులు కృష్ణ సగర, గుంటి మల్లేష్ సగర, రమణయ్య సగర, కనుగుల లక్ష్మీనారాయణ సగర, స్వరూప సగర, రాధిక సగర తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో పెద్ద మెజారిటీతో గెలుస్తున్నం

● వరంగల్‌లో వంద శాతం విజయం మనదే
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇటు కాంగ్రెస్ కు.. అటు బీజెపికి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ తోపాటు పెద పల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన విడివిడిగా సమావేశం నిర్వహించారు. వరంగల్ లో చివరి క్షణంలో కడియం కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని తెలిపారు. కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని వెల్లడించారు. వరంగల్ నుంచి బీఆర్ఎస్ బరిలోకి దించిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అభ్యర్థిత్వంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థి ఎంపిక జరిగిందని గుర్తు చేశారు. 2001 నుంచి కేసీఆర్ గారితో కలిసి నడిచిన సుధీర్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీకైన వరంగల్ ప్రజలు బీఆర్ఎస్ ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇక పెద్దపల్లిలో కూడా గులాబీ గెలుపు ఖాయం అయిపోయిందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానం తో పాటు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మచ్చలేని నాయకుడిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ లాంటి ఉద్యమ గొంతుకను ఎన్నుకుంటేనే పార్లమెంట్లో తెలంగాణ వాణిని బలంగా వినిపించగలుగుతారని పేర్కొన్నారు. అన్నదాతల నుంచి మొదలుకొని ఆటో డ్రైవర్ల దాకా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. నాయకుల వలసల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని, తెలంగాణ సమాజం బీఆర్ఎస్ తోనే ఉందన్నారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బిజెపికి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అసలైన సమస్యలు చర్చకు



రాకుండా ప్రజల దృష్టిని మరల్చే ఇలాంటి కుట్రలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని సూచించారు. ప్రతి కార్యకర్త తానే అభ్యర్థిగా భావించి బీఆర్ఎస్ గెలుపు కోసం కదం తొక్కాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం సమిష్టిగా పనిచేస్తామని, నాయకత్వం అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తామని నేతలంతా వాగ్దానం చేశారు.

## బీజేపి తెలంగాణకు
# తీవ్ర అన్యాయం చేసింది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బీజేపీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి,ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు.రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, బయ్యారం ఉక్కు కర్మాగారం, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్న ప్రజల డిమాండ్లను పక్కనబెట్టిందని ఆవేదన చెందారు. ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావులతో కలిసి బీఆర్ఎస్ చంద్రుగొండ, అన్నపురెడ్డి పల్లి మండలాల ముఖ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అశ్వరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పాలకులు విఫలమయ్యారని దుయ్యబట్టారు.మహానేత కేసీఆర్ ఎటువంటి తారతమ్యాలు చూపకుండా రైతుబంధు కింద ఎకరాకు ఏటా 10వేల రూపాయలు అందజేశారని వివరించారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ 10వేలను 15వేలకు,పింఛన్లను 2వేల నుంచి 4వేల రూపాయలకు పెంచుతామని వాగ్దానం చేసి మాట తప్పారన్నారు.తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ లకు బుద్ధి చెప్పేందుకు



బంగారం వంటి అవకాశం వచ్చిందన్నారు.లోకసభ ఎన్నికల్లో నామ నాగేశ్వరరావుతో పాటు బీఆర్ఎస్ అత్యధిక సీట్లు గెలుచుకోవడం ఖాయమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు. తెలంగాణ ప్రజల న్యాయమైన హక్కుల సాధనకు కొట్లాడినది, కొట్లాడేది నామ,బీఆర్ఎస్ ఎంపీలేనని రవిచంద్ర స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జై తెలంగాణ జైజై తెలంగాణ,వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి,జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ నాయకత్వం జిందాబాద్,కారు గుర్తుకే మన ఓటు,కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపిద్దాంఅనే నినాదాలు హోరెత్తాయి.రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ ప్రమాణం చేసిన వద్దిరాజు రవిచంద్రకు పార్టీ ప్రముఖులు,కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుకు సిద్ధం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలోని రిటైర్డ్ ప్రొఫెసర్ విద్యాసాగర్ నివాసంలో అల్పాహారం చేసిన జీవన్ రెడ్డి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విరుచుకుపడ్డారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని చెప్పిన అర్వింద్ ఐదు సంవత్సరాలు గడిచినా బోర్డ్ తేలేదని విమర్శించారు. రుణమాఫీ, పసుపు బోర్డ్, చెక్కర కర్మాగారం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్‌ను అభివృద్ధి చేయలేదని వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీ, మెడికల్ కళాశాలను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని తెలిపారు. బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ చైర్మన్‌గా ఉండి మహిళలకు ఉచిత ప్రయాణం ఎందుకు ఆలోచన చేయలేదని ప్రశ్నించారు. ఎంపీగా గెలిచిన వెంటనే మహిళా డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బీడీ మహిళ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా ఫించన్లు అందిస్తామన్నారు. సారగపూర్ సహకార సంఘం చెక్కర పరిశ్రమ ప్రారంభిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## దుబాయ్‌లో తెలంగాణ ప్రవాసుల సమ్మేళం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తొలిసారి దుబాయ్ లో తెలంగాణ ప్రవాసుల మరియు గల్ఫ్ కార్మికుల సమ్మేళంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసిందని వారి సమస్యలు పరిష్కరించేవిధంగా త్వరలో కార్యరూపకల్పన చేస్తామని తెలిపారు. అనంతరం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్ఫ్ లో నివసిస్తున్న ప్రవాసులతో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపుకోసం వారి సలహాలు తీసుకున్నారు.గల్ఫ్ లో నివసిస్తున్న వారు సమయం తీసుకోని జీవన్ రెడ్డి గెలుపుకోసం నిజామాబాద్ ఓటర్లకు అవగాహన కల్పించి తమవంతు కృషి చేయాలనీ కోరారు.


# దేశంలో మూడోసారి మోడీ ప్రధాని

● మల్కాజ్ గిరిలో నా గెలుపు తథ్యం ● మల్కాజ్ గిరి ఎంపీ నియోజకవర్గం మినీ ఇండియా
● అన్ని వర్గాల ప్రజలు బిజెపికే మద్దతు ● పలు పార్టీల నుండి బిజెపిలో చేరిన నేతలు
● పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించిన మల్కాజ్ గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోసారి కావడం ఖాయమని మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో తన గెలువు తథ్యమని మల్కాజ్ గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. సోమ వారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతినగర్, కుత్బుల్లాపూర్లో ఈటల రాజేందర్ అధ్వర్యంలో చేరికలు జరిగాయి. పలువురికి పార్టీ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో గెలిచిన కార్పొరేటర్లు, సర్పంచ్లు, కౌన్సిలర్లు వంటి వారు సాధారణంగా అధికార పార్టీలో చేరడానికి మొగ్గు చూపుతారు. కానీ వారు నేడు ప్రభుత్వ ప్రలోభాలకు లొంగకుండా, బీజేపీ పార్టీలోని నిజాయితీని గుర్తించి ఈ పార్టీలో చేరడం చాలా సంతోషమన్నారు. మల్కాజి గిరి పార్లమెంట్ పరిధి అనేది అనేక సంస్కృతుల కలయిక, ఎందుకంటే ఇక్కడ దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారున్నారు. దీనిని మినీ ఇండియా అనవచ్చు. నాకు ఇక్కడ పోటీ చేయడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే ఇక్కడ ప్రజలు డబ్బుకు లొంగరు. ఇక్కడ అభివృద్ధిని చూసి ఓటు వేస్తారు. ఇక్కడ నాయకులు అవ్వాలంటే మంచి సర్వీస్ ఇవ్వాలి, అప్పుడే ప్రజలు వారిని గెలిపించుకుంటారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత గత ప్రభుత్వ కాలంలో ప్రజలను డబ్బుతో ప్రలోభ పెట్టారు. కానీ ఇప్పుడు ప్రజలు వాటికి లొంగట్లేదు. నిజమైన అభివృద్ధిని చూసి ఓటు వేస్తారు. నేడు కనీసం 2 వేల ఓట్లున్న కౌన్సిలర్లు గెలవాలంటే కూడా 50 లక్షల పైన ఖర్చు పెట్టాల్సి వస్తోందంటే అలాంటి నాయకులు గెలిచిన తర్వాత ప్రజలకు ఏం న్యాయం చేస్తారు. ఇక ఎంపీగా గెలవాలంటే రూ. 100 కోట్లు ఖర్చు పెట్టాలని అపోహ ఉంది. కానీ మేం డబ్బుతో గెలవాలనుకోవడం లేదు. నేను ప్రజలకు కాల్లో ముల్లు దిగితే పన్నుతో పీకి సేవ చేస్తానని మాటిస్తున్నాను. నాకు తెలిసిన ఫిలాసఫీ అంటే రాజకీయ పార్టీకి, రాజకీయ నాయకుడికి ప్రజల ఆశీర్వాదం కావాలి. వారు ప్రజలు మెచ్చే పద్దతిలో, వారికి సేవ చేయడం. అదే రాజకీయ పార్టీ కర్తవ్యం అని అన్నారు..అధికారాన్ని ప్రజల కోసం కాకుండా కుటుంబం కోసం వాడుకునే వారికి కేసీఆర్కు పట్టిన గతే పడుతుంది. ఆయన పెద్ద నాయకుడినని భావించారు. కానీ అధికారం లేనినాడు అందరూ ఆ పార్టీని విడిచి వెళ్లిపోతున్నారన్నారు. ప్రతీ విషయంలో నెంబర్ వన్ తెలంగాణ అంటూ చెప్పుకునేవారు కేసీఆర్. కానీ అప్పుల్లో కూడా నెంబర్ వన్గా చేశారు. కేసీఆర్ ప్రతిపక్షం లేకుండా చేయాలనుకున్నాడు. మున్సిపల్ వర్కర్లు, శానిటేషన్ వర్కర్లు ఆరోగ్యం పాడైతే వారి జీతాలు ఏమాత్రం సరిపోవు. వారు జీతాలు పెంచమంటూ ఆందోళన



చేయడంతో 1700 మంది కార్మికులను కెసిఆర్ ఒక్కసారిగా తొలగించారు దీనితో నేను అప్పట్లో కేసీఆర్ వద్దకు పోయి, వారిని అన్యాయం చేయొద్దని వేడుకున్నా. నా రాజ్యంలో ధర్నాలు ఉండకూడదని, చైతన్యానికి ఆస్కారం లేదంటూ తిరస్కరించాడు. నేను అప్పట్లో ఆర్థిక మంత్రిగా ఉన్నా కూడా వారి సమ్మెకు మద్దతుగా నిలిచాను. అలాగే ఆర్టీసీ సమ్మె కాలంలో కూడా నా ఆర్టీసీలో సామాన్యప్రజలు ప్రయాణాలు చేస్తారని, సిబ్బంది ఎంతో కష్టపడి పని చేస్తున్నారని నచ్చచెప్పాను. 39 మంది కార్మికులు చనిపోయారు. అలాంటి ఆర్టీసీని బ్రహ్మదేవుడు కూడా కాపాడలేడని ప్రగల్భాలు పలికాడు. కానీ ఆ కేసీఆర్ మళ్లీ ఆర్టీసీ వారిని ప్రభుత్వోద్యోగులుగా మార్చారు. దీనికి కారణం అధికారం పడిపోతుందనే భయమేననీ, కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి రైతు డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్ అంటూ రకరకాల హామీలు ఇచ్చాడు. ఇవన్నీ కేవలం 6 గ్యారెంటీలు కాదు, 66 గ్యారెంటీలు ఉన్నాయి. కేసీఆర్ లక్ష రుణమాఫీ చేస్తానని ప్రజలకు మాటిచ్చి, చేయలేకపోయాడు. చివరికి హైదరాబాద్లో స్థలాలు అమ్ముకుని కేవలం వడ్డీకి మాత్రమే సరిపోయాయి. రేవంత్ రెడ్డి 2 లక్షలు రుణమాఫీ చేస్తానంటూ హామీలు ఇచ్చాడు. ఇది ఏమాత్రం అమలు చేయలేని హామీ. ఈ నాలుగు నెలల్లో ఎవ్వరికైనా కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం వచ్చిందా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి కన్వీనర్ డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు మాధవరం కాంతారావు, కో కన్వీనర్ ఎంజాల పద్మయ్య, మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్, బిజెపి నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు పీటముడి

● మిగిలిన లోక్‌సభ సీట్లపై తెలంగాణ కాంగ్రెస్‌లో పేచీ
● నేతల కీచులాటలతో హైకమాండ్ ఉక్కిరిబిక్కిరి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::లోక్సభ ఎన్నికలకు గడువు సమీపిస్తోన్న కొద్దీ తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. వలసలు, చేరికలు జోరుగా సాగుతున్నాయి. ప్రత్యేకించి– ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి వలసల బెడదను ఎదుర్కొంటోంది.తెలంగాణలో గల 17 లోక్సభ నియోజకవర్గాలకు మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం. ఒకే విడతలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడుతాయి. 17 లోక్సభ స్థానాల్లో అత్యధికం బీఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. తొమ్మిది స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏఐఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకున్న విషయం తెలిసిందే.ఈ ఎన్నికల్లో తన సీట్ల సంఖ్యను భారీగా పెంచుకోవడానికి కాంగ్రెస్ కసరత్తు సాగిస్తోంది. ఇప్పటికే 14 లోక్సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది కూడా. 8వ జాబితాలో నలుగురి పేర్లను ప్రకటించింది. నిజామాబాద్– టీ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్– ఆత్రం సుగుణ, మెదక్– నీలం మధు, భువనగిరి– చామల కిరణ్ కుమార్, వరంగల్– కడియం కావ్య అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది కాంగ్రెస్ అధిష్ఠానం. ఇక మిగిలింది హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్. ఈ మూడు స్థానాలు కూడా కాంగ్రెస్కు కొరుకుడు పడట్లేదు. ప్రత్యేకించి– ఖమ్మం, కరీంనగర్లను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది కాంగ్రెస్. కీలకంగా మారిన ఈ మూడు చోట్ల అభ్యర్థులను ఎంపిక చేయడంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని భావిస్తోంది. ఈ మూడు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయడానికి ఇప్పటికే కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమైంది గానీ జాబితాపై ఏకాభిప్రాయం కుదరలేదు. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షి హాజరైన ఈ భేటీలో ఎలాంటి నిర్ణయాలను కూడా తీసుకోలేకపోయారు. ఈ మూడు సీట్లపై కాంగ్రెస్ మరోసారి కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా కేసీ వేణుగోపాల్.. హైదరాబాద్కు వచ్చారు. నేడు గాంధీభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహా పార్టీకి చెందిన ఖమ్మం, కరీంనగర్ జిల్లా నాయకులతో సమావేశం కానున్నారు. ఈ మూడు స్థానాలపైనా నేడు ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఖమ్మం టికెట్ను మండవ వెంకటేశ్వరరావుకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది.

# ముందుగా కుల గణన చేపట్టాలి

● బీసీలకు పంచాయతీరాజ్, ఎంపీటీసీ, జడ్పిటిసి రిజర్వేషన్లు 50% పెంచాలి ● ఆ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి ● సీఎం రేవంత్‌కు బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముందుగా జన గణనలో కుల గణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల కోటాలో 50శాతం రిజర్వేషన్లు పెంచిన తరువాతే పంచాయతీరాజ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరువుతామని ప్రభుత్వ వర్గాల ద్వారా లీకేజీ వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో స్థానిక సంస్థల రిజర్వేషన్ను 22 శాతం నుంచి 42 శాతం కు పెంచుతామని ప్రకటించింది. అలాగే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కులగణన జరిపి జనాభా ప్రకారం



స్థానిక సంస్థల రిజర్వేషన్లు 50 శాతంకు పెంచుతామని ప్రకటించారు. ఇంకా కులగణన జరపలేదు. ఇంకా సమయం పడుతుంది. పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే కులగణన జరిపి లెక్కల తీసి బీసీ రిజర్వేషన్లు 50 శాతంకు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కృష్ణయ్య ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కోరారు. గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పి ముఖ్యమంత్రి రామ రావు స్పందించిక్ బి.సి.లకు , మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెంచారు. బి.సి రిజర్వేషన్లు 40శాతంకు పెంచాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెంచాలని బి.సి సంక్షేమ సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టారు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది.

అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి తేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చారు. అందులో భాగమే పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారు. అందుకోసం అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 50 శాతం కు పెంచిన తర్వాత ఎన్నికలు జరపాలని కృష్ణయ్య లేఖలో కోరారు.

# రైతులకు గిట్టుబాట ధర అందిస్తాం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఈ అంశంపై చర్చించారు. పంట రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని బ్యాంకులకు, పరపతి సంఘాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వానాకాలానికి సంబంధించి ఎరువులు, విత్తనాలను ముందుగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర అందించేలా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. పండ్ల పక్వం కోసం కార్బైడ్ ఉపయోగించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, శనగ, జొన్నల కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## బీఆర్ఎస్ ప్రజల కోసం పనిచేస్తుంది



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం నాడు జిల్లాలోని కోస్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా నేతలకు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు.10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉందని.. ప్రజలకు ఏం చేసిందని ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి రూ. 500 బోనస్ ఏమైందన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఎక్కడని నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అయిన పథకాలు వస్తున్నాయి అనుకున్నా కానీ ఇక్కడ కూడా రావట్లేదని అన్నారు. అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలువునిచ్చారు. కొడంగల్‌లో ఫార్మా సిటీ కోసం హకీమ్‌పేట, పోలేపల్లి, రైతులకు చెందిన భూములను బలవంతంగా గుంజుకుంటున్నారని రైతులు తనకు లేఖ ఇచ్చారని తెలిపారు. రైతులు ఎవ్వరు కూడా బాధపడవద్దని... ఆ బాధిత రైతుల పక్షాన అవసరం అయితే అసెంబ్లీలో కొట్లాడుతానని ధైర్యం కల్పించారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

## కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ నేతలను రైతులు సమస్యలపై అడుగడుగునా ప్రశ్నించాలని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేయమని అడిగితే ఏం చేశారని ప్రశ్నించాలని అన్నారు. ఎరువులు, విత్తనాలు అందకపోయినా రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. కాంగ్రెస్ చేసిన మోసాలకు ఆత్మహత్యలు చేసుకోవద్దని ధైర్యం చెప్పారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం.. రాష్ట్రంలో తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏ కష్టం వచ్చిన తమకు చెప్పాలన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీసి అడగండి కానీ.. ఆత్మహత్యలకు పాల్పడవద్దని అన్నారు.

## బీజేపీని నమ్మితే దళిత జాతికే ముప్పు

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :బీజేపీ ని నమ్మితే దళిత జాతికే ముప్పు పొంచి ఉందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ మరియు కాంగ్రెస్ నేత డాక్టర్ పిడమర్తి రవి అన్నారు.టిక్కెట్లు కోసం మేమే పోరాటం చేశాం అని స్పష్టం చేశారు. సోమవారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిక్కెట్లు కేటాయింపులు లకు, నిన్న సీఎం చెప్పిన అంశాలలకు మేము కన్విన్స్ అయ్యము అని తెలియజేశారు.బీజేపీ పుట్టిందే రాజ్యాంగం రద్దు చేయడం కోసం అని, పది శాతం ప్రజానీకం కోసం బీజేపీ పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ 90శాతం ఉన్న వర్గాల ప్రజల కోసం పని చేస్తుందని,తెలంగాణ లో కాంగ్రెస్ గెలువు, మాదిగల గెలువు అని యాత్రల చేపడతాం అన్నారు.ఎన్నికలల్లో ప్రచారం చేస్తాం అని పేర్కొన్నారు. పోరాటం చేశాం,సీట్ల కోసం రాలేదు,బీజేపీ గెలుస్తే అనేక ఇబ్బందులు వస్తాయి అని డాక్టర్ పిడమర్తి రవి స్పష్టం చేశారు. అందుకు బీజేపీ నీ ఓడించాలి అన్నారు.గతం లో కన్న బీజేపీ కి తక్కువ సీట్లు వస్తాయి అని ఆయన తెలియజేశారు. మాదిగలకు నామినేటెడ్ పదవులు కాంగ్రెస్ కల్పించింది అని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఎక్కడ అంబేద్కర్ జయంతి నిర్వహించలేదు కదా అని డాక్టర్ పిడమర్తి రవి సూటిగా ప్రశ్నించారు.

## మా టైటిల్ కాపీ కొట్టారు

**ఫిలిం ప్రొడ్యూసర్ కర్మికొండ నరేంద్ర**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కుబేర సినిమా టైటిల్‌ను కాపీకొట్టి సినిమా తీయడం అన్యాయమని ఫిలిం ప్రొడ్యూసర్ కర్మికొండ నరేంద్ర ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుబేర సినిమా టైటిల్‌తో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ లో టైటిల్ రిజిస్టర్ చేసుకున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తిచేసుకుని డబ్బింగ్ దశలో ఉందన్నారు. అయితే తాజాగా వేరే వాళ్లు తాము రిజిస్టర్ చేసుకున్న టైటిల్‌ను కాపీకొట్టి ఇటీవల సినిమా ఫస్ట్ లుక్ ను విడుదల చేశారని ఆరోపించారు. కాపీటైటిల్‌తో శేఖర్ కమ్ముల అనే డైరెక్టర్ ఈ సినిమాకు దర్శకత్వంలో తమిళ్ సినిమా హీరో ధనుష్ హీరోగా కుబేరా సినిమా తీస్తున్నట్టు తమకు తెలిసిందన్నారు.

ఈ విషయమై ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ కు ఫిర్యాదు చేస్తే వాళ్ళ నుంచి ఎలాంటి స్పందన రాలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో తాము హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. మేము రిజిస్టర్ చేసుకున్న టైటిల్‌తో సినిమా తీయడం కరెక్ట్ కాదన్నారు. తాము ఎంతో కష్టపడి వ్యయ ప్రయాసలకు ఓర్చి సినిమా తీస్తే చివరి దశలో ఉండగా మా టైటిల్ను కాపీ కొట్టడం.. మా టైటిల్ తో సినిమా తీయడం అనేది బాధాకరమని అన్నారు. ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ వాళ్ళు కూడా తమ టైటిల్‌ను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ అనే బ్యానర్ వాళ్ళకి ఇలా కేటాయిస్తారని ప్రశ్నించారు. దీనిపై ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు చేస్తే ఎలాంటి స్పందన లేదన్నారు. వాళ్ల బ్యాగ్రౌండ్ పెద్దది వాళ్లను మీరేం చేయలేరు అన్నట్టు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తాము కోర్టును ఆశ్రయించామని, అవసరమైతే తాము ఎంతటి న్యాయపోరాటానికైనా సిద్ధమన్నారు. ఇప్పటికైనా స్పందించి మా టైటిల్ మాకే వర్తించేలా ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ చర్యలు తీసుకోవాలని నరేంద్ర కోరారు.

# భక్తులకు గుడ్ న్యూస్

**నవమి రోజున భద్రాద్రి రామయ్య ఉచిత దర్శనం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భక్తులు ఎంతగానో ఎదురుచూస్తున్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు భద్రాద్రి శ్రీరామచంద్రుడి కళ్యాణ ఘడియలు దగ్గర పడ్డాయి. దీంతో భద్రాచలం రాములోరి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. భారతదేశంలోనే రెండో అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 17న జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి భద్రాద్రి సిద్ధమవుతోంది.కళ్యాణ క్రతువులో పాల్గొనడం, దగ్గరుండి కళ్యాణాన్ని చూడటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు. సీతారాముల కళ్యాణాన్ని నేరుగా వీక్షిస్తే, పాపాలన్నీ తొలగిపోయి అశ్వమేధ యాగం చేసినంత పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో భక్తులందరూ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించాలని కోరుకుంటుంటారు. దేశం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక అర్చనలు, వంద రూపాయలు దర్శనాలు ఆపివేసి భక్తులందరికీ ఉచిత దర్శనం కల్పిస్తామని భద్రాచలం ఆలయ ఈవీ రమాదేవి తెలిపారు. దర్శనంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా కదిలి వచ్చే భక్తుల కోసం నిరంతరాయంగా అన్నదాన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. భక్తులంతా అధిక సంఖ్యలో కదిలి వచ్చి స్వామివారిని దర్శించుకుని, సీతారాముల కళ్యాణ ఉచిత తలంబ్రాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈఓ కోరారు.



# భారత్‌కు మోడీ



# బలమైన పునాదులు

## ఈ ప్రచారం 2024 ఎన్నికల కోసం కాదు

## ఎన్‌డిఏ 4.0 అధికారపగ్గాల కోసం కూడా

**ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2024 ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. ప్రధాన ప్రతిపక్షంతో పోలిస్తే... ఆయన వారి అంచనాలకు మించి ముందున్నారనిపిస్తోంది. అయితే ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాల్సి ఉంది. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీతో కలిసి ఉన్న ఎన్‌డీఏ పార్టీల విజయం సులభమే అని ఒకవైపు తేలిపోయింది. మరోవైపు ప్రతిపక్షపార్టీలన్నీ ఏకతాటిపైకి వస్తూ... ఇండియా పేరుతో తన బలాన్ని పరీక్షించుకుంటోంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని బీజేపీ బలాబలాలు పరిశీలిస్తే... అధికారపీఠాన్ని చేజిక్కించుకునేంత మెజార్టీ ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షపార్టీ కాంగ్రెస్ తో పాటు దాని మిత్రపక్ష పార్టీల ఇండియా కూటమి గతంలో కంటే మరిన్ని ఎక్కువ సీట్లను గెలుచుకునే అవకాశాలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం. వ్యవసాయరంగానికి సంబంధించిన బిల్లులను బీజేపీ సర్కార్ బలవంతంగా ఆమోదించడం మొదటి అంశం కాగా, మణిపూర్‌లో చోటు చేసుకున్న అల్లర్లు మరో కారణమైనట్లుగా రాజకీయ విశ్లేషకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండింటితో బీజేపీ గ్రాఫ్ తగ్గుముఖం పట్టిందనే వాదన రాజకీయపార్టీల్లోనే కాదు... సామాన్య ప్రజలు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించడం గమనార్హం.**

ప్రస్తుతం ప్రధాన మోదీ ఎన్నికల ప్రచారాన్ని 2024 సార్వత్రిక ఎన్నికల కోసం మాత్రమే కాదు.. 2029లో జరగబోయే ఎన్నికల్లోనూ బీజేపీయే పాగా వేసేందుకు వీలుగా తన వ్యూహాన్ని రచించారని రాజకీయ కోవిదులు చెబుతున్నారు. గత పదేళ్లలో తాను భారతదేశానికి ఏం చేశానో చెప్పడంతో పాటు... వచ్చే పదేళ్లలో తాను చేపట్టబోయే కార్యక్రమాలపై పూర్తి విశ్వాసంతో... ప్రజల ఆమోదంతో ముందుకు వెళ్తానన్న వ్యాఖ్యలు ఈ వాదనకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మోదీ 3.0 కోసం ప్రచారం చేయడం లేదు.. 4.0 కి పునాదులు వేస్తున్నారని కేంద్రంలోని సీనియర్ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించడం గమనార్హం. ప్రధాని హోదాలో ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు, సుదూర ప్రాంతాల్లో ప్రసంగించడం వంటి ఉత్కంఠభరితమైన ప్రసంగాలు సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి మరింత పదును పెట్టాయని చెప్పొచ్చు. ప్రస్తుతం మనం చర్చించుకుంటున్న ఎన్నికల ప్రచారం 2024కి సంబంధించినది కాదు... 2029 ఎన్నికల ప్రచారం కోసం. ఇదే అంశానికి సంబంధించిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దర్భంగాలో మాట్లాడుతూ... నరేంద్ర మోడీని మూడో వంతు మాత్రమే కాకుండా, పేదరికాన్ని అంతమొందించేందుకు నాలుగోసారి కూడా ఆయన్నే ఎన్నుకుంటామని ఓటర్లు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. అప్పుడు, హెూంమంత్రి, బీజేపీ ప్లేమేకర్ అమిత్ షా మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలు 2034లో జరగబోయే ఎన్నికల కోసం ఇప్పటి నుండి వారి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా నోటి నుండి వచ్చిన ఈ మాటలకు అర్థాన్ని మనం ఒక్కసారి పరిశీలిస్తే... 2029లోనే కాదు.. వరుసగా నాల్గవ సారి కూడా మోదీ ప్రభుత్వం (బీజేపీ) కేంద్రంలో అధికారంలో ఉంటుందని చెప్పకనే చెప్పినట్లు అయ్యింది. ఒకవేళ బీజేపీలో 75 ఏళ్లకే పదవీ విరమణ వయస్సు ఉందనే భ్రమలో మీలో ఎవరికైనా ఉంటే... అవి ఎండమావులే అని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. ఒకవేళ ఈ విషయంలో ఆ పార్టీకి చెందిన వ్యక్తులతోనో... నాయకులతోనో చర్చిస్తే... ఆ వెంటనే 'వయస్సు పరిమితి ఉందని మీకు ఎవరు చెప్పారు..?' అనే సమాధానం వస్తుంది వారినుండి. అయినప్పటికీ, 75 ఏళ్ల వయస్సులో ప్రముఖ సినీ నటి హేమామాలిని నామినేషన్ వేయడంతో 75 ఏళ్ల కటాఫ్ బీజేపీలో లేదని మీరు అర్థం చేసుకోవడానికి స్పష్టమైన సూచనగానే భావించాలని చెబుతారు. ఆమె 75 ఏళ్ళ వయసులో పోటీ చేయగలిగితే, 79 ఏళ్ళ వయసులో (2029లో కూడా) మోడీని ఎవరు ద్వేషిస్తారు...? ఎందుకు వద్దంటారు..? ఆయన ఇప్పటికీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ కంటే రెండేళ్లు చిన్నవాడు. డొనాల్డ్ ట్రంప్ కంటే రెండేళ్లు పెద్దవాడు. వారిలో ఒకరు ఆ పాతకాలపు అమెరికా అధ్యక్షుడిగా ఉండగలిగితే, మోడీ ఎందుకు భారత ప్రధానిగా ఉండకూడదు..? అంటూ ఎన్నో ప్రశ్నలు తెరమీదికి వస్తున్నాయి.

## దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ పుంజుకుంటోందా..?!

కేరళ రాష్ట్రంలో మాత్రం బీజేపీకి అంత సులువగా స్థానం లభించే అవకాశాలు లేవు. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) రాజకీయాలకు నిబద్ధతతో కూడిన ఓటు



## కుటుంబ పాలనకు స్వస్తి... ప్రజల అభ్యున్నతి ముఖ్యం..



భారతదేశంలోని రాజకీయాలను నిర్వహించేంది కుటుంబాలు నడిపే పార్టీల చరిత్రగా తయారైంది. భారత్‌కు స్వాతంత్ర్యం లభించినప్పటి నుండీ ఇప్పటి వరకూ కాంగ్రెస్ పార్టీలో రెండు తరాలు అధికారపగ్గాలు చేపట్టాయి. మూడవ తరం అధికారం చేపట్టే సమయానికి బీజేపీ అరంగేట్రంతో అధికారాన్ని కోల్పోయారు. ఈ సార్వత్రిక ఎన్నికల వేళ బీజేపీ పరిస్థితులను పరిశీలిస్తే, తమిళనాడులో పార్టీ బలోపేతంతో తెరకెక్కడం ఖాయం. ప్రత్యేకించి డీఎంకే పార్టీ అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వం ద్రావిడ వాదానికి సంబంధించిన ఇతర హక్కుదారు అయిన ఏఐఏడీఎంకేతో ఇప్పటికే చీలిపోయింది. డీఎంకేలోని విశ్వాసులు ఇది కేవలం రాజవంశం గురించి మాత్రమే కాదు, ఏ వ్యక్తినైనా మనుగడ సాగిస్తుందని వారు విశ్వసించే భావజాలం అని వాదించారు. నిజ జీవితంలో, ఇది ఇప్పటివరకు భారత రాజకీయాల్లో ఎప్పుడూ పని చేయలేదు. భావజాలాన్ని మరచిపోయి రాజవంశం నేతృత్వంలోని పతనాన్ని మతం కూడా నిరోధించలేకపోయింది. మీరు శిరోమణి అకాలీదళ్, భారతదేశం పూర్తిగా మత ఆధారిత దేశంగా కీర్తిని గడించింది. అందుకే ఇప్పుడు తమిళనాడులో మోడీ ప్రచారాన్ని 2029కి వేదికగా భావించవచ్చు. అలాగే.. బీజేపీని కనీసం ద్వితీకశ్రేణి పార్టీగా తమిళనాడులో కాలుమోపేందుకు తీవ్రమైన ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.



తప్పనిసరిగా, రాష్ట్రంలోని క్రైస్తవులకు బీజేపీ నుండి స్థిరమైన చేరికను మనం కనుగొనడం ఎంతో కష్టం. ఇతర యూడీఎఫ్ ఓటు బ్యాంకుగా ఉన్న క్రైస్తవులు, ముస్లింల మధ్య బీజేపీపై గత అనుభవాలు.. అనుమానాలు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో ఇక్కడ బీజేపీ నిలదొక్కుకోవడానికి ఎంతో శ్రమించడంతో పాటు అక్కడి ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతో ఉంది. క్రైస్తవ మతస్తుల్లో కొంత మంది బీజేపీలోకి వెళితే, కాంగ్రెస్,యూడీఎఫ్ పతనావస్థను చూసి కేరళలోని ముస్లింలు వామపక్షాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈనేపథ్యంలో బీజేపీకి కీలకమైన స్థానం లభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది ఊహించిందే ఆయన ఇప్పుడు ప్రచారం చేయడంతో పాటు కాంగ్రెస్‌లో ఉంటారని భావిస్తున్న నేతలను కూడా చేర్చుకుంటున్నారు. ఇద్దరు మాజీ కాంగ్రెస్ ముఖ్యమంత్రులలో వరుసగా కొడుకు, కుమార్తె రాజకీయాల్లో కీలక భూమిక పోషించేందుకు కసరత్తు చేస్తున్నారు. దీంతో ఎ.కె. ఆంటోని, కె. కరుణాకరన్ 2029కి కేరళలో బీజేపీ ప్రచారాన్ని కీలకంగా మార్చనున్నారు. పొత్తు పెట్టుకోవడంలో బీజేపీ హడావిడిని నిశితంగా పరిశీలిస్తే, భవిష్యత్తులో ఏపార్టీతో పొత్తు పెట్టుకోవాలో అన్న విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. స్వల్పకాలికి ప్రయోజనాల కంటే.. దీర్ఘకాలిక సంబంధాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టంగా కనిపిస్తోంది. నేడు, బిజెపి ఇప్పటికే క్షీణతలో ఉన్న మిత్రపక్షాలను జాగ్రత్తగా ఎంచుకుంటుంది.

## జతకట్టి విడిపోయిన పార్టీలు గల్లంతైన విషయం గుర్తుందిగా...

2016 అస్సాం ఎన్నికల్లో అసోం గణ పరిషత్ , బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ ల పొత్తుతో బీజేపీ విజయం సాధించింది. ఆ తర్వాత జరిగిన బోడోలాండ్ గిరిజన మండలి ఎన్నికలలో బీపీఎఫ్ ని వదులుకోవాల్సి వచ్చింది. ప్రమోద్ బోరో నేతృత్వంలోని యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ లో మరొక గిరిజన మిత్రుడిని గుర్తించింది. 2022లో బాగా బలహీనపడిన బీపీఎఫ్ పార్టీ తిరిగి మిత్రపక్షమయ్యింది. బీహార్‌లోనూ ఇదే పద్ధతిని అనుసరించారు. నితీష్ కుమార్‌ను బలహీనపరిచేందుకు చిరాగ్ పాశ్వాన్‌ను ఉపయోగించుకుంది. కానీ ఇప్పుడు జేడీయూ పార్టీ ఎంపీలను చీల్చడానికి కూడా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం నితీష్‌ను విడిచిపెట్టింది. తిరిగి ఫిరాయించడం తప్ప వేరే మార్గం లేదు. 2029 నాటికి జేడీ(యూ) పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పుడు ఊహించుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లలో బలహీనమైన తెలుగుదేశంపార్టీ 2029 నాటికి మరింత బలహీనపడుతుందని కొంతమంది రాజకీయ విశ్లేషకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో 2029 నాటి ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పూర్తి స్థాయిలో పట్టు సాధించేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. బీజేపీ–టీడీపీ జతకడితే ఇక ఆంధ్రప్రదేశ్‌లో మరే ఇతర పార్టీకి అధికారం లభించే అవకాశాలు ఉండవన్న ఉద్దేశంతోనే వీరిద్దరు పొత్తుకు సై అంటున్నారనే వాదన వినిపిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల కంటే... 2029లో జరగబోయే ఎన్నికల నాటికి బీజేపీ దేశంలోని మరిన్ని రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో మెజార్టీని, పార్టీ బలోపేతాన్ని సాధించేందుకు నెమ్మది నెమ్మదిగా పావులు కదుపుతున్నట్లు స్పష్టమవుతోంది. దీన్ని బట్టి 3.0 కాకుండా... 4.0 దిశగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన రాజకీయ ప్రయాణాన్ని శరవేగంతో కొరసాగిస్తున్నారని తేలిపోయింది.

**– వి.వి.వెంకటేశ్వరరావు, 63008 66637.**

## దేశ రాజకీయాల్లో వయస్సు ప్రధానం కాదు... రాజనీతి ముఖ్యం..!

ఏది ఏమైనా రాజకీయాల్లో వయోపరిమితులు అనేవి ఎప్పుడు పనిచేశాయి? తమ నాయకత్వాన్ని యవ్వనంగా మార్చుకోవడానికి కఠినమైన వయోపరిమితిని ఏర్పరచుకున్న చైనీస్ కమ్యూనిస్టులు కూడా జి జిన్‌పింగ్ కోసం నిబంధనలను తిరగరాశారు. "మైలేజ్" ఉన్న నాయకులు ఎప్పటికీ కొనసాగగలరని నేతలు విశ్వసిస్తారు. జి, బిడెన్, ట్రంప్, ఎర్డోగాన్ తో పాటుగా పుతిన్‌లను గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు నరేంద్ర మోదీ అని చెప్పేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ మాటల కంటే ప్రధాని మోదీ ఇప్పుడు తన ప్రచారంలో ఎలా ముందుకు వెళ్తున్నారు..? ఆయన వ్యాఖ్యల్లోని నిజానిజాలు ఎంత..? ఆయన చెప్పే మాటలకు... వాస్తవాలకు ఏమైనా వ్యత్యాసం ఉందా..? నిజాలే చెబుతున్నారా..? అనే అంశాలపై దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లు దృష్టి సారించారని చెప్పవచ్చు. ఇదే తరహాలో ప్రచారం కొనసాగిస్తే... తప్పకుండా తమిళనాడు, కేరళలో పార్టీని బలోపేతం చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. తమిళనాడు రాష్ట్రంలో డీఎంకే నేతలు కూడా బీజేపీ నెమ్మది నెమ్మదిగా పార్టీ తన బలాన్ని పుంజుకుంటోందన్న అనుమానాలను కూడా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ సొంతంగా సీట్లు గెలవలేకపోయినా, ఓట్ల శాతం 15–17 శాతానికి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈసారి బీజేపీకి ఒక్క సీటు కూడా



రాకపోవచ్చు కానీ ఓటింగ్ శాతం పెరగడం ఖాయమని తమిళనాడు రాష్ట్ర రాజకీయ విశ్లేషకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ ఊపు మీతోనే ఉంటే, మీలో నేనూ ఒకడినే... అంటూ 2029లో జరిగే ఎలక్షన్ గేమ్‌లో మోదీ పాల్గొనే అవకాశాలు మెండుగా ఉంటాయని వారు భావిస్తున్నారు.



## హార్దిక్ వల్లే ఓటమి.. ఇలాంటి చెత్త ఆట చూడలే : సునీల్ గవాస్కర్

ముంబై ఇండియన్స్ నయా కెప్టెన్ హార్దిక్ పాండ్యపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్ర విమర్శలు చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ముంబై ఓటమికి హార్దిక్ కారణం అని మండిపడ్డాడు. గత కొంతకాలంలో తాను చూసిన అత్యంత చెత్త బౌలింగ్ హార్దిక్దే అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ముంబై-సీఎస్కే మ్యాచ్ గురించి తన స్టైల్లో గవాస్కర్ విశ్లేషించాడు.
వాంఖడే వేదికగా ఆదివారం ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ 20 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 206 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (69; 40 బంతుల్లో, 5 4, 56), శివమ్ దూబె (66★; 38 బంతుల్లో, 104, 26) అర్ధశతకాలతో సత్తాచాటారు. ఆఖరి ఓవర్లో క్రీజులోకి వచ్చిన ఎంఎస్ ధోనీ (20★; 4 బంతుల్లో, 36) సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ధోనీ దెబ్బకి హార్దిక్ 20వ ఓవర్లో 26 పరుగులు సమర్పించుకున్నాడు. అనంతరం ముంబై ఇండియన్స్ 20 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 186 పరుగులే చేసింది.
రోహిత్ శర్మ (105★; 63 బంతుల్లో, 114, 56) అజేయ శతక పోరాటం వృాఎథాగా మారింది. పతిరన నాలుగు ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు."గత కొంతకాలంగా నేను చూసిన చెత్త బౌలింగ్ ఇదే. నా హీరో కోసం సమర్పించుకుంటాను అన్నట్లుగా ఉంది. ఈ తరహాలో బ్యాటింగ్ చేస్తాను, అతడు సిక్సర్లు సాధిస్తాడనే పరిస్థితి కనిపించింది. ఓ సిక్సర్ ఫర్వాలేదు. కానీ తర్వాత బంతిని కూడా లెంగ్త్ బాల్ వేశాడు. బ్యాటర్ దాని కోసమే ఎదురుచూస్తాడని తెలుసు.
ఇక మూడో బంతి లెగ్ సైడ్ ఫుల్ టాస్ వేశాడు. ధోనీ దాని కోసమే చూశాడు. సిక్సర్ సాధించాడు.
ఇది కచ్చితంగా సాధారణమైన బౌలింగ్, సాధారణ కెప్టెన్సీ. సీఎస్కే 185-190 పరుగులకే కట్టడి చేయాల్సింది" అని హార్దిక్ను ఉద్దేశిస్తూ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు.

# మొన్న కోహ్లీ.. నేడు రోహిత్!



ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్, టీమిండియా సారథి రోహిత్ శర్మ.. ఐపీఎల్లో మరో సెంచరీ నమోదు చేశాడు. చాలా కాలం తర్వాత ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్తో ఆదివారం జరిగిన మ్యాచ్లో రోహిత్ శర్మ(63 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్లతో 105 నాటౌట్) అజేయ శతకంతో రాణించాడు.
అయితే క్రీజులో అజేయంగా నిలిచిన తన జట్టును గెలిపించలేకపోయాడు. ఈ మ్యాచ్లో సమష్టిగా చెలరేగిన చెన్నై 20 పరుగుల తేడాతో ముంబైని ఓడించింది.

**రోహిత్ శర్మ వల్లే ఓటమి**

ఈ క్రమంలోనే అతను ఈ శతకాన్ని సెలెబ్రేట్ కూడా చేసుకోలేదు. ఇతర ఆటగాళ్ల నుంచి సరైన సహకారం లభించకపోవడంతో సూపర్ సెంచరీ బాదినా రోహిత్ ఏం చేయలేకపోయాడు. అయితే అతని ఒంటరి పోరాటాన్ని మెచ్చుకోవాల్సింది పోయి కొందరు అభిమానులు అతనిపై విమర్శలు గుప్పిస్తున్నారు. రోహిత్ శర్మ సెల్ఫిష్ సెంచరీ కారణంగానే ముంబై ఇండియన్స్ ఓటమిపాలైందని ఆరోపిస్తున్నారు. టీ20ల్లో 63 బంతులు ఆడి 105 పరుగులు చేయడం ఘోర తప్పిదమని కామెంట్ చేస్తున్నారు.

**కోహ్లీని సైతం..**

రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 61 బంతుల్లో సెంచరీ చేసినప్పుడు కూడా ఇలాంటి విమర్శలే వచ్చాయి. ముఖ్యంగా అతని స్ట్రైక్రేట్ను విశ్లేషిస్తూ చాలా మంది అభిమానులు విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా రోహిత్ శర్మ ఫ్యాన్స్.. విరాట్ కోహ్లీ శతకాన్ని తక్కువ చేసే ప్రయత్నం చేశారు.
ఈ ఒక్కసారే కాదు.. విరాట్ కోహ్లీ అద్భుత ఇన్నింగ్స్ ఆడిన ప్రతీసారి సెల్ఫిష్ ఇన్నింగ్స్ అంటూ విమర్శలు గుప్పించారు. రోహిత్ శర్మ సైతం జట్టు విజయానికి అవసరం లేని ఎన్ని పరుగులైనా వృాఎథానేనని, ఘనతలు, రికార్డ్స ఎందుకు పనికిరావనీ చాలా ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు.

**కోహ్లీ కంటే సెల్ఫిష్**

ఈ క్రమంలోనే కోహ్లీ శతకం సెల్ఫిష్ అయినప్పుడు రోహిత్ శర్మ సెంచరీ అంతకంటే స్వార్థపూరితమైనదని కొందరు అభిమానులు వాదిస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఆటగాళ్ల అభిమానుల వల్ల భారత క్రికెట్ సర్వనాశనం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోయిన అతని ఫ్యాన్స్.. భారత ఆటగాడనే విషయాన్ని మరిచి కూడా ట్రోల్ చేస్తున్నారని గుర్తు చేస్తున్నారు. మ్యాచ్ల సందర్భంగా ఎగతాళి చేస్తూ.. అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడుతున్నారు.

**సర్వనాశనం..**

వారికితోడుగా కొంతమంది సంకుచిత ఎక్స్పర్ట్స్, మాజీ క్రికెటర్లు హార్దిక్ పాండ్యా చేసే తప్పిదాలను భూతద్దంలో పెట్టి చూస్తున్నారని, గతంలో విరాట్ కోహ్లీ కెప్టెన్గా ఉన్నప్పుడు కూడా ఇలానే విమర్శలు గుప్పించేవారని నెమరు వేసుకుంటున్నారు. భారత క్రికెట్లో జట్టు కంటే ఆటగాళ్ల వ్యక్తి పూజ ఎక్కువైందని, ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

## వాళ్లలో వాళ్లకే నమ్మకం లేదు : ముంబైపై లారా విమర్శలు

ముంబై ఇండియన్స్ జట్టుపై వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ బ్రియాన్ లారా తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. వాళ్ల ఆటగాళ్లపై కంటే ప్రత్యర్థి ప్లేయర్ల బలాలపైనే ముంబై ఇండియన్స్ ఎక్కువగా నమ్ముతుందని లారా విమర్శించాడు. బౌలింగ్ విభాగంలో బుమ్రా ఒంటరియ్యాడని, ఇతర బౌలర్ల నుంచి ముంబై జట్టుకి సహకారం లభించట్లేదని అభిప్రాయపడ్డాడు.
వాంఖడే వేదికగా ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ 20 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 206 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (69; 40 బంతుల్లో, 5 4, 56), శివమ్ దూబె (66★; 38 బంతుల్లో, 104, 26) అర్ధశతకాలతో సత్తాచాటారు. ఆఖరి ఓవర్లో క్రీజులోకి వచ్చిన ఎంఎస్ ధోనీ (20★; 4 బంతుల్లో, 36) సిక్సర్లతో విరుచుకుపడ్డాడు.
అనంతరం ముంబై ఇండియన్స్ 20 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 186 పరుగులే చేసింది. రోహిత్ శర్మ (105★; 63 బంతుల్లో, 114, 56) అజేయ శతక పోరాటం వృాఎథాగా మారింది. తిలక్ వర్మ (31; 20 బంతుల్లో, 54) సెకండ్ టాప్ స్కోరర్. పతిరన నాలుగు ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు.



అయితే ఈ మ్యాచ్ గురించి మాట్లాడుతూ ముంబై ఇండియన్స్ బౌలింగ్ లోపాల్ని లారా వివరించాడు. సీఎస్కే బ్యాటర్ శివమ్ దూబె సామర్థ్యాన్ని నమ్మి, తమ స్పిన్నర్లకు అవకాశాన్ని ఇవ్వకపోవడాన్ని లారా తప్పుపట్టాడు. మహ్మద్ నబీ మూడు ఓవర్లు వేసి 19 పరుగులు, శ్రేయస్ గోపాల్ ఒక ఓవర్లో 9 పరుగులిచ్చి ఓ వికెట్ పడగొట్టాడు. కానీ స్పిన్లో దూబె చెలరేగుతాడని ఉద్దేశంతో స్పిన్నర్లతో ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయించలేదు.
"జస్ప్రీత్ బుమ్రా మినహా ముంబై ఇండియన్స్ బౌలింగ్ పేలవంగా ఉంది. బౌలింగ్ విభాగంలో బుమ్రా మినహా ఇతర బౌలర్లు జట్టుకు మద్దతు ఇవ్వలేకపోతున్నారు. దాన్ని సీఎస్కే బ్యాటర్లు సద్వినియోగం చేసుకున్నారు. ఇక ఈ మ్యాచ్లో స్పిన్నర్లు ఏడు ఎకానమీ రేటుతో పొదుపుగా బౌలింగ్ చేసినప్పటికీ నాలుగు ఓవర్లే బౌలింగ్ చేశారు. దూబె క్రీజులో ఉన్నాడని స్పిన్నర్లను నమ్మలేదు. ఈ విషయంలో ముంబై ఇండియన్స్ మెరుగవ్వాలి. మ్యాచ్ విన్నింగ్ బౌలర్లను వెతకాలి" అని లారా తెలిపాడు.

## వాంఖడేలో అభిమానికి బంతిని గిఫ్ట్ ఇచ్చిన ధోనీ..!



ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని బ్యాట్ ఝుళిపించిన విషయం తెలిసిందే. కేవలం నాలుగు బంతుల్లోనే 20 పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ 20వ ఓవర్లో వరుసగా మూడు సిక్సర్లతో బౌలర్ హార్దిక్ పాండ్యాను బెంబేలెత్తించాడు. దీంతో సీఎస్కే జట్టు అలవోకగా 200 పరుగుల మైలురాయిని దాటింది. ముంబైకి 206 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇక ఈ టార్గెట్ను ఛేదించలేక ఎంఐ చతికిలపడింది.
ఇలా మెరుపు ఇన్నింగ్స్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లే సమయంలో ధోనీ చేసిన ఒక పనిపై ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళుతున్న సమయంలో ఓ యువ అభిమానికి ధోనీ మ్యాచ్లో వినియోగించిన బంతిని గిఫ్ట్గా ఇచ్చాడు. మెట్లపై నడిచి వెళ్తున్న ధోనీ తన చేతిలోని బంతిని స్టాండ్స్లో ఉన్న ఓ యువతికి దాన్ని అందించాడు. ఇక ముంబై ఇండియన్స్ ఛేదనకు దిగిన సమయంలోనూ వికెట్ల వెనక ఎంఎస్డీ మరోసారి తనదైన శైలిలో కీపింగ్ చేసి ఆకట్టుకున్నాడు. 42 ఏళ్ల వయసులోనూ 21 ఏళ్ల కుర్రాడిలా మెరుపు వేగంతో కీపింగ్ చేశాడు.
ఇక ఎంఎస్ ధోనీకి ఇదే ఆఖరి సీజన్ కావొచ్చనే కారణంతో సీఎస్కే ఎక్కడ ఆడినా అభిమానులు భారీ సంఖ్యలో హాజరవుతున్నారు.
ప్రత్యేకంగా ధోనీ బ్యాటింగ్కు దిగాలని ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు. తమ కోసం చివరలో నాలుగు బంతులు ఆడినా పర్లేదు.
కానీ, కెప్టెన్ కూల్ క్రీజులో బ్యాట్తో కనబడితే చాలు అని అభిమానులు అంటున్నారు.

## హార్దిక్ను విమర్శించడం సరికాదు



ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు ఆ జట్టు బ్యాటింగ్ కోచ్ కీరన్ పోలార్డ్ అండగా నిలిచాడు. హార్దిక్ పాండ్యాను విమర్శించడం సరికాదని తెలిపాడు. హార్దిక్ వ్యక్తిత్వంపై చేస్తున్న వ్యాఖ్యలను చూసి తాను విసిగిపోయానని అసహనం వ్యక్తం చేశాడు.
ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ తమ జట్టు సారథిగా హార్దిక్ పాండ్యాను నియమించింది. ఈ నిర్ణయంపై జట్టులోని సీనియర్ ఆటగాళ్లతో పాటు అభిమానులు తీవ్ర అసంతృాఎప్తికి గురయ్యారు. ముఖ్యంగా రోహిత్ శర్మ ఫ్యాన్స్ సహించలేకపోయారు. దాంతో ప్రతీ మ్యాచ్ సందర్భంగా హార్దిక్ పాండ్యాను గేలి చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు.
తాజాగా చెన్నై సూపర్ కింగ్స్తో ఓటమి అనంతరం కూడా హార్దిక్ పాండ్యాపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. హార్దిక్ వల్లనే ముంబై ఇండియన్స్ ఓడిందని సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు ఘాటుగా విమర్శించారు. ఈ విమర్శలపై కీరన్ పోలార్డ్ తనదైన శైలిలో స్పందించాడు. 'ఇలాంటి విమర్శలు, కామెంట్లు పాండ్యా ఆత్మవిశ్వాసంపై ఏమాత్రం ప్రభావం చూపవు.
అతను ప్రతీ చిన్న విషయానికి కుంగిపోయే రకం కాదు. జట్టుగా మేమంతా అతనికి అండగా ఉంటాం. క్రికెట్లో జట్టుగా రాణిస్తేనే విజయవకాశాలు మెరుగుపడుతాయి. జట్టులో వ్యక్తిగతంగా ఎవరు ఎంత కష్టపడుతున్నారనేది నేను ప్రత్యక్షంగా చూస్తున్నా. పాండ్యా తన నైపుణ్యం పెంచుకునేందుకు నిరంతరం శ్రమిస్తూనే ఉంటాడు.
అలాంటి హార్దిక్పై వస్తున్న విమర్శలు విసిగెత్తిస్తున్నాయి. వ్యక్తిత్వంపై వ్యాఖ్యలు చేయడం సరికాదు. ప్రస్తుతం ముంబైకి ఆడుతున్న అతను ఐపీఎల్ తర్వాత టీమిండియాకు ఆడుతాడు. ఇప్పుడు తిట్టేవాళ్లే అప్పుడు అతను బాగా ఆడాలని కోరుకుంటారు. వీలైతే ప్రోత్సహించేందుకు ప్రయత్నించాలి. అంతేకానీ ప్రతీ విషయానికి దెబ్బి పొడవడం సరికాదు. ప్రపంచలోనే గొప్ప ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా'అని కీరన్ పొలార్డ్ చెప్పుకొచ్చాడు.

## చరిత్ర సృష్టించిన రోహిత్.. ఒకే ఒక్కడు!



వాంఖడే వేదికగా ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ 20 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 206 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (69; 40 బంతుల్లో, 5 4, 56), శివమ్ దూబె (66★; 38 బంతుల్లో, 104, 26) అర్ధశతకాలతో సత్తాచాటారు. ఆఖరి ఓవర్లో క్రీజులోకి వచ్చిన ఎంఎస్ ధోనీ (20★; 4 బంతుల్లో, 36) సిక్సర్లతో విరుచుకుపడ్డాడు.
అనంతరం ముంబై ఇండియన్స్ 20 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 186 పరుగులే చేసింది. రోహిత్ శర్మ (105★; 63 బంతుల్లో, 114, 56) అజేయ శతక పోరాటం వృాఎథాగా మారింది. తిలక్ వర్మ (31; 20 బంతుల్లో, 54) సెకండ్ టాప్ స్కోరర్. పతిరన నాలుగు ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు.
అయితే సీఎస్కే చేతిలో ముంబై ఓడినప్పటికీ రోహిత్ అరుదైన రికార్డు సాధించాడు. టీ20 క్రికెట్లో భారత్ తరఫున 500 సిక్సర్లు బాదిన ఏకైక బ్యాటర్గా రోహిత్ చరిత్రకెక్కాడు. జడేజా బౌలింగ్లో స్లాగ్ స్వీప్తో బంతిని స్టాండ్స్కు తరలించి ఈ ఘనత అందుకున్నాడు. టీ20ల్లో ఓవరాల్గా అత్యధిక సిక్సర్ల సాధించిన అయిదో ప్లేయర్గా రోహిత్ రికార్డు నెలకొల్పాడు.
అత్యధిక సిక్సర్లు బాదిన జాబితాలో క్రిస్ గేల్ అగ్రస్థానంలో ఉన్నాడు. గేల్ 1056 సిక్సర్లు కొట్టాడు. గేల్ తర్వాతి స్థానాల్లో వరుసగా కీరన్ పొలార్డ్ (860), ఆండ్రీ రసెల్ (678), కొలిన్ మన్రో (548), రోహిత్ శర్మ (500) ఉన్నారు.
కాగా, హిట్ మ్యాన్ మరో రికార్డు సాధించాడు. ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. 2012లో కేకేఆర్పై శతకం సాధించిన రోహిత్ 12 ఏళ్ల తర్వాత ఐపీఎల్లో మూడంకెల స్కోరు అందుకున్నాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఇప్పటివరకు ఏడు సెంచరీలు నమోదయ్యాయి. రోహిత్ రెండు, సనత్ జయసూర్య, సూర్యకుమార్ యాదవ్, సచిన్ టెండూల్కర్, సిమన్స్, కామెరూన్ గ్రీన్ తలో శతకం సాధించారు.

## హార్దిక్కు నమ్మకం, నైపుణ్యం లేవు



ఆదివారం నాటి చెన్నై సూపర్ కింగ్స్తో మ్యాచులో ఓటమి తర్వాత ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మరోసారి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ మ్యాచులో ముంబై పరాజయానికి పాండ్యానే ప్రధాన కారణమని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. అతని సారథ్యంపై మాజీ క్రికెటర్లు కూడా పెదవి విరుస్తున్నారు.
ఇదే విషయమై తాజాగా భారత మాజీ ఆల్రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ 'ఎక్స్' (ట్విటర్) ద్వారా స్పందించాడు. పాండ్యా ఆఖరి ఓవర్లో బౌలింగ్ చేయడమనేది ఆకాశ్ మధ్వాల్పై అతనికి నమ్మకం లేదనే విషయాన్ని తెలియజేసింది. అలాగే డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసే నైపుణ్యం హార్దిక్కు లేదని తేలింది అని ఇర్ఫాన్ పఠాన్ ట్వీట్ చేశాడు.

# సూర్య సినిమా

## స్టైలిష్ లుక్‌లో మాళవిక



మలయాళ ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ ఇప్పటి వరకు టాలీవుడ్‌లో ఒక్క సినిమా చేయకున్నా కూడా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఇక్కడ కూడా మంచి పావులారిటీని సొంతం చేసుకుంది. ఆ పావులారిటీ కారణం గానే ప్రభాస్‌కి జోడీగా రాజాసాబ్ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. తమిళ మరియు హిందీ సినిమాల్లో నటిస్తూ ఇప్పటికే స్టార్ హీరోయిన్ క్రేజ్ దక్కించుకున్న మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో మరోసారి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసి చూపు తిప్పుకోనివ్వలేదు. ఈ స్థాయి అందం మాళవికకి మాత్రమే సొంతం, సాధ్యం అన్నట్లు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా బికినీ లో స్టైలిష్ గా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. సముద్రవు అందాలను షేర్ చేయడంతో పాటు తన బికినీ సెల్ఫీ అందాలను షేర్ చేసిన మాళవిక మోహనన్ కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంది. ఓ రేంజ్‌లో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తున్న మాళవిక ఈసారి అంతకు మించి అన్నట్టు అందంగా ఉందని కొందరు అంటున్నారు. టాలీవుడ్‌లో ప్రస్తుతం ప్రభాస్‌తో చేస్తున్న రాజా సాబ్ సినిమా హిట్ అయితే కచ్చితంగా ముందు ముందు తెలుగు స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ అవ్వడం ఖాయం. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. వచ్చే ఏడాదిలో రాజా సాబ్ వచ్చే అవకాశాలు ఉన్నాయట.

## కంగువ కొత్త పోస్టర్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఇవాళ తమిళ న్యూ ఇయర్ 'పుతండు' ఫెస్టివల్ సందర్భంగా 'కంగువ' సినిమా నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. కత్తి పట్టిన యుద్ధ వీరుడు కంగువ, మోడరన్ వారియర్ గా సూర్య ఎదురెదురుగా నిల్చున్న స్టిల్ ను పోస్టర్ గా డిజైన్ చేశారు. గతం, వర్తమానం ఢీకొంటే కొత్త భవిష్యత్ మొదలవుతుంది అని ఈ పోస్టర్ లో క్యాప్షన్ రాశారు. 'కంగువ' నుంచి రిలీజ్ చేసిన ఈ కొత్త పోస్టర్ సినిమా మీద మరింత ఆసక్తి కలిగిస్తోంది. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. పది భాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

## లక్ష్మీకటాక్షం డైలాగ్ పోస్టర్ ఫస్ట్ లుక్



ఇప్పటి వరకు తెలుగులో చాలా తక్కువ సటైరికల్ కాన్సెప్ట్లు వచ్చాయి అందులోను పొలిటికల్ సటైరికల్ కామెడీ మాత్రం ఇంకా తక్కువ వచ్చాయి. ఇప్పుడు అదే తరహాలో ప్రేక్షకులని నవ్వించడానికి లక్ష్మీకటాక్షం సినిమా నుండి డైలాగ్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. రాజకియనాయకులు ఒక ఓటు కి ఇంత డబ్బులు అని నిర్ణయిస్తారు, కాని ఈ డైలాగ్ పోస్టర్ లో ఓటరే తన రేటును తాను నిర్ణయించుకుంటాడు. మహతి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై వస్తున్న ఈ లక్ష్మీకటాక్షం : ఫర్ ఓట్ కు రచన, దర్శకత్వం సూర్య అందించారు, యు. శ్రీనివాసుల రెడ్డి నిర్మించగా. అభిషేక్ రుఫుస్ సంగీతం అందించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలకి చాలా ఆప్ట్ గా ఉంది ఈ డైలాగ్ పోస్టర్, అన్ని తరహ ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణ లభిస్తుంది.

సీనియర్ నటులు సాయి కుమార్ మెయిన్ ముఖ్య పాత్రలో, వినయ్, అరుణ్, దీప్తి వర్మ మెయిన్ లీడ్స్ గా చేస్తున్నారు. ఈ కథ నేపథ్యం మొత్తం తాడిపత్రిలో చిత్రీకరించినట్టు యూనిట్ పేర్కొన్నారు. త్వరలోనే సరదాగా ఉండే టీసర్ ట్రైలర్ తో ప్రేక్షకుల ముందుకు వస్తాం అని వెల్లడించారు.

## ఘనంగా తెప్పసముద్రం ప్రీరిలీజ్

బిగ్ బాస్ ఫేం అర్జున్ అంబటి హీరోగా, కిశోరి దాత్రక్ హీరోయిన్గా రవిశంకర్, చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం తెప్ప సముద్రం. సతీష్ రాపోలు దర్శకత్వంలో బేబీ వైష్ణవి సమర్పణలో శ్రీమణి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై నీరుకంటి మంజులా రాఘవేందర్ గౌడ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి పి. ఆర్ సంగీత దర్శకుడు. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ఏప్రిల్



19న ప్రేక్షకుల ముందు రాబోతుంది. చిత్ర ప్రమోషన్లో భాగంగా ట్రైలర్ లాంచ్, ప్రీరిలీజ్ ఈవెంట్ను చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్లో ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్తో పాటు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచార్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెప్పసముద్రం సినిమాలోని మొటది పాటను లాంచ్ చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి రెండో పాటను లాంచ్ చేశారు. ఇక ట్రైలర్ను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచార్య రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో... నిర్మాత మహేంద్రనాథ్ మాట్లాడుతూ..ఇదొక మంచి సోషల్ పాయింట్ మీద తీసిన సినిమా. ఇలాంటి సినిమాలు బాగా ఆడాలి. అప్పుడే మంచి సినిమాలు మరో పది వస్తాయి. అందరూ తప్పకుండా ఈ సినిమాను చూడండి అని చెప్పారు. చిత్ర నిర్మాత రాఘవేంద్రగౌడ్ మాట్లాడుతూ..నేను కొత్త నిర్మాతననే భావన లేకుండా ఇక్కడున్న ప్రతిఒక్కరూ నాకు ఎంతగానో సహకరించారు. వాళ్లందరికీ నా ధన్యవాదాలు. చైతన్యగారిని మా ఇంటికి ఆహ్వానించినప్పుడు ఈ సినిమా డిస్కన్ జరిగింది. అలా ఈ సినిమా ప్రారంభమైంది. మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన అతిథులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఒక సినిమా రెడీ అవ్వాలంటే ఎంతోమంది కష్టపడాలి. డైరెక్టర్ గారు ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. నేను చిన్నప్పటి నుంచి చిరంజీవి గారికి అభిమానిని. అలాంటి వాళ్ల స్ఫూర్తితోనే ఇండస్ట్రీకి వచ్చాను. రవిశంకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా ప్రతిఒక్కరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది. ఈ నెల 19న అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నా అని చెప్పారు.

## 18న తేజ సజ్జా టైటిల్



హను-మాన్ చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా చారిత్రాత్మక విజయం సాధించిన తర్వాత, సూపర్ హీరో తేజ సజ్జా ప్రతిభావంతులైన యంగ్ డైరెక్టర్ కార్తీక్ ఘట్టంనేనితో కలిసి టాలీవుడ్ యొక్క అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ నంబర్ 36గా నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఒక గ్రాండ్ స్కేల్ పాన్ ఇండియా మూవీ ఈరోజు అధికారికంగా ప్రకటించబడింది.

విడుదల చేసిన పోస్టర్ లో సూపర్ హీరో తేజ సజ్జ తన ముఖంలో ఇంటెన్సిటీ తో బ్యాక్ పోజ్ లోహుందా గా ఉన్నాడు. హనుమాన్ చిత్రం లో సాంప్రదాయ దుస్తులలో కనిపించిన తేజ ,ఇక్కడ మాత్రం స్టైలిష్ మేక్ ఓవర్ తో సూపర్ యోధాగా అద్భుతంగా కనిపించాడు. పోస్టర్ లో తన దుస్తులు మంటల్లో అంటుకోవడం గమనించవచ్చు. ఈ సినిమా టైటిల్ ని మేకర్స్ ఏప్రిల్ 18న ప్రకటించనున్నారు. ఈగిల్ తర్వాత కార్తీక్ ఘట్టంనేని మరియు పి ఎం ఎఫ్‌కు ఇది వరుసగా రెండవ ప్రాజెక్ట్. అద్భుతమైన టెక్నీషియన్ అయిన కార్తీక్ ఘట్టంనేని,తేజ సజ్జను భారీ క్యారెక్టర్లో ప్రెజెంట్ చేస్తూ లార్జర్ దాన్ లైఫ్ స్టోరీని రాశాడు. ఇది సూపర్ యోధా యొక్క సాహసోపేతమైన కథ.

## అందాల సికిందర్కి అవకాశాలు లేవా?

బాలీవుడ్ లో మాన్ సినిమాతో 1999 లో అడుగు పెట్టిన షామా సికిందర్ ఫస్ట్ మూవీ ఆశించిన ఫలితం ఇవ్వలేదు. అయితే బుల్లి తెర ద్వారా మంచి పావులారిటీని సొంతం చేసుకుంది. నటిగా మోడల్ గా సుదీర్ఘ కాలంగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న షామా నాలుగు పదుల వయసులో కూడా అందంతో యంగ్ హీరోయిన్స్ కి పోటీని ఇస్తుంది. సినిమాలు తక్కువే అయినా కూడా సోషల్ మీడియా ద్వారా ఈమె షేర్ చేసే ఫోటోలు మరియు వీడియోలు రెగ్యులర్ గా ప్రేక్షకులను సర్ప్రైజ్ చేస్తూనే ఉన్నాయి. ఈ రేంజ్ అందాల ఆరబోత చేస్తున్న షామా సికిందర్ స్టార్ హీరోలకు జోడీగా నటించే స్థాయి అందం కలిగి ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి క్లీ వేజ్ షో తో అందాల షామా సికిందర్ సర్ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే షామా అందం ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సర్ప్రైజింగ్ గానే ఉందని నెటిజన్స్ ఈ ఫోటోల గురించి మాట్లాడుకుంటూ ఉన్నారు. ఇలాంటి ఫోటోలు షేర్ చేస్తూ ఉన్నా సినిమా ఆఫర్లు ఎందుకు తలుపు తట్టడం లేదు అంటూ కొందరు అంటున్నారు.

## బాలయ్యా బాబోయ్ తట్టుకోగలమా?

బాలకృష్ణ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఓ భారీ మాస్ మసాలా సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. వాల్తేరు వీరయ్య తర్వాత బాబీ దర్శకత్వంలో రాబోతున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా పాన్ ఇండియా రేంజ్ మసాలా ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ను రూపొందిస్తున్నాడు. ఇక ఊర్వశి రౌటేలా ఒక హీరోయిన్ గా నటిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. బాలయ్య ఈ సినిమాలో డబుల్ రోల్ కనుక మరో హీరోయిన్ ఉండే అవకాశాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా గురించి మరో ఆసక్తికర వార్త ఒకటి చక్కర్లు కొడుతోంది. టాలీవుడ్ కు చెందిన ఒక యంగ్ హీరో ఈ సినిమాలో కీలకమైన నెగటివ్ పాత్రలో కనిపించబోతున్నాడు. మలయాళ నటుడు షైన్ టామ్ చాకో ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ పాత్రకు తమ్ముడి పాత్రలో సదరు యంగ్ హీరో కనిపించబోతున్నాడని యూనిట్ సభ్యుల ద్వారా ఆఫ్ ది రికార్డ్ సమాచారం అందుతోంది. ఇప్పటికే చాలా సర్ ప్రైజ్ లు ప్లాన్ చేసిన బాబీ ఇప్పుడు యంగ్ హీరో అంటున్నాడు. దాంతో ఇన్ని సర్ ప్రైజ్ లను తట్టుకోగలమా బాబీ అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. బాలయ్య బ్యాక్ టు



బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి మరియు భగవంత్ కేసరి సినిమాలతో హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఇప్పుడు బాబీ సినిమాతో బాలయ్య మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకోవడం ఖాయం అంటూ ఫ్యాన్స్ చాలా నమ్మకంతో కనిపిస్తున్నారు.

## మే 3న ఆ ఒక్కటి అడక్కు

కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఎంటర్టైనర్ ఆ ఒక్కటి అడక్కుతో ఆకట్టుకోవడానికి సిద్ధం అయ్యారు, ఇప్పటికే విడుదలైన టీజర్ నవ్వుల జల్లులు కురిపించింది,సినిమా పై అంచనాలు పెంచింది. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజీవ్ చిలక నిర్మించిన ఈ చిత్రానికి నూతన దర్శకుడు మల్లి అంకం దర్శకత్వం వహించారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. ఈ సినిమాలో అల్లరి నరేష్ సరసన ఫారియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తోంది. మేకర్స్ సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్డేట్‌తో ముందుకు వచ్చారు. వేసవి సెలవులను పురస్కరించుకుని మే 3న ఆ ఒక్కటి అడక్కు విడుదల కానుంది. చాలా కాలం తర్వాత అల్లరి నరేష్ని పూర్తిగా ఫన్ క్యారెక్టర్‌లో చూడాలని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ ఒక్కటి అడక్కు ఫుల్ ఆన్ ఎంటర్టైనర్ అవుతుందని అల్లరి నరేష్ వీడియో ద్వారా హామీ ఇచ్చారు. టాలీవుడ్ బిగ్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ ఎల్ ఎల్ పిపిపి మరియు తెలంగాణ కు సంబందించిన థియేట్రికల్ హక్కులను పొందింది. తెలుగు రాష్ట్రాల్లో వారి బ్యాకప్తో ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో భారీగా విడుదల కానుంది.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044